జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 12 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 126 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాడ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:59 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : రాక్షస యోగము, ఫలితము: కార్య నాశనం మిత్ర కలహం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL  http://www.prajajyothinews.com  Mail: prajajyothidaily@gmail.com


## జులై 14న భూమిపైకి తిరిగిరానున్న శుభాంశు శుక్లా

న్యూఢిల్లీ,జులై 11(ప్రజాజ్యోతి): యాగ్జియం 4 మిషన్‌లో భాగంగా అంతరిక్షంలోకి వెల్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సహా మరో ముగ్గురు తిరిగి భూమిపైకి రానున్నారు. జులై 14న స్పేస్ నుంచి నేలమీదకు తిరిగి వస్తారని నాసా వెల్లడించింది. "స్టేషన్ ప్రోగ్రామ్‌తో కలిసి మేము పని చేస్తున్నాము. యాగ్జియం 4 పురోగతిని చాలా జాగ్రత్తగా గమనిస్తున్నాము. మిషన్‌ను

మిగతా1 2లో..

## ఇంజినీరింగ్ కాలేజీలకు హైకోర్టులో ఎదురుదెబ్బ

**ఫీజులు పెంపూకు అనుమతి ఇవ్వని ధర్మాసనం**

హైదరాబాద్,జూలై11(ప్రజాజ్యోతి): ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలకు హైకోర్టులో చుక్కెదురైంది. ఫీజులు పెంచుకునేందుకు అనుమతి ఇవ్వాలని ఆయా కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఫీజుల పెంపు కోసం ఇచ్చిన వినతులపై

మిగతా 2లో..

## యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

### రోహిత వేములను అడ్డుకున్న వారికి అందలం

- బెదరింపులకు పాల్పడ్డ రామచంద్రరావుకు బిజెపి పదివి
- దళితులు, ఆదివాసీలను అణగదొక్కేవారికి పదవులు
- తెలంగాణలో సమర్థంగా ప్రభుత్వ పనితీరు
- అంతా కలసి ముందుకు సాగుతున్నాం
- ఢిల్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు దిల్లీలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

న్యూఢిల్లీ,జూలై11(ప్రజాజ్యోతి): రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్శిటీ- యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ- వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళితులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. దేశంలో దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ- సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటు-ంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్శిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని

మిగతా 2 లో..



## నాన్ ఇమ్మిగ్రేషన్ వీసాల ఫీజు పెంపు

- 16 వేల నుండి 40 వేలకు పెంపు
- డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం
- భారతీయ విద్యార్థులపై పడనున్న భారం



న్యూఢిల్లీ,జులై 11(ప్రజాజ్యోతి): అమెరికా వెళ్లాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం షాకిచ్చింది. వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు యాక్ట్ కింద నాన్-ఇమిగ్రేషన్ వీసాల ఫీజును పెంచింది. ఈ ఫీజును రూ. 26 వేలకు పెంచింది. అమెరికా వెళ్లాలనుకునే భారతీయులకు కూడా ఈ ఫీజు వర్తిస్తుంది. అమెరికా పర్యటనకు, ఉన్నత విద్యకు, ఉద్యోగం కోసం వెళితే ఈ ఫీజును చెల్లించవలసి ఉంటుంది. టూరిస్ట్ వీసా ఫీజును రూ. 16 వేల నుంచి రూ. 40 వేలకు పెంచింది. యూఎస్ వీసా ఇంటిగ్రిటీ ఫీజు కింద 250 అమెరికన్ డాలర్లను చెల్లించవలసి

మిగతా 2 లో..

## కెనడాపై 35శాతం సుంకాలు

- డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం
- ఇప్పటికే పలు దేశాలకు లేఖలు

న్యూఢిల్లీ,జులై 11(ప్రజాజ్యోతి): పొరుగు దేశం కెనడాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ సుంకాన్ని విధించారు. కెనడా దిగుమతులపై 35 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ట్రంప్, కెనడా ప్రధాని మార్క్ కార్నీకి లేఖ ద్వారా ఈ విషయాన్ని తెలియదేశారు. అలాగే, ఆ లేఖను ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ట్రూత్ సోషల్‌లో కూడా షేర్ చేసారు. ట్రంప్ ఈ నిర్ణయం ప్రకటించిన తర్వాత కెనడా డాలర్ విలువ 0.4శాతం పడిపోయింది, అలాగే, ఎస్‌అండ్ పీ ఫ్యూచర్ స్టాక్స్ 0.5శాతం తగ్గాయి.అమెరికాలోకి ఫెంటనిల్ మత్తు పదార్థాలు అక్రమ రవాణా కెనడా ద్వారా ఎక్కువగా జరుగుతోందని, దీనిని కట్టడి చేయడంలో కెనడా విఫలమైందని అందుకే, అమెరికా 35 శాతం టారిఫ్ విధించాలని నిర్ణయించినట్లు ట్రంప్ ఆ లేఖలో పేర్కొన్నారు.

## మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్‌రావు

**కేబినేట్ నిర్ణయాలు..అసెంబ్లీ ఆమోదించిన వివరాలు అందచేత**

- కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పులతడక
- విమర్శలు గుప్పించిన మాజీమంత్రి హరీష్‌రావు



హైదరాబాద్,జూలై11(ప్రజాజ్యోతి): కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు విచారణకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం హాజరయ్యారు. బీఆర్‌కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఆరుసార్లు కేబినెట్ ఆమోదం పొందిందని గుర్తుచేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదించారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆరోపించారు. 50 ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీ-ఎంసీల కేటాయింపు కాంగ్రెస్ పాపమేనని మండిపడ్డారు. సెక్షన్ 3 కింద నీళ్లు పంపిణీ చేయాలని అప్పుడే అడిగారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై ఇచ్చింది పవర్ పాయింట్

మిగతా 2 లో..

## ప్రశాంత వాతావరణంలో బోనాలు

- ఉజ్జయిని బోనాలపై తలసాని సమీక్ష
- 13న సిఎం రేంవత్ రెడ్డి ప్రత్యేక పూజలు

హైదరాబాద్,జులై 11(ప్రజాజ్యోతి): ఆదివారం జరిగే ఉజ్జయిని మహంకాళి బోనాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. భక్తులు కూడా సహకరించి బోనాలను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. శుక్రవారం మహంకాళి ఆలయ పరిసరాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు.

మిగతా 2 లో..

## మోహన్ భగవత్ 75 ఏళ్ల రిటైర్మెంట్ వ్యాఖ్యలు

**మోడీని ఉద్దేశించి చేసినవేనంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు**

**భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరామ్**

న్యూఢిల్లీ,జులై 11(ప్రజాజ్యోతి): రాజకీయ నేతలు ఎవరైనా సరే 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలంటూ రాష్ట్రీయ



స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశ మవుతున్నారు. దీనిపై కాంగ్రెస్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించే మోహన్ భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని విమర్శలు గుప్పించింది. మోహన్ భాగవత్ గత బుధవారంనాడు నాగపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ.. రిటైర్మెంట్‌పై మరాఠా సామ్రాజ్య మొదటి పీష్వా, సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే అభిప్రాయాన్ని ప్రస్తావించారు. 75 ఏళ్ల శాలువా మన మీద కప్పారంటే.. మనం ఒక నిర్దిష్ట వయసుకు చేరుకున్నామని అర్థం. అప్పుడు మనం పక్కకు జరిగి.. వేరే వాళ్లు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని పింగ్లే వ్యాఖ్యలను భాగవత్ గుర్తుచేశారు. ఇది కాస్తా నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది సెప్టెంబరుతో ప్రధాని మోదీకి 75 ఏళ్లు నిండుతాయి. ఆయనను ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. పలు అవార్డులు తీసుకొని, విదేశీ పర్యటనలు ముగించుకుని వస్తున్న ప్రధాని మోదీకి ఎలాంటి స్వాగతం లభించిందో చూడండి..! ఈ ఏడాది సెప్టెంబరు 17 నాటికి మోదీకి 75 ఏళ్లు పూర్తవు తాయనే విషయాన్ని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ గుర్తుచేస్తున్నారు. కానీ, భాగవత్‌కు కూడా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నాటికి 75 ఏళ్లు నిండుతాయనే విషయాన్ని మోదీ గుర్తు చేయాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ పోస్ట్ పెట్టారు. 'ఒక్క దెబ్బకు.. రెండు పిట్టలు' అంటూ ఎద్దేవా చేశారు. ఈ ఏడాది మార్చిలో ప్రధాని మోదీ నాగ్‌పుర్‌లోని ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే మోదీ రి-టైర్మెంట్ గురించి చర్చ మొదలైంది. అప్పట్లో దీనిపై శివసేన (యూబీటీ-) ఎంపీ సంజయ్‌రౌత్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 10, 11 ఏళ్లలో మోదీ ఎన్నడూ ఈ కార్యాలయానికి రాలేదు. దేశ నాయకత్వంలో మార్పు రావాలని ఆర్‌ఎస్‌ఎస్ కోరుకుంటోంది. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని సంఘ్ భావిస్తోందని నాడు రౌత్ వ్యాఖ్యానించారు. అయితే, దీన్ని భాజపా కొట్టిపారేసింది. ఇప్పుడు భాగవత్ వ్యాఖ్యలతో మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది.

## ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదం

- పార్టీకి రాజీనామాను ఆమోదిస్తూ నడ్డా ఆదేశాలు
- హిందుత్వ రక్షణకే బీజేపీలో చేరా
- పదవి ఆశించి రాజీనానామా చేయలేదు
- చివరిశ్వాస వరకు హిందుత్వకోసం పోరాడుతా
- ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పష్టీకరణ

హైదరాబాద్,జులై 11(ప్రజాజ్యోతి): గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను భాజపా అధిష్ఠానం ఆమోదించింది. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు రాజాసింగ్ రాజీనామాను ఆమోదించామని, ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటన విడుదల చేశారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక విషయంలో అలిగిన రాజాసింగ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ అందజేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు తనను అనుమతించలేదని, అందుకే రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామాను తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదించారు.

మిగతా 2 లో..

## బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన

రైల్‌రోకో వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి

బీసీ రిజర్వషన్లతో నీకేం సంబంధం

నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు

కవిత ప్రకటనలపై పీసీసీ చీఫ్ ఎద్దేవా

2 లో

## టీటీడీలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

**కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్**

తిరుమల,జూలై11(ప్రజాజ్యోతి): టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి

మిగతా 12లో..

## రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తాం

**ప్రతి మండలానికి లైసెన్స్డు సర్వేయర్లు**

**ప్రతి రెవెన్యూ గ్రామానికి జీపీవో నియమిస్తాం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

హైదరాబాద్,జూలై11(ప్రజాజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామ పంచాయతీ అధికారిని (జీపీవో), ప్రతి మండలానికి భూ విస్తీర్ణాన్ని బట్టి నాలుగు నుంచి ఆరు మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు నియమించనున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా శిక్షణ పొందిన సర్వేయర్లకు ఈ నెల 27న అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జేఎన్‌టియు ఆధ్వర్యంలో 28, 29 తేదీల్లో ల్యాబ్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు.



ఫలితాలను ఆగస్టు 12న ప్రకటిస్తారు. అర్హత సాధించిన అభ్యర్థులకు 40 రోజుల అప్రెంటిస్ శిక్షణ ఉంటుందని తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించగా 10 వేల మంది అభ్యర్థులు స్పందించారు. వీరిలో మే 26 నుంచి మొదటి విడతగా 7 వేల మందికి శిక్షణ ప్రారంభమైంది. ఈ నెల 26తో వీరికి 50 రోజుల శిక్షణ పూర్తవుతుంది. మిగిలిన 3 వేల మందికి ఆగస్టు రెండో వారం నుంచి శిక్షణ ప్రారంభం కానుంది. మరోవైపు విఆర్వో, వీఆర్‌ఏలకు అవకాశం కల్పించానే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక అర్హత పరీక్ష నిర్వహించగా 3,554 మంది ఎంపికయ్యారు. రెవెన్యూ సంఘాల అభ్యర్థనపై మళ్లీ ఈ నెల 27న మరోసారి అర్హత పరీక్ష నిర్వహించనున్నారు. గతంలో మానవయంతంగా మినహాయించిన 413 నక్షా లేని గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ ప్రారంభమైంది. ఇందులో భాగంగా 5 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా సర్వే విజయవంతంగా పూర్తయింది. సలార్ నగర్ (మహబూబ్‌నగర్), కొమ్మనాపల్లి (జగిత్యాల్), ములుగుమడ (ఖమ్మం), నూగూరు (ములుగు), షాహిద్ నగర్ (సంగారెడ్డి) గ్రామాల్లో మొత్తం 2,988 ఎకరాల్లో భౌతిక సర్వేను అధికారులు నిర్వహించారు. రైతుల సమక్షంలో, ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఈ ప్రక్రియ ముగిసినట్టు మంత్రి తెలిపారు. దీనివల్ల భూములపై స్పష్టత, యాజమాన్యంలో పారదర్శకత, భూ వివాదాల పరిష్కారానికి మార్గం ఏర్పడనుంది. మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు.సర్వే విభాగాన్ని బలోపేతం చేయడం ద్వారా రెవెన్యూ సేవల మెరుగుదలకు దోహదపడుతుందన్న మంత్రి.. గత పది సంవత్సరాల్లో ఈ విభాగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## మానవ వనరుల వినియోగంలో వైఫల్యం!

జనాభా పెరుగుదల అన్నది అభివృద్ధికి సూచిక కానేకాదు. జనాభా వల్ల వనరులు తగ్గుతాయి. ఆర్థిక భారం పడుతుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో జనాభా వల్ల ఖజానాపై అత్యధిక భారం పడుతుంది. ఎందుకంటే వీరందరికి పెన్షన్లు ఇవ్వాలి.కిలోరూపాయి బియ్యం పథకం అమలు చేయాలి. ఇంట్లో ఎందరు ఉంటే అంతమందికి బియ్యం ఇవ్వాలి. ఎందరుంటే అంతమందికి పెన్షన్లు ఇవ్వాలి. వీరుమాత్రం దర్జాగా ప్రభుత్వ పథకాలతో కాలక్షేపం చేస్తూ బలాదూర్‌గా తిరుగుతున్నారు. ఇప్పటికే ఏ రంగంలోనయినా కూలీల కొరత తీవ్రంగా ఉంది. జనాభా ఉన్నాకూలీలు దొరకని దేశం ఒక్క భారత్ మాత్రమే అయివుంటుంది. జనాభాను ఉపయోగించి వస్తూత్పత్తి చేసి, ఎగుమతులు చేయడం ద్వారా పటిష్ట ఆర్థిక విధానాలు అమలు చేసే ప్రణాళికలు భారత దేశంలోని ప్రభుత్వాల వద్ద లేవు. చైనాలాంటి దేశాలు అధిక జనాభాను కూడా ఆర్థిక ఉత్పత్తికి కేంద్రాలుగా ఉపయోగించుకుంటున్నాయి. ప్రజలందరికి పని కల్పించి, వారితో వస్తూత్పత్తిని ప్రోత్సహిస్తున్నారు. దాంతో విదేశాలకు ఎగుమతులు పెంచి ఆర్థికంగా బలపడుతున్నారు. కానీ భారత్‌లో అది సాధ్యం కావడం లేదు. ఇప్పటికే వ్యవసాయానికి కూలీలు దొరకడం లేదు. పనులు చేసేందుకు ఎవ్వరూ ముందుకురావడంలేదు. పనిచేయకున్నా పస్తులుండే పరిస్థితులు లేవు. ఎందుకంటే ప్రభుత్వం ఏదోరకంగా ఏదో ఒక పథకంతో ఆదుకుంటోంది. లేదా రాజకీయ పార్టీల జెండాలు మోస్తే వారే మందు, బిర్యానీలు సరఫరా చేస్తుంటారు. ఇలా మానవవనరులను వృథా చేసుకుంటున్న ఏకైక దేశం భారత్ మాత్రమేనని చెప్పడంలో వెనకాడాల్సిన పనిలేదు. దీనికంతటికీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణం. ఉచిత పథకాలతో ప్రజలను సోమరులుగా తయారు చేస్తున్నారు. అందువల్ల వారు పనిచయడానికి ఇష్టపడడం లేదు. ప్రభుత్వ పథకాలు ఏవేవి వస్తున్నాయో లెక్కలు కట్టి మరీ రాబట్టు కుంటున్నారు. దీంతో వారు కాయకష్టం చేయడానికి ఇష్టపడడం లేదు. భారతదేశంలో 140 కోట్ల జనాభా ఉన్నా ప్రతిరంగంలోనూ కార్మికుల కొరత ఉంది. అందరూ వైట్ కాలర్జాబ్‌లే చేయాలనుకుంటున్నారు. స్వయం ఉపాధి రంగాలపై శ్రద్ధ చూపడం లేదు. ఆయా రంగాలకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించేలా ప్రభుత్వ విధానాలు ఉండడం లేదు. ఉదాహరణకు కోళ్ల పెంపకానికి డిమాండ్ ఉంది. అలాగే పాడిపరిశ్రమకునిత్యం డిమాండ్ ఉంది. గొర్రెలు, చేపల పెంపకానికి కూడా డిమాండం ఉంది. ఈ రంగాల్లో స్వయం సమృద్ధితో ఉపాధి పొందవచ్చు. కానీ యువత అందుకు సిద్దంగా లేదు. ఈ క్రమంలో జనాభా పెరగాలని రష్యా లాంటి దేశాలు ఆరాటపడు తున్నాయి. భారత్ లాంటి దేశాలు వద్దు బాబోయం అంటున్నాయి. కొన్ని దేశాలు ఇప్పటికే అధిక జనాభాతో సతమతమవుతూ..జనాభా నియంత్రణ చర్యలు పాటిస్తున్నాయి. మరికొన్ని దేశాలు జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. గతంలో జనాభా నియంత్రణను కఠినంగా అమలు చేసిన దేశాలు కూడా ఇప్పుడు ఆ నిబంధనను సడలిస్తున్నాయి. భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల పరిస్థితులు కూడా ఇలాగే ఉన్నాయి. జనాభా పెరగాలని ఎపి సిఎం చంద్రబాబు లాంటి వారు కోరుకుంటున్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలు ఇప్పటికీ జనాభా నియంత్రణకు ప్రాధాన్యమిస్తుండగా, దక్షిణాదికి చెందిన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలు జనాభా పెరుగుదలను ప్రోత్సహించే దిశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో జనాభా అనేది ప్రధాన సమస్య కాదని, ప్రభుత్వాల వద్ద సరైన ప్రణాళికలు లేకపోవడమే అసలు కారణమని తెలుస్తున్నది. జనాభా పెరగాలంటున్న చంద్రబాబు లాంటి వారివద్ద సరైన ప్రణాళికలు లేవు. ఉన్న జనాభాను ఎలా వినియోగించుకోవాలో తెలియదు. ఇప్పటికే ఖజానా భారంగా మారినా ఊరూరా పెన్షన్ల పంపిణీని జాతరలా కొనసాగి స్తున్నారు. ఇదంతా కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేస్తున్నదే తప్ప మరోటి కాదు. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకొని, సరైన ప్రణాళికలతో జనాభాను వినియోగించుకుంటే దేశంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు. వస్తూత్పత్తని పెంచవచ్చు. వ్యవసాయక దేశమైన భారత్‌లో తిండిగింజలను పండించవచ్చు. వనరులను ఉపయోగించుకుని వ్యవసాయంలో ఆర్థిక విప్లవం తీసుకుని రావచ్చు. కానీ ఇలా ఆలోచన చేసే నేతలు దేశంలో లేరు.140 కోట్ల జనాభాతో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానంలో ఉండగా, చైనా రెండో స్థానంలో ఉన్నది. జనాభా పెరుగుదల సమస్యలు దేశాల ఆర్థిక, సామాజిక, పర్యావరణంపై ఆధారపడి ఉంటాయి. సరైన ప్రణాళిక లేనప్పుడు జనాభా పెరుగుదల ఒత్తిడిని సృష్టిస్తుంది. వనరులను దెబ్బతీస్తుంది. పర్యావరణ విధ్వంసానికి కారణం అవుతుంది. అయితే సమర్థవంత మైన విధానాలతో ఈ సవాళ్లను అధిగమించవచ్చు. జనాభాను ఉపయోగించుకోవడం అన్నది నేతల సమర్థతకు పరీక్ష లాంటిది. అధిక జనాభా ఉన్నా కొన్ని దేశాలు సరైన ప్రణాళికలతో అభివృద్ధిపథంలో దూసుకు పోతున్నాయి. అందుకు చైనా మన కళ్లముందు కనిపిస్తున్న ఉదాహరణ. అధిక జనసాంద్రత ఉన్నప్పటికీ సింగపూర్ సమర్థవంతమైన ప్రణాళిక ద్వారా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించింది. ప్రపంచంలో జనసాంద్రత పరంగా సింగపూర్ మూడో స్థానంలో ఉంది. ఈ దేశ వైశాల్యం 719.9 చదరపు కిలోమీటర్లు కాగా, చదరపు కిలోమీటర్‌కు 8,595 మంది నివసిస్తున్నారు. అధిక ఆర్థిక వృద్ధి, అత్యుత్తమ గృహనిర్మాణం, ఆరోగ్య సేవలతో ప్రపంచంలోనే ఈ దేశం అగ్రగామిగా ఉంది. జనసాంద్రత పరంగా చైనా ప్రపంచవ్యాప్తంగా 83వ స్థానంలో ఉంది. 1980 నుంచి 2015 వరకు చైనా వన్ చైల్డ్ పాలసీని అమలు చేసి, దాదాపు 40 కోట్ల జనాభాను నియంత్రించింది. ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన ఆ దేశం జనాభా వనరులను సమర్థవంతం గా ఉపయోగించింది. ఫలితంగా చైనా రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగింది. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చుకుంటే భారతదేశంలో 35 ఏళ్లలోపు యువ జనాభా 65 శాతం ఉంది. ఈ జనాభాను పనివిధానంలోకి మారిస్తే అద్భుతాలు సాధించవచ్చు. ఇది సరైన ప్రణాళికతో ఆర్థిక వృద్ధికి దోహదపడు తుంది. ఎగుమతి ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా యువ జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చవచ్చు. అయితే ఇప్పటి వరకు ఏ రాష్ట్రం లేదా కేంద్రం ఇలాంటి ఆలోచనలు చేయలేదు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రధానం కనుక అటువైపే ప్రణాళికలు ఉంటున్నాయి. ఈ దుస్థితి పోవాలంటే జనాభాను తగ్గించుకోక తప్పదు.

## ప్రశాంత వాతావరణంలో బోనాలు

మొదటిపేజీ తరువాయి..

అమ్మవారికి ఒడి బియ్యం పోసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మీడియాతో మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాలు మన అందరి పండుగ. గొప్పగా చేసుకుందాం. బోనాల సందర్భంగా ఎంతో చరిత్ర కలిగిన మహంకాళి అమ్మవారి దర్శనం, బోనాలు సమర్పించేందుకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటు-న్నాం. 13న తెల్లవారుమున 3 గంటల నుంచే బోనాలు సమర్పించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు- చేశాం. భక్తులు క్యూ లైన్‌లలో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నాం. శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు- చేయడమే కాకుండా, వివిధ ప్రాంతాల నుంచి అదనపు పోలీసు బలగాలను రప్పిస్తున్నాం. భక్తులకు తాగునీరు అందించేందుకు జీహెచ్‌ఎంసీ వాటర్ వర్క్స్ అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారని చెప్పారు. ఉజ్జయిని మహాకాళి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. బోనాల ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన తలసాని.. మాజీ ఎమ్మెల్యే ప్రసూనతో మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కాసేపు సరదాగా మాట్లాడారు. సికింద్రాబాద్ మహంకాళి బోనాల జాతరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. జులై 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ మహంకాళి ఆలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వాహనదారులందరూ పోలీసులకు సహకరించాలని కోరారు ట్రాఫిక్ పోలీసులు. ట్రాఫిక్ పోలీసులు సూచించిన మార్గంలోనే వాహనదారులు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు పోలీసులు. జులై 13న సీఎం రేవంత్ రెడ్డి మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వం పక్షాన జిల్లా కలెక్టర్,దేవాదాయ శాఖ,పోలీస్ , జీహెచ్ ఎంసీ అధికారులు అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు- చేసిన ప్రజల సహకారం అవసరమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తులకు ఏర్పాట్లు- చేశామన్నారు. లష్కర్ బోనాలు చారిత్రాత్మక మైనవని చెప్పారు. ప్రజల మంచికొరకు అమ్మవారి ఆశీర్వాదం ఉండాలన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బోనాల పండగ సందడి కొనసాగుతోంది..రాష్ట్ర వ్యాప్తంగా బోనాల పండుగ వైభవంగా జరుపుకుంటారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో బోనాల పండగ తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా జరుపుకుంటారు.

## బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్,జులై 11(ప్రజాజ్యోతి): బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఆర్డినెన్స్ తీసుకునిరావడాన్ని తెలంగాణ బీసీ బిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. బీసీ బిల్లును షెడ్యూల్-9లో పెట్టాలి. దీనికోసం బీసీ బిడ్డ, కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలి. ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెప్పినందున ఈ వారం రోజులు ప్రభుత్వ కార్యాచరణను గమనిస్తాం. దీనిపై ముందుకెళ్లకపోతే రైల్ రోకో చేపడతాం అని కవిత అన్నారు. అంతకుముందు బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి జాగృతి శ్రేణులతో ర్యాలీగా లోయర్ ట్యాంక్‌బండ్‌కు వెళ్లారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళుల ర్పించారు. స్థానిక ఎన్నికలకు ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని అన్నారు. అయితే మాకు కొన్ని అనుమానాలు కూడా ఉన్నాయి. ఆర్డినెన్స్ ఇచ్చి వెంటనే రిజర్వేషన్లు అమలు చేయగలిగితే అధికారంలోకి వచ్చిన 18 నెలలు ఎందుకు ఆగారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే అలా చేశారని మేం భావిస్తున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇబ్బంది పడుతున్నారు. రాజ్యాంగ సవరణ జరిగితే బీసీలకు రాజకీయంగా హక్కులు లభిస్తాయి. విద్య, ఉద్యోగాల గురించి కూడా ప్రభుత్వం చెప్పాలి. కేంద్రంలో అధికారంలో ఉన్నందున భాజపా అనుకుంటే ఒకే ఒక్క నిమిషంలో రాజ్యాంగ సవరణ చేసి ఇవ్వగలదు.. కానీ ఇవ్వడం లేదు. దోషమంతా కాంగ్రెస్‌పై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారేమోనని, అయితే దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ-పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం వెనక ఖర్గే, రాహుల్‌గాంధీ ఆశయం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు. అయితే బీసీ రిజర్వేషన్లకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. మేం చేసిన దానికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటని, కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆమె ఉద్యమిస్తే మేం ఆర్డినెన్స్ తెచ్చామా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని ఆమె బీసీ పాట పాడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ అజెండా, రేవంత్ నిబద్ధత అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారుకవితకు రాజకీయంగా ఎక్కడా చోటు లేకపోవడంతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు కాంగ్రెస్ మేలు చేస్తే కవిత ఎందుకు రంగులు పులుముకుంటుందని ప్రశ్నించారు. కవితకు, భవితకు సంబంధం లేదని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశం మేరకు రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని చెప్పారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం బీసీలను వంచించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు తగ్గించిన ఘనత కేసీఆర్ దని అన్నార. కేసీఆర్ కూతురైన కవిత పండుగ చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీని నిలబెట్టు-కుందని చెప్పారు. బీసీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నట్టు- చెప్పారు.

## జులై 14న భూమిపైకి తిరిగిరానున్న శుభాంశు శుక్లా

మొదటిపేజీ తరువాయి..

అన్‌డాక్ చేయడానికి జులై 14న లక్ష్యంగా పెట్టుకున్నాము.” అని నాసా కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్ మేనేజర్ స్టీవ్ స్టిచ్ విలేకరుల సమావేశంలో వివరించారు.మరోవైపు భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతోపాటు పెగ్గీ విట్సన్ (అమెరికా), టిబర్ కపు (హంగరీ), స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ -విస్నీవ్‌స్కీ (పోలండ్) ఐఎస్‌ఎస్‌లో తమ చివరి పని దినాన్ని గడిపారు. ఈ యాగ్జియం-4 ప్రైవేట్ స్పేస్ మిషన్‌లో భాగంగా ఫాల్కన్-9 రాకెట్‌తో రోదసి యాత్ర చేపట్టరు. వీరందరూ కలిసి జూన్ 25న ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి అంతరిక్షంలోకి బయలుదేరారు. దాదాపు 28 గంటల ప్రయాణం తర్వాత డ్రాగన్ అంతరిక్ష నౌక డాకింగ్ పూర్తయ్యాక మరుసటి రోజు అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించారు.కాగా, నాసా ప్రకటనకు ముందే యాగ్జియం 4 పరిశోధనపై కీలక విషయాలను యాక్సియం స్పేస్ వెల్లడించింది. జూన్ 25న రోదసిలోకి వెళ్లిన ఈ బృందం, గడిచిన రెండు వారాల్లో సుమారు 100 లక్షల కి.మీ మేర ప్రయాణించినట్లు తెలిపింది. అంతేకాకుండా 230 సూర్యోదయాలను చూసినట్లు వివరించింది. భూమికి దాదాపు 400 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న దిగువ కక్ష్యలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం పరిభ్రమిస్తుంది. ఇది భూమి చుట్టూ ఒకసారి తిరగడానికి 93 నిమిషాల సమయం పడుతుంది. అంటే రోజుకు 15.5 సార్లు భూమిని చుట్టేస్తుంది. అమెరికా, రష్యా, జపాన్, కెనడా, ఐరోపా సంయుక్తంగా దీన్ని నిర్వహిస్తుంటాయి. అనేకమంది శాస్త్రవేత్తలు భూమి నుంచి ఐఎస్‌ఎస్‌కు వెళ్లి కొన్ని రోజులు/ నెలల పాటు అక్కడ పరిశోధనలు సాగించి తిరిగి వస్తుంటారు.

## నాన్ ఇమ్మిగ్రేషన్ వీసాల ఫీజు పెంపు

మొదటిపేజీ తరువాయి..

ఉంటుంది. అంటే రూ. 21,400 చెల్లించాలి. ఈ మొత్తాన్ని వెనక్కి ఇవ్వరు. దీనికి అదనంగా సర్‌ఛార్జీని వసూలు చేస్తారు. వీసా జారీ చేసే సమయంలో ఈ మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.బీ1, బీ2 (టూరిస్ట్ అండ్ బిజినెస్ వీసాలు), ఎఫ్ అండ్ ఎం (విద్యార్థి వీసాలు), హెచ్1బీ (వర్క్ వీసా), జే



(ఎక్స్‌చేంజ్ విజిటర్ వీసా) వీసాలకు ఈ మొత్తం చెల్లించవలసి ఉంటుంది. డిప్లొమాటిక్ వీసా కలిగిన వారికి మాత్రం దీని నుంచి మినహాయింపు ఇచ్చింది. విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, పర్యాటకులు, వ్యాపారం కోసం ప్రయాణాలు చేసే వారిపై ఈ ఫీజుల ప్రభావం పడనుంది. బీ2 టూరిస్ట్ వీసా ఖర్చు ప్రస్తుతం రూ. 15 వేలుగా ఉంటే, ఇప్పుడు అదనంగా ఇంటిగ్రిటీ ఫీజు కింద రూ. 21 వేలు చెల్లించవలసి ఉంటుంది. దీంతో మొత్తం ఖర్చు రూ.35 వేలు దాటుతుంది. హెచ్1బీ వీసా ధర ఇప్పటి వరకు స్వల్పంగా ఉంది. కానీ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ప్రకారం భారీగా పెరిగింది. ఇదిలా ఉండగా, వీసా ఇంటిగ్రిటీ ఫీజును కొన్ని సందర్భాలలో వెనక్కి ఇస్తారు. వీసా హోల్డర్ అమెరికాలో ఉన్న సమయంలో ఇమ్మిగ్రేషన్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే తిరిగి ఇస్తారు. అలాగే ఐ-94 గడువు ముగియడానికి ఐదు రోజుల కంటే ముందుగా అమెరికాను విడిచి వెళ్లిన వారికి కూడా చెల్లిస్తారు.ఈ వీసా ఫీజుల పెంపు 2026 సంవత్సరం నుంచి అమలులోకి రానుంది.

### మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు

## హరీష్‌రావు

మొదటిపేజీ తరువాయి..

ప్రజెంటేషన్ కాదు...కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానం, అహంకారం బయటపెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని దెప్పిపొడిచారు. 299 టీ-ఎంసీల పేరుతో శాశత్వ ఒప్పందమని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీ-ఎంసీలకి ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారని గుర్తుచేశారు. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే...సెక్షన్ 3 కోసం పోరాటం ఎందుకు చేస్తారని నిలదీశారు.సెక్షన్-3 విషయంలో ఉమా భారతి, గడ్కరీనీ కలిశారని చెప్పుకొచ్చారు మాజీ మంత్రి హరీష్‌రావు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి సెక్షన్-3ని కేసీఆర్ సాధించారని మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్ఘాటించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం ఒప్పందం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సైతం 299 టీఎంసీలకు సంతకాలు చేశారని మరి మీరు ఎలా చేశారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను రేవంత్ ప్రభుత్వం సాధించాలని కోరారు. రేవంత్ రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారని.. తాను చాలా బాధతో చెబుతున్నానని అన్నారు. కృష్ణానదిని దోచుకో అని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానాన్ని తాను బయటపెట్టిన తర్వాత ఆయన మాట మార్చారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాగూ తెలియదు... ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలీదు అంటే బాధేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్లు- కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా అని ప్రశ్నించారు. 573 టీ-ఎంసీలు చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం అజ్ఞానమని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. 00 ఏళ్ల కింద కాకతీయులు, నిజాం కాలంలో కట్టిన ప్రాజెక్టలని రేవంత్‌రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందు కట్టిన ప్రాజెక్టలను కూడా ఆయన ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ 6లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తే...బీఆర్‌ఎస్ పాలనలో 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. తుమ్మిడిహెట్టి నుంచి బ్యారేజ్ మార్పుపై సీఎం రేవంత్‌రెడ్డి కేందప్రభుత్వాన్ని తప్పుబడుతున్నారు. కేంద్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో ప్రశ్నించండి. 160 టీ-ఎంసీలకు కేంద్రం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి తేలేదు?. అసెంబ్లీలో చర్చకు మేము సిద్ధం. మా మైక్ కట్ చేయకుండా, అసెంబ్లీ నుంచి పారిపోవద్దు. రేవంత్ 20 నెలల పాలనలో ఇప్పుడు ఒక్క చెరువు, చెక్ డ్యామ్ అయినా కట్టించారా.?. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయనిది నీళ్లు ఎలా వచ్చాయి.. పంటలు ఎలా పండాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లను వాడటం లేదు... 6శాతం నీళ్లను తక్కువగా వాడారని హరీష్‌రావు విమర్శించారు.

## ఇంజినీరింగ్ కాలేజీలకు హైకోర్టులో ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ (టీఏఎఫ్‌ఆర్‌సీ) నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఆరు వారాల్లో నిర్ణయం తీసుకొని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే తుది నిర్ణయంపైనే ఫీజుల పెంపు ఆధారపడి ఉంటుందని ఉన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పింది. ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల పెంపునకు సంబంధించి ఏటా ఓ తంతు నడుస్తోందంటూ టీఏఎఫ్‌ఆర్‌సీ తీరుపై గురువారం విచారణ సందర్భంగా హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఏటా కాలేజీలు ఫీజుల పెంపునకు ప్రతిపాదనలు చేయడం, కౌన్సెలింగ్ పూర్తయి అడ్మిషన్‌లు చేపట్టేదాకా దానిపై టీఏఎఫ్‌ఆర్‌సీ సిఫారసులు చేయకపోవడం, కాలేజీలు కోర్టును ఆశ్రయించడం అన్నది ప్రతి ఏటా కొనసాగుతోందని హైకోర్టు వ్యాఖ్యానించింది.ఇంజినీరింగ్ కాలేజీల్లో గత బ్లాక్ పీరియడ్ ఫీజులే ఈ విద్యాసంవత్సరానికి వర్తిస్తాయంటూ జారీ చేసిన జీవో 26ను సవాల్ చేస్తూ గురునానక్, గోకరాజు రంగరాజు కాలేజీలతో పాటు సుమారు 11 కళాశాలలు గురువారం లంచ్ మోషన్ పిటిషన్‌ను దాఖలు చేశాయి. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టి మూడేళ్లకోసారి కాలేజీలను పరిశీలించి, పెంపుపై నిర్ణయం తీసుకోలేకపోవడం సరికాదని అన్నారు. డిసెంబరులో ప్రతిపాదనలు వస్తే జూన్ వరకు నిర్ణయం తీసుకోలేదన్నారు. 15 మంది సభ్యులదాకా ఉన్న కమిటీ నిర్ణయంలో జాప్యమెందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఏఎఫ్‌ఆర్‌సీపై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదని, కౌన్సెలింగ్ పూర్తయ్యాక పిటిషన్‌లు వేయడం ఏంటని కాలేజీలను ప్రశ్నించారు.కళాశాలల తరఫున సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ, గత డిసెంబరులో ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. మార్చిలో కమిటీ సమావేశమైందని తెలిపారు. అందులో తమ




ప్రతిపాదనలు ఆమోదించిందని, దీనికి రిజిస్టర్‌లో నమోదు చేసిన వివరాలే నిదర్శనమని పేర్కొన్నారు.టీఏఎఫ్‌ఆర్‌సీ తరఫు సీనియర్ న్యాయవాది పి. శ్రీరఘురాం వాదనలు వినిపిస్తూ కాలేజీలు 5000 పేజీలతో ప్రతిపాదనలు సమర్పించాయని వివరించారు. వీటిని పరిశీలించడానికి సమయం పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో గత బ్లాక్ పీరియడ్‌లో వసూలు చేసిన మొత్తాన్నే ఈ ఏడాదికి సిఫారసు చేసిందని తెలిపారు.ప్రభుత్వం తరఫున రాహుల్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, కాలేజీల్లో కొన్ని గత ఏడాది కంటే సుమారు 70 నుంచి 90 శాతం పెంపు అడుగుతున్నాయని అన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఫీజులు పెంచుకోవడానికి టీఏఎఫ్‌ఆర్‌సీకి తప్పుడు లెక్కలు అందించిన ఇంజినీరింగ్ కళాశాలలపై కేసులు పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. విద్యా వ్యాపారాన్ని నియంత్రించాలని, పాత ఫీజులతోనే కౌన్సెలింగ్ ప్రారంభించాలని చెప్పారు.

## యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

మొదటిపేజీ తరువాయి..

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. యూనివర్సిటీలపై పెత్తనాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఏబీవీపీ, ఏఎస్ఏ మధ్య ఘర్షణ జరిగినప్పుడు భాజపా నేత రామచందర్‌రావు హెచ్‌సీయూకి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. రోహిత్ వేములతో పాటు మరో నలుగురు విద్యార్థులను యూనివర్సిటీ- నుంచి సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో ఈఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దళిత, ఆదివాసీలను భాజపా చిన్నచూపు చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం చర్యలను మేధావులు వ్యతిరేకించాలని భట్టి విక్రమార్క అన్నారు. 2017లో హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని కుదిపేసిందని గుర్తు చేస్తూ.. ఆ ఘటన వెనుక ఉన్న అసలు బాధ్యులను దేశ ప్రజలముందు నిలబడే చర్యనే అతి పెద్ద ప్రశ్నగా ఆయన అభివర్ణించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 2017 లో రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని షేక్ చేసింది. సూసైడ్ లేఖలో రోహిత్ వేముల రాసిన అంశాలను పరిశీలిస్తే, ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాలను అడ్డుకున్న ఏబీవీపీ సుషీల్ కుమార్కు ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు ఇచ్చారు. ఇది దేశంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనించాలని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థులపై రామచందర్ రావు ఒత్తిడి తెచ్చారని.. వీసీపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని బీజేపీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడమంటే, దళితులను ఇబ్బంది పెట్టిన వారికి బహుమతి ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. అలాగే రోహిత్ వేముల కేసు పునర్విచారణకు కోర్టును ఆశ్రయించామని, త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని సంకల్పించినట్లు- అయన వ్యాఖ్యానించారు. తెలంగాణలో సమర్థంగా ప్రభుత్వ పనితీరు ఉందని, పథకాల అమలు సాగుతోందని తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సిఎం రేవంత్ సహా మంత్రులంతా టీమ్ వర్క్ చేస్తున్నారని అన్నారు. కర్ణాటక తరహాలో తమ ప్రభుత్వంలో పవర్ షేరింగ్ అంటూ ఏమీ లేదని భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసి టీం వర్క్ చేస్తున్నామని చెప్పారు. దిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి నేతల మాటలు మితిమీరి పోయాయి. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు.. జనాల్లోకి వెళ్లడం లేదు. రూ. రెండు లక్షలు దాటిన వారికి రుణమాఫీ చేయొద్దన్నది మా ప్రభుత్వ విధాన నిర్ణయం. రేషన్‌కార్డు ఆధారంగానే రుణమాఫీ చేశాం. సన్నం బియ్యం సక్సెస్ అయ్యింది. గతంలా పక్కదారి పట్టడం లేదు. ఉచిత బస్సుకు మహిళల నుంచి మంచి స్పందన ఉంది. మరో 3వేల బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఫోర్త్ సిటీ-పనులు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తవుతుంది. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ జరిగి తీరుతుంది. దీనికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తుంది. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చే అవకాశం లేదు. సిగాచీ ప్రమాదంపై విచారణకు ఆదేశించాం. ఇటీ-వల జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కేసీ వేణుగోపాల్ ప్రభుత్వ తీరుపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు' అని భట్టి విక్రమార్క తెలిపారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి సంబంధించిన విషయంలో నొచ్చుకున్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. ఆ సమయంలో రాజాసింగ్ తన రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అందజేశారు. లేఖను స్పీకర్ కు పంపించాలని కూడా సూచించారు. తెలంగాణ బీజేపీలో చాలా లోపాలు ఉన్నాయని.. కొంతమంది పార్టీలో ఎదగకుండా చేస్తున్నారని ఆయన ఆ సమయంలో వ్యాఖ్యానించారు. అలాగే కొందరు పార్టీ ప్రగతికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తనకు మద్దతు ప్రకటించిన ముగ్గురు కౌన్సిల్ మెంబర్స్‌ను బెదిరించారని ఆయన అప్పట్లో ఆరోపించారు. తనను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేట్ చేయనివ్వలేదని.. ప్రెసిడెంట్ ను ఎవరిని చేయాలో ముందే నిర్ణయించుకున్నప్పుడు ఎన్నికలు ఎందుకు..? అని తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పందించారు. హిందుత్వాన్ని రక్షించాలనే లక్ష్యంతో బీజేపీలో చేరానని.. ఏ పదవి, అధికారం ఆశించి రాజీనామా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. చివరి శ్వాస వరకు హిందూ సమాజ హక్కుల కోసం తన గళం వినిపిస్తూనే ఉంటానని రాజాసింగ్ ట్వీట్ చేశారు. సరిగ్గా 11 సంవత్సరాల క్రితం నేను భారతీయ జనతా పార్టీలో చేరాను. ప్రజలకు సేవ చేయడం, దేశానికి సేవ చేయడం, హిందుత్వాన్ని రక్షించడం అనే లక్ష్యంతో నేను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నాను. బీజేపీ నన్ను నమ్మి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు గోషామహల్ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. ఇందుకు బీజేపీ నాయకత్వానికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నా రాజీనామాను ఆమోదించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేయాలనే కలతో పగలు, రాత్రి పని చేస్తున్న లక్షలాది మంది బీజేపీ కార్యకర్తల బాధను నేను ఢిల్లీకి తెలియజేయలేకపోవచ్చు. నేను ఈ నిర్ణయం ఏ పదవి, అధికారం లేదా వ్యక్తిగత ఆసక్తి కారణంగా తీసుకోలేదని స్పష్టం చేయాలనుకుంటు-న్నాను. నేను హిందుత్వానికి సేవ చేయడానికి పుట్టాను. నా చివరి శ్వాస వరకు హిందుత్వం కోసం పని చేస్తూనే ఉంటాను.

**CHANGE OF NAME**

I, **POLEPALLI VIHAN** (Old Name), D/o: RAJASHEKAR, R/o: 2-194, Devannapet (V) Hasnparthy (M) Hanumakonda (D) - 506370 here by declare that I have changed my name in Aadar Card as **POLEPALLI SRIYANSH** (New Name), D/o: RAJASHEKAR, R/o 56 - 2 -235, Devannapet (V), Hasanparthy (M) Hanumakonda (D) - 506370

# నాయకుల మాటలు నీటి మూట లేనా?

స్వతంత్రం వచ్చి 70 సంవత్సరాలుపైగా గడుస్తున్నా నేటికీ గ్రామపంచాయతీకి బీటీ రోడ్డు మంజూరు లేకపాయే






**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి జులై 11 ప్రజాజ్యోతి :** ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన పల్లె పరిస్థితి మారదాయే కొమరం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలం కిరిడీ గ్రామపంచాయతీకి నేటికి కూడా సరైన రోడ్డు లేకపోవడం దురదృష్టకరంగా భావించాల్సిన పరిస్థితి దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పైగా గడుస్తున్న ఖిరిడి గ్రామపంచాయతీకి సరియైన బీటీ రోడ్డు మట్టి రోడ్లు కూడా మంచిగా లేకపోవడం ఇటు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే కిలోమీటర్ బిటి రోడ్డు వేయాల్సింది ఉండగా ఇప్పటికీ కూడా బీటీ రోడ్డు వేయకపోవడం స్థానిక ప్రజల పట్ల ప్రభుత్వాలకు ఎలాంటి శ్రద్ధ ఉందో ఇట్టే అర్థం కి ఆదర్శంగా ఖిరిడి గ్రామపంచాయతీ పరిస్థితి అనడానికి సందేహం లేదంటున్న స్థానికులు నాయకులు మాత్రం పంచాయితీ ఎన్నికల సమాజంలో నైతేనేమి ఎమ్మెల్యే ఎంపీ ఎలక్షన్ సమయంలో పంచాయితీ ప్రజలకు హామీలతో మభ్యపెడుతూ నేటికి కూడా నాయకులు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం నాయకుల మాటలు నీటి మూటలేగా మారిన వైనం ఇప్పటికైనా ప్రభుత్వం కిరిడీ గ్రామపంచాయతీ ప్రజల రోడ్ల పరిస్థితి ని పట్టించుకోని పంచాయితీలో గల లింబుగూడ భీమ్ గూడా గ్రామాలకు గ్రామపంచాయతీకి మరియు పంచాయతీ నుండి మండల కేంద్రానికి ఇటు జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన రహదారులను బాగుపరిచి కిలోమీటర్ బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజల రోడ్డు సమస్యను తీర్చాలని కోరిన స్థానికులు.

# వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి

టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. డైరెక్టర్ ఆపరేషన్స్ మధుసూదన్



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 11 ప్రజాజ్యోతి :** కొమరం భీమ్ జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. డైరెక్టర్ ఆపరేషన్స్ మధుసూదన్ అన్నారు కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో చీఫ్ ఇంజనీర్ ఆపరేషన్ అశోక్‌తో కలిసి విద్యుత్ శాఖ డిఈఈలు ఎ.డి.ఈ.లు ఎ.ఈ.లు సబ్ ఇంజనీర్లు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. డైరెక్టర్ ఆపరేషన్స్ మాట్లాడుతూ వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, అందుకు అవసరమైన అన్ని రకాల పరికరాలు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని సబ్ స్టేషన్ లకు ప్రత్యామ్నాయ లైన్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ట్రాన్స్ఫార్మర్ల ఫెయిల్యూర్లను తగ్గించడానికి మెయింటెనెన్స్ చేపట్టాలని, అన్ని లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు పరీక్షించి ప్రమాదకర లొకేషనులను గుర్తించి సరి చేసే విధంగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు ఉద్యోగులు పనిచేసే సమయంలో అన్ని రకాల భద్రత పరికరాలు ఉపయోగిస్తూ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని రకాల అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చేపట్టాలి

– అర్హత కలిగిన ఉపాధ్యాయులని నియమించాలి – ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి – కాగజ్నగర్ మండల విద్యాధికారికి ఎస్ఎఫ్ఐ వినతిపత్రం అందజేత..

**కాగజ్ నగర్ టౌన్, 11 జూలై (ప్రజా జ్యోతి) :** కాగజునగర్ మండలం లో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని మండల విద్యాధికారికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు...ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయిక్రిష్ణ మాట్లాడుతూ. అనేక ప్రైవేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా ఫీజులు పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని, వెంటనే పెంచిన ఫీజులను తగ్గించాలని కోరారు. అరత లేని ఉపాధ్యాయులను నియమించి వారికి చాలీచాలని జీతాలు ఇస్తూ విద్యార్థులకు అన్యాయం చేసే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కనీస సౌకర్యాలు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా నడిచే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు అనేక ప్రభుత్వ పాఠశాలలో నీరు నిలిచి విద్యార్థులకు నడవడానికి కూడా కష్టంగా ఉందని, దీనివల్ల విద్యార్థులు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు... మండలంలో సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై దృష్టి సారించి, చర్యలు తీసుకోవాలని కోరారు... ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కొట్రంగి కార్తీక్ నాయకులు దేవి శ్రీ ప్రసాద్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**కాగజ్ నగర్ రూరల్ : జులై 11 (ప్రజాజ్యోతి) :** నిరుపేదల కొరకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం ఎన్జీవోస్ కాలనీ గ్రామపంచాయతీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణ దశలను రికార్డులలో నమోదు చేయాలని, తదనగుణంగా సంబంధిత లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం, ప్రధానమంత్రి శ్రీ నిధుల ద్వారా నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో నాణ్యమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగు నీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టించాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రకృతి సమతుల్యతను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఎమ్మెల్యే రామారావ్ పటేల్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 11 (ప్రజాజ్యోతి) :** వనమహోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం భైంసా గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డి.వై.ఎస్.ఓ శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రకృతి సమతుల్యతను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు వనరక్షణ అత్యంత అవసరమని, ఈ తరానికే కాకుండా భవిష్యత్ తరాలకూ హరితవాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరు మొక్కల సంరక్షణకు కృషి చేయాలనీ కోరారు.

అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వమే కాదు, ప్రజలందరి బాధ్యతని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుండే పర్యావరణంపై అవగాహన పెంపొందించాలని, మొక్కల ప్రాముఖ్యతను తెలియజేస్తూ పచ్చదనం, పర్యావరణం పై బాధ్యతను అలవర్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భైంసా మునిసిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, అధికారులు, సిబ్బంది, పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చదివించాలి

ఎం.ఈ.ఓ గంగాధర్



**దస్తురాబాద్ జులై 11(ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చదివించాలని, మంచి నడవడిక నేర్పించాలని తల్లిదండ్రులకుదస్తురా బాద్ మండల తహసిల్దార్ విశ్వంబర్,ఎంపీడీవో రమేష్ మండల విద్యా వనరుల అధికారి గంగాధర్ తెలిపారు . శుక్రవారం మండలంలోని రెవోజిపేట్ యుపిఎస్ పాఠశాలలో 7 వ తరగతి నుండి 8వ తరగతికి ఉన్నతీకరణ కార్యక్రమంలో వారు పాల్గొనీ తరగతి గది నీ ప్రారంభించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎంతోమంది మహనీయులు గా పేరు పొందాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులు అత్యుత్తమ ప్రతిభ కలిగి, పఠన బోధన పైన పట్టు కలిగి ఉన్నవారు ఉంటారని, ప్రైవేటు పాఠశాలల్లో పదవ ఇంటర్ డిగ్రీ పాసైన వారు బోధిస్తారని, రెండింటి వ్యత్యాసాన్ని ఆలోచించి విద్యార్థులను చదివిపించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. 130 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో గ్రామస్తులు ముగ్గురు విద్య వాలంటీర్లను నియమించుకో గొప్ప విషయమని అన్నారు. గ్రామంలోని మరి కొంతమంది పెద్ద మనుషులు పాఠశాలకు తమ వంతు సహాయంగా సహకారం అందిస్తామని తెలిపారు. విశ్రాంతి ఉపాధ్యాయుడు భూపతిరెడ్డి 15000 విలువగల స్కూల్ బెల్ట్ షూస్ టై లను అందిస్తున్నట్టు తెలిపారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాసిల్దార్ విశ్వంబర్, ఎంపీడీవోరమేష్,వెటర్నరీ డాక్టర్ సంధ్యారాణి, సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్, పంచాయతీ కార్యదర్శి గోవర్ధన్,దస్తూరాబాద్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట వేణు లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్,మున్యాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వామన్ రావు, పిఆర్టియు మండల అధ్యక్షుడు వెంకట నరసింహారావు, ఉపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి మంజుల, నాయకులు శరత్ రెడ్డి, వెంకటరమణ, గోవర్ధన్, మేర సత్తన్న, విజయ్,కొమురల్లి, దాసరి సత్తన్న,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మెంబర్స్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# రెండు సెల్ ఫోన్ అప్పగింత




**వాంకిడి, జులై 11 (ప్రజా జ్యోతి) :** వాంకిడి మండలం కన్నార్గంకు చెందిన ఆనంద రావు రియల్ మీ మొబైల్ మరియు చిన్ను రియల్ మీ మొబైల్ పోవడం వల్ల వాంకిడి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితు లా కి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా వాంకిడి ఎస్ ఐ ప్రశాంత్ మాట్లాడుతూ మొబైల్ పోయిన లేదా దొంగిలించబడిన ప్రతి ఒక్కరూ కూడా త్వరగా స్పందించి సిఇఐఆర్ పోర్టల్ నందు ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ ట్రేస్ అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది తెలియజేశారు. మరియు ఈ మొబైల్స్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీమ్ అభినందించినారు.

# కాగజునగర్ శిశు మందిర్ పాఠశాలలో పోలీస్ షీ టీమ్ అవగాహన కార్యక్రమం






**కాగజ్ నగర్ టౌన్, జూలై 11 (ప్రజా జ్యోతి):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్, ఏఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ పర్యవేక్షణలో కాగజ్నగర్ శిశుమందిర్ పాఠశాలలో ఈరోజు కాగజ్ నగర్ షీ టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జ్ ఎఎస్ఐ సునీత మాట్లాడుతూ విద్యార్థినులుకు ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, మహిళల అక్రమ రవాణా, బాల్యవివాహాలు, బాల కార్మికులు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్స్, మాదకద్రవ్యాల వంటి వాటిపై వివరించారు. మహిళలు విద్యార్థులు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సప్, ఇంస్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా మహిళలు విద్యార్థులు పిల్లలు వేధింపులకు గురి అయినట్లయితే, లేదా ఇతర ఎవరైనా వేధింపులకు గురి అయినట్లు తెలిస్తే, గమనిస్తే పోలీసులకు నేరుగా సంప్రదించాలని కాగజ్ నగర్ షి టీం నెంబర్ 8712670565 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ నాగబాబు, పాఠశాల సిబ్బంది, షీ టీం సభ్యులు బి.రమాదేవి, ఏ.స్వప్న, బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వరి నారుమడిలో తీసుకోవలసిన చర్యలపై అవగాహన

– మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ



**కాగజ్ నగర్ టౌన్, జూలై 11 (ప్రజాజ్యోతి) :** కాగజ్ నగర్ మండలంలోని ఆరెగూడ, మోసం గ్రామాలలో కాగజ్ నగర్ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ వరి నారుమల్లను పరిశీలించి రైతులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. వరి నారుమడికి ఒకటి నుంచి రెండు కిలోల డిఏపి అరకిలో పోటాష్ వేసుకోవాలని సూచించారు. వర్షాలు ఎక్కువ వచ్చినప్పుడు నీరు నిలువ ఉండి నారు నీటిలో మునిగి కుళ్ళిపోకుండా కాలువల ద్వారా తీసివేయాలని ముఖ్యంగా నారుమళ్ళలో ఐరన్ మరియు జింకు సూక్ష్మ పోషకాల లోపం ఎక్కువ ఉంటుందని, నివారణకు బాగా చివికిన పశువుల పేడను నారుమడి తయారు చేసుకున్నప్పుడు బురదలో వేసుకోవాలని లోపల లక్షణాలు కనిపించినప్పుడు సూక్ష్మ పోషకాల మిశ్రమం ఐదు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి వరి నారు పై పాటుగా పిచికారి చేసుకోవాలని నారు తీసి పొలంలో నాటడానికి వారం రోజుల ముందుగా ఎకరా 750 గ్రాముల కార్బోప్యూరోన్ గుళికలు పలుచగా నీరు ఉంచి చల్లుకోవాలని తద్వారా ప్రధాన పొలంలో కాండం తొలుచు పురుగు ఉధృతిని, తగ్గించుకోవచ్చునని పురుగుల మందుల పిచికారి రూపంలో రైతుకి పెట్టుబడి కూడా తగ్గుతుందని రైతులకు వివరించారు.

# నేడు ఖానాపూర్ సుర్జాపూర్ లలో విద్యుత్ అంతరాయం

– ఉదయం 9 గంటల నుంచి 2 గంటల వరకు

– విద్యుత్ అధికారి రాంసింగ్ వెల్లడి

**ఖానాపూర్ జులై 11 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ సుర్జాపూర్ గ్రామాలకు శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారి రామ్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు ప్రతినెల రెండవ శనివారం మరమ్మత్తుల దృశ్య విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. 33/11 ఎస్ఎస్ ఖానాపూర్, సుర్జాపూర్ సబ్ స్టేషన్ నెలవారి మరమ్మత్తుల కారణంగా ఫీడర్ పైన చెట్ల కొమ్మలను తొలగించుటకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది, ఖానాపూర్ సుర్జాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో వచ్చే గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులకు ఈ అసౌకర్యాన్ని చింతిస్తూ విద్యుత్ శాఖకు సహకరించలని ఎఈ ఏం రాంసింగ్ అన్నారు.

# నేడు బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాబ్ మేళా

– ఖానాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్

**ఖానాపూర్ జులై 11(ప్రజాజ్యోతి) :** నిరుద్యోగ యువతకు బాసటగా ప్రైవేట్ రంగంలోని పలు సెక్టార్లలో ఉద్యోగాల కోసం నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బొక్కా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఏఎంకె ఫంక్షన్ హాల్ లో జాబ్ మేళా జరగనుంది ఇందులో 60 కంపెనీలకు చెందిన పలు సంస్థలు పాల్గొంటారని దీన్ని నిరుద్యోగ యువతీ యువకులు స్వధ్వియోగం చేసుకొని ఉపాధి కల్పించుకోవాలని కోరారు పార్టీలకతీతంగా నిరుద్యోగులంతా మేళాలో పాల్గొని తమ అదృష్టాన్ని పరిష్కరించుకొని ఉద్యోగం పొందాలని కోరారు సుమారు 1000 ఉద్యోగాల వరకు ఎస్ఎస్సి నుంచి పీజీ పాలిటెక్నిక్ ఐటిఐ బీటెక్ వరకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు.

### స్కూల్ పిల్లల ప్రాణాలతో చెలగాటం

## ఆడుతున్న ప్రైవేట్ వాహనాల యజమాన్యాలు

– బస్సులు సీజ్ అయిన కూడా మారని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల తీరు

– మా పిల్లలకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యులు?



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 11:స్కూల్ పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ వాహన యాజమాన్యాలు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ లో ఓ ప్రవేట్ వాహనం టాటా మ్యాజిక్ లో స్కూల్ విద్యార్థులను స్కూలుకు తీసుకుపోయే క్రమంలో ప్రజలు ప్రయాణించే ఏ వాహనంలో అయినా పెట్రోల్,డీజిల్, గ్యాస్ లాంటి పేలుడు పదార్థాలు తరలించరాదని ప్రభుత్వం నిషేధించడం జరిగింది. అయితే ఓ ప్రవేటు స్కూల్ మ్యాజిక్ ఆటో పై గ్యాస్ సిలిండర్ తో పాటు విద్యార్థులను స్కూల్ కు తీసుకురావటం నేరం. ఇటువంటి ప్రవేటు స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి స్కూల్ పిల్లల ప్రాణాలతో చెలగాటం చాలా తప్పు,ఏదైనా జరగరాని సంఘటన జరిగిన తర్వాతనే అధికారులకు గుర్తుకొస్తుందా?మా పిల్లలకి ఏమైనా అయితే ఎవరూ బాధ్యులు అని ప్రశ్నిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు. ఇటీవల స్కూల్ బస్సులు సీజ్ అయినా కూడా వారి తీరు మారని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని,గ్యాస్ సిలిండర్ తీసుకెళు న్న ప్రవేట్ వాహన యజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

### విద్యార్థులకు నాణ్యమైన విద్యను

## అందించేందుకు కృషి చేస్తాం.. ఎమ్మెల్యే జిఎంఆర్









దేవరకద్ర జులై 11 ప్రజా జ్యోతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేయాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కోరారు. శుక్రవారం చిన్న చింతకుంట మండల పరిధిలోని పెద్ద వడ్డేమాన్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో 20 లక్షల నిధులతో చేపట్టిన పాఠశాల మౌలిక వసతులు, డ్యూయల్ డెస్క్ లు, సైన్సు, కంప్యూటర్ ల్యాబ్ లను ఎమ్మెల్యే ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం తమ బాధ్యతగా ప్రభుత్వం భావిస్తోందని, అందులో భాగంగా ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దుతోందని ఆయన తెలిపారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్య ఒకటే మార్గమన్నారు. విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాలలపై మొగ్గు చూపకుండా ప్రభుత్వ పాఠశాల వైపు ఎక్కువ శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అధ్యక్షులు అధికారులు అనధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో

## జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

– వీధులన్నీ అపరిశుభ్రతగా ఉంటే ఎలా అధికారుల తీరుపై కలెక్టర్ ఆగ్రహం







దేవరకద్ర జులై 11 ప్రజా జ్యోతి దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆకస్మికంగా సుడిగాలి పర్యటన నిర్వహించారు. మొదట జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. అక్కడ రోగులకుమెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ వైద్యాధికారిని ఆదేశించారు. వర్షాకాలం ఉన్నందుకు ముందు జాగ్రత్తగా ప్రజలకు ఎటువంటి వ్యాధులు రాకుండా ఉండేందుకు అన్ని విధాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. మున్సిపాలిటీ కేంద్రంలో డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్న ఆశ వర్కర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆశ వర్కర్లు సందర్భంగా అన్ని ఇల్లు తిరుగుతున్నారా లేదా అని ఆశా వర్కర్లను కలెక్టర్ అడిగారు. ప్రతి ఇల్లుతిరుగుతూ ఇంటి ముందర పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి యజమానులకు చెప్పడం జరుగుతుందని ఆశా వర్కర్లు కలెక్టర్ కు తెలిపారు. తదుపరి ఇండ్ల పాటు కు సంబంధించి అక్కడ ఆ స్థలంలో అపరిశుభ్రతగా ఉంటే ఆ ప్లాట్ యజమానికి నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే ఎస్సీ వాడలో ఇంటింటికి కలెక్టర్ తిరిగారు. ఇళ్ళ ముందర మొత్తం డ్రైనేజీ కాలంలో మురికి నీరు చేరడం వల్ల తదితర వ్యాధులు రావా అని ఇలా ఉంటే ఎలాగా అని అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవరకద్ర మున్సిపాలిటీ లో ఉన్న అపరిశుభ్రతను 12 రోజుల లోపల శుభ్రం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఒక్క డెంగ్యూ కేసు కూడా నమోదు కాకూడదని ఒకవేళ అయినట్లు తెలిస్తే అధికారులపై వేటు పడడం ఖాయమని కలెక్టర్ తెలిపారు. ఇంటి యజమానులు కూడా వారి వారి ఇళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారుల కూడా పూర్తిగా సహకరించాలని కలెక్టర్ కోరారు. తదుపరి మీనుగొనిపల్లె గ్రామాన్ని కలెక్టర్ సందర్శించారు అక్కడ విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంటనే కొత్త భవనం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కళాశాల కోసము స్థలాన్ని కూడా కలెక్టర్ పరిశీలించడం జరిగింది. అనంతరం మండల పరిధిలోని డోకూరు గ్రామ శివారులో ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలను కూడా జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ విద్యార్థులకు ఏమైనా వసతులు లేకుంటే వెంటనే అధికారులకు తెలుపాలని కలెక్టర్ పాఠశాల ప్రిన్సిపల్ కోరారు. మొత్తం మీద దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన చేయడం వల్ల అధికారులు పరుగులు పెట్టారు. జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, తాసిల్దార్ కృష్ణయ్య ఎంపీడీవో శ్రీనివాసరావు కార్య నిర్వహణ అధికారి సీత నాయక్ వైద్యాధికారి శరత్ చంద్ర ఆర్ఐ శరత్ నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ

– ప్రతి కుటుంబాన్నికి సంక్షేమం ప్రతి ఇంటికి ఆరోగ్యం

– జండా ఊపి ర్యాలీనీ ప్రారంభించిన జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ కే, సిద్దప్ప






గద్వాల (ప్రజా జ్యోతి) జులై 11:గద్వాల జిల్లా కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జెండా ఊపి ర్యాలీ నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.కె సిద్ధప్ప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఎం హె చ్ ఎన్ ప్రోగ్రామ ఆఫీసర్ డాక్టర్ ప్రసూన రాణి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ర్యాలీని నిర్వహించడం జరిగింది,డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్.కె సిద్ధప్ప మాట్లాడుతూ,1987 జూలై 11న,ప్రపంచ జనాభా 5 బిలియన్లకు చేరడం గుర్తుగా యూ ఎన్ డి పి యునైటెడ్ నేషన్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాము దినోత్సవాన్ని ప్రతీ ఏటా జరపాలని నిర్ణయించిందని 1989లో న అధికారికంగా ప్రపంచ జనాభా దినోత్సవంగా ప్రకటించారని తెలిపారు.ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యం ఏమనగా అతిగా పెరుగుతున్న జనాభా వనరుల కొరత పర్యావరణ సమస్యలు సామాజిక సవాళ్లపై ప్రజల్లో అవగాహన కలిగించడం.ప్రధాన అంశాలు ప్రతి ఏడూ ఒక ప్రత్యేక థీమ్ ప్రకటిస్తారు. 2025లో ఈ అంశాల మీద ప్రధానంగా దృష్టి ఉంటుంది,యువత సాధికారతసురక్షిత ప్రసవం, తల్లి-శిశు ఆరోగ్యంకుటుంబ నియంత్రణ పద్ధతులు అందుబాటులో ఉండేలా చూడటంజనభా వనరుల సమతుల్యంలింగ సమానత్వం భారతదేశంలో ప్రాధాన్యత భారత్ ఇప్పటికే ప్రపంచంలో అతిపెద్ద జనాభా కలిగిన దేశంగా నిలిచింది.2023లోనే చైనా వెనుకేసింది.ప్రతి 1సెకనుకి సుమారు 4 మంది పుట్టుతున్నారు సగటు లెక్కసుమారు 65% మంది యువత అంటే డెమొగ్రాఫిక్ డివిడెండ్ చాలా గొప్ప అవకాశమని చెబుతారు కానీ ఉద్యోగాలు,ఆరోగ్యం, విద్య లాంటి అంశాల్లో సరిపడా వనరులు అందకపోతే ఇది భారంగా మారుతుంది.2025కు ప్రక్షిప్త గణాంకాలు ప్రపంచ జనాభా సుమారు 8.2 బిలియన్ భారత జనాభా సుమారు 1.44 బిలియన్.సమగ్రత గ్రామీణ ప్రాంతాల్లో జనాభా స్థిరమవుతున్నా, పట్టణ ప్రాంతాలవైపు భారీ వలసలు జరుగుతాయి.యువత,వృద్ధుల సంఖ్య ఏకకాలంలో పెరుగుతుంది.దీన్ని ఆగేయింగ్ పాపులేషన్ అంటారు.ప్రజలకు కావలసిన అవగాహన అంశాలు కుటుంబ నియంత్రణ పద్ధతులు సురక్షితమైన బర్త్ కంట్రోల్,కౌన్సిలింగ్, అవగాహన శిబిరాలుసురక్షిత ప్రసవం మాతా శిశు ఆరోగ్య కేంద్రాలు, ప్రసూతి సేవలు కనీస వనరులు తాగునీరు, ఆహారం,విద్య, ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేలా చేయాలి.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డాక్టర్ సంధ్య కిరణ్ మై,డాక్టర్ రిజ్వానా,డాక్టర్ జి,రాజు, డాక్టర్ తన్వీర్,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోట్ల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించిన సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి

– మద్దూరు మండలం అన్నిరంగల్లో అభివృద్ధి చెందుతుంది: పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు

– నాగిరెడ్డిపల్లి నుండి సిద్దేశ్వర దేవాలయం వరకు రూ.3.51 లక్షలు – పెదిరిపాడ్ నుండి దేశాయిపల్లి వరకు రూ.2.30 లక్షలు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జులై11: ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల బీటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి మరియు (కాడ) ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి.శుక్రవారం రోజు నాగిరెడ్డిపల్లి నుండి సిద్దేశ్వర దేవాలయం వరకు రూ.3.51 లక్షలు,గ్రామంలో సిసి రోడ్డు కు రూ. 34 లక్షలు, పెదిరిపాడు నుండి దేశయిపల్లి వరకు బీటీ రోడ్డు రూ.2.30 లక్షలు మరియు వివిధ గ్రామాలలో కోట్ల రూపాయలతో డబుల్ బీటీహా రోడ్లుగా మారనున్నాయి.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలోని ప్రతి రోడ్డు కొత్తగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ నియోజకవర్గం మరో నియోజకవర్గానికి ఆదర్శవంతంగా అభివృద్ధిలో ముందు ఉంచే విధంగా మారబోతుందని తెలిపారు.పెదిరిపాడు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమంలో నారాయణపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాడ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు, కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బీములు, గ్రంథాలయ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మద్దూర్ మండల ఉపాధ్యక్షులు సి.చంద్రప్ప, రమేష్ రెడ్డి, పెదిరిపాడు వెంకట్రాములు, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ వంచర్ల రత్నమ్మ బాలయ్య, నిడ్జింత తిరుపతిరెడ్డి, వీరారెడ్డి, హన్మీరెడ్డి, నాయకులు అవినాష్ కుమార్, మహిపాల్ రెడ్డి, మల్లికార్జున్, రహీం, హనుమంతు గౌడ్, తలారి అశోక్, ప్రభుదాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





### స్పటిక లింగం ఆకారంలో టమాట..



దేవరకద్ర జులై 11 ప్రజా జ్యోతి దేవరకద్ర మండల కేంద్రంలో ఒక కూర గాయల దుకాణంలో శుక్రవారం ఒక టమాట స్పటిక లింగం ఆకారంలో కనిపించింది. టమాట ఆకారం అంతా స్పటిక లింగం ఆకారంలో ఉన్నది. ఆ టమాటాను ఇంటి యజమానులు దాన్ని చూసి అవక్కయ్యారు. స్పటిక లింగం ఆకారంలో ఉన్న టమాటాను ఇంటి పక్కన ఉన్న వారికి చూపించారు. ఇది స్పటిక లింగం కాదు అని కేవలం టమాట ఆ రూపంలో వచ్చిందని ఇంటి యజమానులు తెలిపారు.

#### తెలంగాణ ఓపెన్ టెన్త్, ఇంటర్

### కోర్సులకు ప్రవేశాల కొరకు దరఖాస్తులకు ఆహ్వానం



గద్వాల జూలై11(ప్రజా జ్యోతి ప్రతినిధి): తెలంగాణ ఓపెన్ స్కూల్ టెన్త్,ఇంటర్ కోర్సులకు ప్రవేశాల కోసం ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బియం.సంతోష్ తెలిపారు.శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నందు తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్,కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్ రెగ్యులర్ విద్యాసంస్థల ద్వారా పొందే సర్టిఫికేట్‌కు సమానమని,దీనివల్ల ఉన్నత విద్య,ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలు,పదోన్నతులు తదితర అవకాశాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ఈ ప్రవేశాల ద్వారా ముఖ్యంగా ఉద్యోగం చేస్తున్న యువత, వివాహిత మహిళలు, విద్యాభ్యాసం మధ్యలో ఆగిపోయినవారు, గృహిణులు, వయోజనులు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారు తమ విద్యను కొనసాగించేందుకు ఒక చక్కటి అవకాశం లభిస్తుందని తెలిపారు.పదవ తరగతి కోసం కనీసం14 సంవత్సరాలు,ఇంటర్ కోసం16 సంవత్సరాల పైబడిన వారు అర్హులని తెలిపారు.ఇంటర్ కోర్సు చదవాలనుకునే వారు టెన్త్ పాస్ అయిన ధృవీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలని అన్నారు.ఓపెన్ స్కూల్ ద్వారా ఎలాంటి వయస్సు పరిమితి లేకుండా,తక్కువ ఖర్చుతో,ఉచిత పాఠ్యపుస్తకాలతో,క్రెడిట్ బదిలీ, పునఃప్రవేశం,సంవత్సరానికి రెండు పరీక్షల అవకాశాలతో అవకాశం లభిస్తుందని తెలిపారు.పదో తరగతికి రూ.1150లు ఇంటర్మీడియట్‌కు రూ.1500లు ఫీజు ఉంటుందని తెలిపారు.అభ్యర్థులు తమ పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు,ఆధార్ కార్డ్,జనన ధృవీకరణ పత్రం,విద్యార్హత పత్రాలు ఉండాలని సూచించారు.దరఖాస్తు ప్రక్రియకు సంబంధించి,పూర్తి వివరాలు సమీప ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల వద్ద లేదా జిల్లా విద్యాధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.జిల్లాలో ఎక్కువమంది ప్రయోజనం పొందే విధంగా కృషిచేయాలని అధికారులను సూచించారు. ఆసక్తి గల వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజ్,జిల్లా సంక్షేమ అధికారి సునంద,జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక,తదితరులు, పాల్గొన్నారు.

#### పాఠశాల అభివృద్ధి కోసం

### తన వంతు సహకారం అందిస్తా..







దేవరకద్ర జులై 11 ప్రజా జ్యోతి పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ అందిస్తానని ప్రముఖ సామాజిక యువ నాయకుడు చక్కరి రామాంజనేయులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకటయ్య పల్లె గ్రామంలో తన జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ప్రజలు కూడా తమ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పాఠశాల అభివృద్ధి కోసం తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి





## అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

**ఆత్మకూరు, జులై 11 (ప్రజాజ్యోతి) :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై సంబంధిత శాఖల అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణ నందు వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఏ గ్రామంలోనైతే ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేస్తే ఆ గ్రామాలకు అదనంగా ఇండ్లను మంజూరు చేస్తానని అన్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఎంత తొందరగా పూర్తి చేసుకుంటే ప్రతి సోమవారం మీ ఖాతాలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ అవుతాయన్నారు. ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా చూడాలని, ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి పేద వారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీతంపేటలో బీఆర్ఎస్ నేతల సమావేశం



**హసన్ పర్తి, జూలై-11(ప్రజాజ్యోతి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం హసన్ పర్తి మండలం సీతంపేట గ్రామంలో సమావేశమయ్యారు. ఈ సమావేశాన్ని గ్రామ పార్టీ అధ్యక్షుడు సమ్మయ్య నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షుడు డా. బండి రజినీ కుమార్, హసన్ పర్తి మండల స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ కందుకూరి చంద్రమోహన్, కుమార్ యాదవ్ హాజరయ్యారు. సమావేశంలో ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ బలోపేతానికి సంబంధించిన అంశాలు, అధికార పార్టీ విస్మరించిన హామీలపై నేతలు చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ నాయకుల అధ్యక్షుడు రవీందర్, జిల్లా పార్టీ కీలక నేతలు కుమారస్వామి, వెంకటేష్, సీతంపేట స్థానిక సంస్థల ఇంచార్జ్ డా. జెట్టి రాజేందర్, మాజీ సర్పంచ్ శరత్ కుమార్, మాజీ ఎంపీటీసీ రజిత (చేరాలు), మాజీ గ్రామ అధ్యక్షులు హేమంత్, రాజిరెడ్డి, రవి, సోషల్ మీడియా కన్వీనర్ అశోక్, సీనియర్ నాయకులు నారాయణ, సాగర్, రాజేష్, రవి, రాజయ్య, శ్యామ్, కిశోర్, బాబురావు, లక్ష్మయ్య, వీరస్వామి, రాజేందర్, శరబయ్య, యూత్ నాయకులు అనిల్, అర్జున్, చిరంజీవి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు





**భీమదేవరపల్లి ,జూలై 11 (ప్రజా జ్యోతి) :** నిరంతర ప్రజాసేవకుడు బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను మండలంలో ఘనంగా బిజెపి నాయకులు నిర్వహించారు. శుక్రవారం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రం ముల్కనూర్ లో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ముల్కనూర్ సుధాకర్ మెమోరియల్ హాస్పటల్ లో పేషంట్ లకు డాక్టర్ సుధాకర్ తో పండ్లను పంచారు. అదేవిధంగా ప్రభుత్వ స్కూలు చిన్నారులకు కూడా పండ్లను పంచడం జరిగింది. అధ్యక్షులు శ్రీ రామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో నిరంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజలకోసం పని చేసే బిడ్డా ప్రజలకోసం కొట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పోరాటం చేస్తూనే జన్మదినం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కానుకగా కేంద్రమంత్రి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 10.వ.తరగతి విద్యార్థిని విద్యార్థులకు అందించే సైకిళ్లను భీమదేవరపల్లి మండలంలోని .హైస్కూళ్లలో మండల విద్యాశాఖ అధికారి ద్వారా పంపించిన జాబితా ఆధారంగా ఆయా హై స్కూల్సలలోని టెన్త్ విద్యార్థులందరికీ సైకిళ్లను నెలలోపుగా ఆయా పాఠశాలలోనే ఎంఈఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి అందించనున్నామని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 1-6 తరగతి పిల్లలకు మోడీ కిట్టు సైతం త్వరలో కేంద్రం మంత్రిఅందించనున్నారని తెలియజేశారు. అభివృద్దే లక్ష్యంగా అన్ని వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు పరితపించే గొప్ప నాయకుడు బండి సంజయ్ ఆయన జన్మదినమే సామాజిక కార్యక్రమాలకు పెద్దపీట అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, దుర్గా సింగ్ జిల్లా నాయకులు ఊస కోయిల కిషన్, దొంగల వేణు, పోడేటి బిక్షపతి, మండల నాయకులు ములుగు సంపత్, దొంగల రాణా ప్రతాప్, బండారి కరుణాకర్, రఘు నాయకుల ప్రదీప్ రెడ్డి,కంకల సదానందం, బొజ్జపురి పృథ్వీరాజ్,లక్కిరెడ్డి మల్లారెడ్డి, మహిళా నాయకురాలు అంబీర్ కవిత, చరిష్మా, మరియు అలుగు భాస్కర్, కాలేరు వికాస్, ముండేడ్ల విజయ్, గుములాపురం మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

**- స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లుతో సంబరాలు**

**- ముల్కనూరులో నూతన సిసి రోడ్ల పనుల ప్రారంభం**





**భీమదేవరపల్లి, జూలై 11 (ప్రజా జ్యోతి) :** బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తో మండల కాంగ్రెస్ నాయకులు సీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం మండలంలోని ముల్కనూర్ లో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పంచాయతీరాజ్ చట్టం-2018కి సవరణలు చేయాలని, బీసీ రిజర్వేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో, త్వరలోనే ఆర్డినెన్స్ జారీ చేయాలని నిర్ణయం చేశారన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం నూతన సిసి రోడ్ల పనుల ప్రారంభం చేశారు.ముల్కనూర్ గ్రామంలోనీ 3వ వార్డులో చిదురాల ప్రభాకర్ ఇంటి దగ్గర నుండి బొల్లంపల్లి శ్రీనివాస్ ఇంటి వరకు, నోముల రమేష్ ఇంటి దగ్గర నుండి గుడికందుల వెంకట్రాజం ఇంటి వరకు సిసి రోడ్ల పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బల్దియా ప్రధాన కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కమీషనర్

**- విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన మలేరియా ఉద్యోగి నెల జీతం నిలుపుదలకు ఆదేశించిన కమిషనర్**



**వరంగల్ సిటీ, జులై11(ప్రజాజ్యోతి) :** కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ, ఉద్యోగులు పనిచేసే వాతవరణాన్ని కల్పించాలని వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పాత భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్, మొదటి, 2వ అంతస్తులలోని అన్ని విభాగాలను కమీషనర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డ్ ల గది, కంట్రోల్ రూమ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, మలేరియా, అకౌంట్, కంప్యూటర్, ఎస్టాబ్లిష్మెంట్ విభాగాలను పరిశీలించి ఆయా విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది జాబ్ చార్ట్, ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఆయా అంతస్తులోని పలు విభాగాలలో మరమ్మతులు నిర్వహించుటకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని అదనపు కమిషనర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా మలేరియా విభాగంలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మలేరియా విభాగం ఉద్యోగిని గమనించిన కమిషనర్ వెంటనే అతని ఈ నెల జీతం మంజూరు చేయకూడదని (నిలుపుదల) అదనపు కమిషనర్ ను ఆదేశించారు. కమిషనర్ వెంట బల్దియా అదనపు కమీషనర్ జోనా, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజిరెడ్డి, ఎంహెచ్ఓ రాజేష్, పర్యవేక్షకులు ఆనంద్, రామకృష్ణ, దేవేందర్, ఐటి మేనేజర్ రమేష్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు సీసీ కెమెరాల బహుకరణ



**తొర్రూరు, జులై 11 (ప్రజా జ్యోతి) :** ఊరి బడికి ఉపకారం అందించి స్థానికుడు ప్రభుత్వ పాఠశాలపై ప్రేమను చాటుకున్నారు. మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన దీకొండ శ్రీనివాస్ (శ్రీ లక్ష్మీ టెంట్ హౌస్) స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు రూ. 20 వేల విలువచేసే సీసీ కెమెరాలను కొనుగోలు చేసి పాఠశాలకు అందించారు. శుక్రవారం ఎం ఈ ఓ మహంకాళి బుచ్చయ్య, పాఠశాల హెచ్ఎం శ్రీనుబాబు కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవడం స్థానికుల బాధ్యత అని, పాఠశాలకు ఆగంతకులు ఎవరు వచ్చినా, పాఠశాలకు ఎలాంటి నష్టం జరిగినా తెలుసుకునేందుకు సీసీ కెమెరాలు దోహదపడతాయన్నారు. దానిలో భాగంగా పాఠశాలకు సీసీ కెమెరాలు అవసరమని భావించి దీకొండ శ్రీను సౌకర్యాన్ని పాఠశాలకు సమకూర్చారని తెలిపారు. పాఠశాలకు సీసీ కెమెరాలు అందించి శ్రీను పాఠశాలపై ప్రేమను చాటుకున్నారని, దాతలు ఇదే విధంగా స్పందిస్తే ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఉమాదేవి, గ్రామ పెద్దలు అనపురం వెంకన్న గౌడ్, దొడ్డ శ్రీనివాస్, కొమ్ము ప్రభాకర్, ఎద్దు మల్లేష్, దీకొండ ఎల్లాగౌడ్, పల్లె మహేష్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి ఎస్ఎఫ్ఐ

**- ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్**





**ఎల్కతుర్తి జులై 11 (ప్రజాజ్యోతి) :** ఎస్ఎఫ్ఐ ఎల్కతుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్కతుర్తి లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను సందర్శించడం జరిగింది ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ.స్కూల్ బిల్డింగ్ లో నాలుగు రూములు కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయి విద్యార్థులకు రూములు లేక ఇబ్బందులకు గురవుతున్నారు స్థానిక ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి నూతన బిల్డింగ్ నిర్మించాలి అన్నారు అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి అన్నారు విద్యార్థులు మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు బొక్కల పాటి సాల్మన్ రాజ్. మండల కార్యదర్శి అజయ్.

# బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు విజయమే లక్ష్యంగా పనిచేయాలి

**- మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి**



**రాయపర్తి జులై 11 ప్రజా జ్యోతి :** గన్నారం గ్రామంలోని పార్టీ కార్యకర్తలు నాయకులు టిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎంపీపీ అనిమి రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గన్నరం గ్రామంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు. ఈ సన్నాహక సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షులు ఊళ్లేంగల సుధాకర్, మాజీ సర్పంచ్ కుక్కల భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు ఇచ్చిన రాయపర్తి బీ ఆర్ ఎస్ మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్దర్శి పూస మధు, మండల పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్ స్థానిక నాయకులు అయిన పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి - ఏపీఎం కిషన్



**సంగెం, జులై 11 (ప్రజాజ్యోతి) :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఏపీఎం కిషన్ తెలిపారు. సంగెం మండలంలోని కృష్ణా నగర్, గవిచర్లలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళాజాత నిర్వహించారు. వడ్డీ లేని రుణాలు, పాల డెయిరీ నిర్వహణ, సోలార్ ప్లాంటుల నిర్వహణ, మహిళ శక్తి క్యాంటీన్లు ఏర్పాటు, కుటీర పరిశ్రమలు ఏర్పాటు, ప్రమాద బీమా వంటి అంశాలపై కళాకారులు పాడిన పాటలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏపీఎం కిషన్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధునాతన కుట్టు మిషన్లు అందజేయగ, మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. రాష్ట ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాలు రాణిస్తున్న మహిళా సంఘాల సభ్యులను సన్మానించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు రవి యాదవ్, అనిల్, టిఎస్ఎస్ టీమ్ లీడర్ జూపాక శివ, రామంచ భరత్, అంకం రామనాథం, మరముల్ల ఆనందం, హింగే అరవింద్ కుమార్, ఏలబోయిన రాజు, ఇల్లందుల సతీష్, శాలిని, అనిత, హరిత, శ్రీలత, విజయ, ఝాన్సీ, సమ్మన్న, రామకృష్ణ, సీసీలు, విఓలు, వీవోఏలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పునః ప్రారంభించిన జగన్నాథ పల్లి పాఠశాల ఎంపీడీవో కిషన్





**రాయపర్తి జూలై 11 ప్రజా జ్యోతి :** క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి గతంలో విద్యార్థులు లేక మూతపడిన జగన్నాథ పెల్లి పాఠశాలను తిరిగి శుక్రవారం ప్రారంభించడం జరిగింది అని అని రాయపర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.కిషన్ తెలిపారు. శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి సుమారు25 మంది విద్యార్థినీ విద్యార్థులతో పునహ ప్రారంభించడం జరిగింది అన్నారు. శుక్రవారం ఎం.ఈ.వో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు అజ్మీర ఉమాదేవి లక్ష్మీదేవి ఉదయం 9 గంటలకు పాఠశాల గంట మోగించడం జరిగింది, హెచ్ఎం తోడ్పాటు, తల్లిదండ్రుల సహకారంతో ముఖ్యంగా జగనాథపల్లి గ్రామ పెద్దలు సహాయ సహకారాలతో జగన్నాథపల్లి ఎమ్మార్పీఎస్ పాఠశాల పున :ప్రారంభించడం జరిగింది అని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నంగు నూరి అశోక్, ఎంఈఓ శ్రీనివాస్, హెచ్ఎం అజ్మీర ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# అబ్బాయిపాలెంలో వాడి వేడిగా సాగిన గ్రామసభ



**మరిపెడ, జులై 11 (ప్రజాజ్యోతి) :** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో శుక్రవారం వాడి వేడిగా సాగిన గ్రామసభ జరిగింది. అబ్బాయిపాలెం హైవే రోడ్డు పక్కన ఉన్న405,406, సర్వే నెంబర్లు గల 4 ఎకరాల భూమిని లేఔట్ పర్మిషన్ కు గ్రామసభ తిరస్కరణ చేసింది. శుక్రవారం అబ్బాయి పాలెం గ్రామపంచాయతీ పరిధిలో 405,406, సర్వే నెంబర్లు 9 ఎకరాల వ్యవసాయ భూమిపై,ఎంపీఓ సొమ్లా నాయక్ ఆధ్వర్యంలో విచారణ చేశారు.ఇట్టి భూమిలో నాలుగు ఎకరాల భూమిని కొందరు వ్యక్తులు లేఔట్ పర్మిషన్ కు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారాని.దీనిపై గ్రామ కార్యదర్శి బహిరంగ ప్రకటన చేసి గ్రామసభ నిర్వహించారు.దీనిపైన అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలో వ్యక్తపరచాలని కార్యదర్శి నోటీసు ద్వారా గ్రామ ప్రజలకుతెలియజేయగా..గ్రామసభ హాజరైన ప్రజలు అధికారుల ముందు అభ్యంతరం తెలిపారు.అట్టి భూమి వారికి ఎలా వచ్చిందో ఆధారాలు లేకుండా లేఔట్ పర్మిషన్ కోరితే మీరు ఎలా ఇస్తారని అధికారులను గ్రామ ప్రజలు నిలదీశారు.గ్రామ ప్రజలతో సంబంధం లేకుండానే అధికారులను ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి కి ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది.కాగా ఇదే భూమిపై కొందరు వ్యక్తులు కోర్టులో కేసు వేయగా విచారణలో ఉన్నట్లు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి- డాక్టర్ నాగరాణి



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (జులై 11) :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక వైద్యాధికారిని నాగరాణి అన్నారు. శుక్రవారం మండలంలోని కొరికిశాల గ్రామంలో, కస్తూర్బా పాఠశాలలో, మోడల్ స్కూల్లో ప్రాథమిక వైద్యాధికారిణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో 56 మందికి, మోడల్ స్కూల్లో 105, కస్తూర్బా పాఠశాలలో 94 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. విద్యార్థులు ప్రతిరోజు స్నానం చేసి,ఉతికిన బట్టలు వేసుకోవాలన్నారు.అనంతరం రెండు హాస్టల్లో భోజనశాలలను తనిఖీ చేసి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాకేష్, కస్తూర్బా ప్రిన్సిపల్ శైలజ, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఏఎన్ఎం శ్రీలత, నాగరాణి, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మరిపెడ పీహెచ్సీని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**మరిపెడ, జూలై 11 (ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.ఆసుపత్రిలోని పేషెంట్ గదులు,మెడిసిన్ డిస్పెన్సరీ, ల్యాబ్,రిజిస్టర్లు, అటెండెన్స్ రిజిస్టర్ లు పరిశీలించారు.ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి సిగ్నల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకుఅవగాహన కల్పించాలని సూచించారు.

## బాలు లవ్స్ మాయ ట్రైలర్ లాంచ్

బాలు లవ్స్ మాయ అనే నూతన చిత్రం ట్రైలర్ లాంచ్ ఫిల్మ్ నగర్ లోని ఫిల్మ్ ఛాంబర్ లో నేడు వైభవంగా జరిగింది.. ఈ కార్యక్రమానికి బాలు





లవ్స్ మాయ డైరెక్టర్ సాయి కుమార్ తో మూవీ టీం సందడి చేసింది.. చీఫ్ గెస్ట్ లు గా చిత్రంజన్ డైరెక్టర్, కార్పొరేటర్ సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ, డైరెక్టర్ ఉప్పు రమేష్,జబర్దస్త్ ఫణి, బలగం సంజయ్, తదితరులు పాల్గొన్నారు.చీఫ్ గెస్ట్ గా వచ్చిన వారంతా కూడా ఈ సినిమా ట్రైలర్ బాగుందని సినిమా మంచి సక్సెస్ అవుతుందన్న ఆశ భావం వ్యక్తం చేసారు.ఇక మూవీ టీం హీరో దిశాంత్ హరోన్, ప్రొడ్యూసర్ ప్రియంవద, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ బాబు రావు, అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోతి ఇట్టే, మ్యూజిక్ డైరెక్టర్ యేశారాన్, లిరిసిస్ట్ జ్యోతిబాబు డీ ఐ రామోజు మణికంఠ చారి, తదితరులు పాల్గొన్నారు.

## అబ్బాయిపాలెంలో వాడి వేడిగా సాగిన గ్రామసభ

మరిపెడ,జులై11(ప్రజాజ్యోతి)
మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో శుక్రవారం వాడి వేడిగా సాగిన గ్రామసభ జరిగింది. అబ్బాయిపాలెం హైవే రోడ్డు పక్కన ఉన్న405,406, సర్వే నెంబర్లు గల 4 ఎకరాల భూమిని లేఔట్ పర్మిషన్ కు గ్రామసభ తిరస్కరణ చేసింది. శుక్రవారం అబ్బాయి పాలెం గ్రామపంచాయతీ పరిధిలో 405,406, సర్వే నెంబర్లు 9 ఎకరాల వ్యవసాయ భూమిపై,ఎంపీఓ సొమ్లా నాయక్ ఆధ్వర్యంలో విచారణ చేశారు.ఇట్టి భూమిలో నాలుగు ఎకరాల భూమిని కొందరు వ్యక్తులు లేఔట్ పర్మిషన్ కు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారాని.దీనిపై గ్రామ కార్యదర్శి బహిరంగ ప్రకటన చేసి గ్రామసభ నిర్వహించారు.దీనిపైన అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలో వ్యక్తపరచాలని కార్యదర్శి నోటీసు ద్వారా గ్రామ ప్రజలకుతెలియజేయగా..గ్రామసభ హాజరైన ప్రజలు అధికారుల ముందు అభ్యంతరం తెలిపారు.అట్టి భూమి వారికి ఎలా వచ్చిందో ఆధారాలు లేకుండా లేఔట్ పర్మిషన్ కోరితే మీరు ఎలా ఇస్తారని అధికారులను గ్రామ ప్రజలు నిలదీశారు.గ్రామ ప్రజలతో సంబంధం లేకుండానే అధికారులను ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి కి ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది.కాగా ఇదే భూమిపై కొందరు వ్యక్తులు కోర్టులో కేసు వేయగా విచారణలో ఉన్నట్లు తెలిపారు.

## భక్తి శ్రద్ధతో అమ్మవారికి పూజలు..

దేవరకద్ర జులై 11 ప్రజా జ్యోతి
దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి మహిళలు భక్తి శ్రద్ధతో పూజా కార్యక్రమంలో నిర్వహించారు. ఆలయ అర్చకులు హరి శంకర శర్మ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో మహిళలు కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాన్ని ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే మడుగు..ముందుకు పడని అడుగు..

**భీమ్ గల్ పట్టణం లో అధ్వాన్నంగా అంతర్గత రోడ్లు.**

భీమ్ గల్ జూలై 11 ప్రజాజ్యోతి
భీమ్ గల్ పట్టణం లోని అంతర్గత రోడ్లన్నీ అధ్వాన్నంగా మారాయి.వర్షం పడితే చాలు రోడ్లు మడుగుల్లా నిండి అడుగు వేయలేని పరిస్థితి





ఏర్పడింది.రోడ్లు మురికి నీటితో నిండి దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. పట్టణం లోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వెనుక రాజారాం నగర్ నుండి కుప్కల్ వెళ్ళే రోడ్డు వరకు, పూర్తిగా రోడ్డు వర్షం నీటితో నిండి అస్తవ్యస్థంగా మారింది.అయ్యాప్పనగర్, ఆదర్శ్ నగర్, ఏర్రోడి గల్లి బెజ్జోర బైపాస్,లలో కూడా రోడ్లన్నీ వర్షపు నీటితో నిండి మడుగులని తలపిస్తున్నాయి.దీంతో ఈగలు,దోమలు,వృద్ధిచెంది వ్యాధుల వచ్చే ప్రమాదం ఉందని కాలనీల్లో వాసులు ఆందోళన చెందుతున్నారు.అధికారులు స్పందించి రోడ్లు మరమ్మతులు చేయించి రోడ్లపై నీరు నిల్వ ఉండ కుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# మౌనం నుండి మహోగ్ర స్వరం వరకు మోదీ పాలనలో భారత విదేశాంగ వికాసం

**- దౌత్యంలో ధీరత.. అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు అగ్రస్థానం**

రాయపోల్, జూలై 11, ప్రజాజ్యోతి:
రాయపోల్ జూలై 11 ప్రజా జ్యోతి ప్రాచీన భారతదేశం ఒకప్పుడు ప్రపంచానికి జ్ఞానబోధన చేసిన, సంస్కృతి, ధర్మం, సమతా విలువలు బోధించిన ఒక గొప్ప సమాజం. మన పురాణాల్లో, భగవద్గీతలో, ఉపనిషత్తులలో వసుధైక కుటుంబకం అనే భావన మనకి కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తుంది. అదే భారత ఆత్మ. కాని కాలగమనంలో, మనం ఆ స్థానాన్ని కోల్పోయాం. స్వతంత్ర భారతానికి ప్రాముఖ్యత ఉన్నా, అంతర్జాతీయ వేదికలపై మన స్వరం నిర్ధారితంగా వినిపించలేదు. మౌనంగా, స్వీయతలో మునిగిపోయిన విదేశాంగ విధానంతో మనం ప్రపంచ పోటీ పటములో వెనుకబడ్డాము. కానీ 2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రి పదవిలోకి వచ్చిన తర్వాత, దేశ విదేశాంగ విధానాన్ని శత్రుఘ్నుడి గదా లాంటి ఓ దృఢమైన ఆయుధంగా మార్చారు. ఇది ఒక దౌత్య మార్పు కాదు, ఇది దేశ గౌరవాన్ని తిరిగి స్థాపించిన సంస్కృతిక పునరుజ్జీవన గాథ. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన నాటి నుంచి ఆయన యొక్క ఆంతరంగిక దృక్పథం 'భారతం ఒక విశ్వశక్తిగా ఎదగాలి' అన్నదే. ఆయన దేశ పాలనను వ్యూహాత్మక సమగ్ర దౌత్య వ్యూహం గా మలిచారు. గత పాలకులచే నిర్లక్ష్యంగా చూడబడిన విదేశీ పర్యటనలు మోదీ పాలనలో ఒక కీలక విధానంగా మారాయి. ఆయన స్వయంగా దాదాపు 75 దేశాలను సందర్శించి, వ్యక్తిగత స్నేహ బంధాలు, వ్యాపార ఒప్పందాలు, భద్రతా సహకారాలు కల్పించే మార్గాన్ని రూపొందించారు. ఇది మామూలు మార్పు కాదు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ఆదేశ అధ్యక్షుడు ఆంథోనీ అల్బనీస్, మోదీ గారిని "ది బాస్" అని అభివర్ణించిన సందర్భం ఉంది. ఇది నాయకుడిపై పెట్టిన గౌరవం కాదు, భారత దేశంపై చూపిన గౌరవం. అంతర్జాతీయ వ్యాపార రంగంలో మోదీ పాలన అద్భుత ఫలితాలు అందించింది.




2013లో భారత దేశంలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు సుమారు 36 అమెరికన్ బిలియన్ డాలర్లుగా ఉండగా, 2021 నాటికి అది 83 అమెరికన్ బిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మల్టీనేషనల్ కంపెనీలు భారత్‌ను నూతన పెట్టుబడి గమ్యస్థలంగా చూశాయి. దీనికి ప్రధాన కారణం మోదీ ప్రభుత్వం అందించిన పారదర్శక పాలన, వ్యాపార సౌలభ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్), మెరుగైన బ్యూరోక్రటిక్ వ్యవస్థ. అంతేకాదు, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, పి.ఎల్.ఐ (ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకం) వంటి పథకాలు విదేశీ కంపెనీలను ఆకర్షించాయి. ప్రపంచంలోని అగ్రగామి మొబైల్ కంపెనీలు, ఆటోమొబైల్ సంస్థలు, ఫార్మా ఇండస్ట్రీలు ఇప్పుడు భారతదేశంలో తమ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఇప్పటికే యూరోప్, అమెరికా, ఆఫ్రికా దేశాలతో భారత సంబంధాలు మరింత బలపడుతున్నాయి. క్వాడ్ వంటి వ్యూహాత్మక భద్రతా వేదికల్లో భారత్ కీలక పాత్ర పోషిస్తోంది. ఐ2యూ2 (అంతర్జాతీయ వేదికపై ఇండియా, ఇజ్రాయెల్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, అమెరికా) వంటి కొత్త మల్టీలాటరల్ గ్రూపులలో భారత్ సత్తా చాటుతోంది. మోదీ పాలనలో భారత్‌ను ప్రపంచం ఒక 'బలమైన, నమ్మదగిన మిత్రుడిగా' చూడటం ప్రారంభించింది. గతంలో (ఐ.ఎం.ఎఫ్) అంతర్జాతీయ ద్రవ్య నిధి, (డబ్ల్యు.టీ.ఓ) ప్రపంచ వాణిజ్య సంస్థ వంటి సంస్థల చర్చలలో భారత్‌ను బలహీనంగా చూసేవారు. కానీ ఇప్పుడు, భారత్ పక్షాన మాట్లాడకుండా ఒప్పందం కుదరని స్థాయికి చేరుకుంది. ఇది మన దేశానికి కలిగిన అంతర్రాష్ట్ర గౌరవానికి ప్రతీక. మోదీ గారి పాలనలో ఇజ్రాయెల్‌తో ఉన్న సంబంధాలు స్నేహబంధాన్ని మించిపోయాయి. గత పాలకులు దూరంగా ఉన్న దేశంతో ఇప్పుడు సాగుతున్న బంధం వ్యవసాయ రంగానికి అత్యాధునిక టెక్నాలజీని తెచ్చింది. గల్ఫ్ దేశాలతో పునర్నిర్మిత సంబంధాల వల్ల అక్కడి భారత కార్మికుల గౌరవం పెరిగింది. గతంలో ఎమిగ్రేషన్ సమస్యలు ఎదుర్కొన్న భారతీయులకు ఇప్పుడు మరింత ప్రాధాన్యం, ఉపాధి లభిస్తున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్ వంటి దేశాల్లో భారతీయులకు గౌరవ ప్రదానం పెరిగింది. సౌదీ అరేబియాలోని పాలకులు మోదీ గారిని "డియర్ బ్రదర్"గా పిలవడం, ఆ దేశం ఇచ్చిన అత్యున్నత పురస్కారాలను అందుకోవడం ఈ నాయకుడి అంతర్జాతీయ గౌరవానికి గుర్తింపు. జీ20 సదస్సులో భారత్ కీలక పాత్ర పోషించడం కేవలం ఆహ్వానం కారణంగా కాదు, భారత్ యొక్క వాణిజ్య మేధస్సు, మానవతా విలువలతో కూడిన అభివృద్ధి దృష్టికి ప్రపంచం మోహించడమే. 'వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్' అనే థీమ్‌కి నాయకత్వం వహించి మోదీ గారు ప్రపంచానికి భారత తత్వాన్ని తిరిగి పరిచయం చేశారు. ఇది మాటల్లో చెప్పడానికి నాశనం కాదు. ఇది మన సంస్కృతి పునరుజ్జీవనానికి చిహ్నం. ప్రస్తుతం అమెరికాలో, యూరోప్‌లో, ఆఫ్రికా దేశాల్లో, ఆసియాలో భారతీయుల గౌరవం పెరిగింది. వారి తలలు గర్వంతో ఎత్తిపోతున్నాయి. ఇది ఒక్క మోదీ గారి నాయకత్వం వల్ల సాధ్యమైంది. ఆర్థికంగా కూడా భారత్ ఒక మహాశక్తిగా ఎదుగుతోంది. (ఐ.ఎం.ఎఫ్) అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రకారం 2024 నాటికి భారత్ 3వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరిస్తుంది. ప్రపంచంలో అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచింది. ఇది కేవలం జీఎస్టీ, డిజిటలైజేషన్, బ్యాంకింగ్ పరివర్తనల వల్లే కాదు, ప్రపంచ దేశాల విశ్వాసాన్ని పొందగలగిన వ్యాపార, దౌత్య చతురత వల్లే సాధ్యమైంది. పన్ను సంస్కరణలు, పెట్టుబడి తక్కువగా ఉండే ప్రత్యేక ఆర్థిక మండలి "సెజ్" ప్రాంతాల అభివృద్ధి, రక్షణ రంగంలో విదేశీ భాగస్వామ్యాలు, ఇవన్నీ దేశానికి వృద్ధిని అందించాయి. మొత్తం మీద, నరేంద్ర మోదీ పాలనలో భారత అంతర్జాతీయ సంబంధాలు ఒక భిన్న దిశలో రూపుదిద్దుకున్నాయి. గత పాలనలో ఉన్న నిర్లిప్తం ఇప్పుడు నిర్దిష్టత గా మారింది. ప్రపంచంలో ఎక్కడ చూసినా, భారతదేశం గురించి మాట్లాడకుండానే చర్చలు పూర్తవడం



లేదు. ఇది కేవలం ఒక ప్రధానమంత్రి విజయగాథ కాదు, ఇది 140 కోట్ల భారతీయుల గర్వగాథ. ఇది భారతీయతకు దౌత్య రూపం. ఇది మన దేశభక్తికి అంతర్జాతీయ గుర్తింపు. ఇది మోదీ నాయకత్వం భారతాన్ని ఎంత గొప్పగా మలిచిందో చెప్పే సాక్ష్యం.

వ్యాసకర్త
భాగన్నగారి రవీందర్ రెడ్డి ఎం.ఏ
జర్నలిజం

# ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుటకు సహకరించండి

- **నగర మేయర్ గుండు సుధారాణి**
- **కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి వర్తక, వాణిజ్య వ్యాపారస్తులకు అవగాహన**
- **మానవ వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో డంపు చేస్తే కఠిన చర్యలు తప్పవు**
- **14420 టోల్ ఫ్రీ నెంబర్ వినియోగం పై విస్తృత ప్రచారం కల్పించాలి**
- **120 మైక్రాన్ ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ విక్రయం పై నిషేధం**

వరంగల్ సిటీ, జులై11 (ప్రజాజ్యోతి):
ప్లాస్టిక్ రహిత వరంగల్ మహానగరంగా తీర్చిదిద్దుటకు అందరి సహకారం అవసరమని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజారోగ్య విభాగం, ఆస్కి సంయుక్త ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ అంశాలపై (డీ స్లడ్జింగ్ ఆపరేటర్ లతో) నిర్వహించిన సమావేశంలో మేయర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని వర్తక వాణిజ్య వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా




అంకితభావంతో కృషి చేయాలని, 120 మైక్రాన్ కన్నా తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడితే పర్యావరణంతో పాటు మానవ ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా వినియోగం తర్వాత కంపోస్ట్ గా మారే, పర్యావరణానికి విఘాతం కలిగించని బయో డిగ్రేడబుల్ సంచులు ,వస్త్ర, జ్యూట్ సంచులు నిత్యజీవితంలో వాడేలా అవగాహన కల్పించాలన్నారు. మహా నగరంలో ప్లాస్టిక్ సంబంధ ఉత్పత్తులు విక్రయించే దుకాణదారులు ఎలాంటి ప్లాస్టిక్ క్రయ విక్రయాలు జరుపకూడదని, స్టోర్ లో నిలువ ఉండకూడదని, ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే సమాచారం అందజేయాలని, నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మితే లక్ష రూపాయల జరిమానాతో పాటు దుకాణాన్ని మూసివేసి, నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులు రవాణా చేసిన వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని, ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయ హెూల్ సేల్, రిటైల్ వ్యాపారాలు కార్పొరేషన్ కు సహకరిస్తూ పర్యావరణ హితం కోసం పాటు పడుతూ ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు. బల్దియా పరిధి 44 వ డివిజన్ లోని అమ్మవారి పేటలో నగర అవసరాలకు అనుగుణంగా 150 కేఎల్డి సామర్థ్యంతో నిర్మిస్తున్న మానవ వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రం సిద్ధం కావడం జరిగిందని, నగర వ్యాప్తంగా 2.50 లక్షల గృహాలు ఉన్నాయని, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ చట్టం - ప్రకారం ప్రతి 3 సం.లకు ఒకసారి సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయించుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం అధికారికంగా బల్దియా అనుమతులు ఇచ్చిన సెప్టిక్ ట్యాంకర్ ల ద్వారా మాత్రమే శుభ్రం చేయించుకోవాలని తెలిపారు. కార్పొరేషన్ ద్వారా గుర్తించి అనుమతులు ఇచ్చిన ట్యాంకర్ ల ద్వారా మాత్రమే సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ జరగాలని, ట్యాంకర్ లు వ్యర్థాలను విధిగా ఎఫ్ ఎస్ టి పి కి అందజేయాలని, అనధికారిక సెప్టిక్ ట్యాంక్ లు నగరంలో ఎక్కడ పడితే అక్కడ వ్యర్థాలు డంప్ చేస్తే జరిమానాతో పాటు వాహనం సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని అన్నారు. డీ స్లడ్జింగ్ ఆపరేటర్ లు,ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించే దిశ గా అందరూ సహకరించాలని ప్రైవేటు సెప్టిక్ ట్యాంకర్ ఆపరేటర్ లు కార్పొరేషన్ ద్వారా ఎంప్యానల్ చేసుకొని అధికారికంగా సెప్టిక్ ట్యాంక్ లు నిర్వహించుకోవచ్చునని మేయర్ తెలిపారు. బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వరంగల్ మహానగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అన్ని వర్గాల వారు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. మనుషుల ద్వారా సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయడాన్ని చట్టం నిషేదించిందని, కేవలం యంత్రాల ద్వారా మాత్రమే శుభ్రపరుచుకోవాలని ఇందుకోసం కార్పొరేషన్ తరపున 14420 టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేశామని, ఇట్టి నెంబర్ పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. అనంతరం డి స్లడ్జింగ్ ఆపరేటర్లకు మేయర్, కమిషనర్ లు రక్షక కవచాలు అందజేశారు. ఈ సమావేశంలో ఆదనపు కమిషనర్ జోనా, సీఎం హెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఆస్కి కోఆర్డినేటర్ రాజమోహన్ రెడ్డి, శ్వేతా, స్లడ్జింగ్ ఆపరేటర్లు, నగరంలోని వర్తక వాణిజ్య వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బ్రతుకు దెరువు కోసం వెళ్లిన యువకుడు దుబాయిలో మృతి

**మృత్యువు రూపంలో గల్ఫ్ బాధితుడు**
**విషాదంలో కుటుంబ సభ్యులు**
**మృతి దేహాన్ని ఇండియాకు తొందరగా రప్పించాలని ప్రభుత్వానికి వేడుకలు**

ఇందల్వాయి, మండల ప్రజా జ్యోతి న్యూస్ :



ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన నీరడి భోజన్న (45) బతుకుదెరువు కోసమని గల్ఫ్ దేశానికి బాట పట్టాడు కానీ మృత్యువు అతనికి అనారోగ్యంతో మృతి రూపంలో కాటేసింది, దీంతో మృత్యువాత విన్న కుటుంబ సభ్యులు రోదనలతో విలపిస్తున్నారు. దీంతో మృత్యు విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు విషాదంతో రోదనలతో అందరినీ కలిసి వేస్తున్నాయి. మృతునికి భార్య పిల్లలు కలరు.తల్లి రోదిస్తూ మృతి చెందిన కొడుకు శవాన్ని తొందరగా ఇండియాకు రప్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి చొరవ చూపి శవాన్ని తొందరగా ఇండియాకు రప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆలపిస్తూ కోరారు. మృతుడు ఆర్థిక పరిస్థితుల వల్లనే దుబాయ్ బాట పట్టాల్సి వచ్చిందని రోదిస్తూ భార్య తెలిపారు.ప్రభుత్వం స్పందించి తమ కుటుంబానికి న్యాయం చేసే విధంగా సహకరించాలని అన్నారు. ఇందల్వాయి మాజీ సర్పంచ్ వారి ఆర్థిక పరిస్థితులను చూసి ఐదువేల రూపాయలు విరాళంగా ఇచ్చారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967

# ఎల్లారెడ్డి సీఐగా బాధ్యతలు స్వీకరించిన రాజారెడ్డి



**ఎల్లారెడ్డి జూలై 11 (ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డి సీఐగా రాజారెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ రవీందర్ నాయక్ డీజీపీ ఆఫీస్ కు అటాచ్ కావడంతో ఆ స్థానంలో మెదక్ జిల్లా సీసీఎస్‌లో పనిచేస్తున్న రాజారెడ్డిను నియమించారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయానికి చేరుకున్న ఆయన బాధ్యతలుచేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. మట్కా, గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకు ఎస్ఐ బొజ్జ మహేష్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

### జాతీయ కుటుంబ ప్రయోజన పథకం
# (ఎన్ ఎఫ్ బి ఎస్) క్రింద దరఖాస్తులు ఆహ్వానం

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 11.** బిపిఎల్ కుటుంబాల నుండి, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ ఎఫ్ బి ఎస్) క్రింద ఆర్థిక సహాయం పొందుటకు దరఖాస్తులను ఆహ్వానించడమైనది. ఆర్థికంగా బలహీనమైన కుటుంబంలో ప్రధాన పోషణ కర్త వ్యక్తి మృతిచెందినప్పుడు, ఆ కుటుంబానికి ఒక్కసారిగా ఆర్థిక సహాయం అందించడం పథక లక్ష్యం. కుటుంబానికి ₹20,000/- ఆర్థిక సహాయం అందించబడుతుంది. మృతుని వయస్సు 18 నుండి 59 సంవత్సరాల మధ్య ఉండాలి మరియు ఆయన మృతి 12 తేదీ ఏప్రిల్ 2017 తర్వాత జరిగినవారై ఉండాలి. అటువంటి పరిస్థితుల్లో మిగిలిన కుటుంబ ప్రధాన పోషణ కర్త దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హత ప్రమాణాలు ప్రకారం తప్పనిసరిగా వైట్ రేషన్ కార్డు కలిగి ఉండాలి. కుటుంబ ప్రధాన పోషణ కర్త మృతి చెందిన కుటుంబాలకే పథకం వర్తిస్తుంది. ఇప్పటికే ఆమ్ ఆద్మీ బీమా యోజన జనశ్రీ బీమా యోజన అపద్బంధు పథకం ద్వారా సహాయం పొందిన కుటుంబాలు ఈ పథకానికి అర్హులుకావు. దరఖాస్తుతో పాటు ఈ పత్రాలు సమర్పించాలి. మృతుని మరణ ధృవీకరణ పత్రంవైట్ రేషన్ కార్డు దరఖాస్తుదారుడి ఆధార్ మరియు బ్యాంకు ఖాతా వివరాలు మృతుని వయస్సు రుజువు పత్రం ఐకెపి నిరభ్యంతర ధ్రువ పత్రం సెల్ఫ్ డిక్లరేషన్ ఆఫ్ డేవిడ్ దరఖాస్తులు సంబంధిత తహసీల్దార్ కార్యాలయానికి సమర్పించవచ్చు.


### ప్రపంచ జనాభా దినోత్సవం
# గురుకులంలో నిర్వహించిన సేవ సంఘం యూత్ !





**బీర్కూర్ ప్రజా జ్యోతి 11జులై** బీర్కూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బిసి గురుకుల లో మేరా యువ భారత్ సేవా సంఘం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ %డ% మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ వరల్డ్ పాపులేషన్ డే సందర్భంగా ప్రపంచంలో అత్యధికంగా జనాభా కలిగిన దేశం భారతదేశం అలాగే అత్యధికంగా యువత కలిగిన దేశం కూడా భారతదేశమే జనాభా పెరుగుతుంది దానికి తగ్గట్టుగా భూమి మాత్రం పెరగడం లేదు జనాభా పెరుగుదల వల్ల లాభాలు ఉన్నాయి నష్టాలు కూడా అంతే మోతాదులో ఉన్నాయి వ్యవసాయం చేయడానికి భూమి తక్కువ అవుతుంది టెక్నాలజీ పెరిగి వ్యవసాయంలో గణనీయంగా మందులను ఉపయోగించి అధిక దిగుబడి సాధిస్తున్నాం కానీ పెస్టిసైడ్ ఉపయోగించిన వ్యవసాయ ధాన్యాలను తినడం వల్ల మన జీవితకాలం తగ్గుతుంది మనలో ఉన్న వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుంది దీనివల్ల ఎంతో నష్టం పర్యావరణం కలుషితం అయిపోతుంది ప్రతి ఒక్కరం మొక్కలను నాటి ప్రకృతిని నాశనం చేయకుండా ఎక్కువ పెస్టిసైడ్ ఉపయోగించకుండా ప్రకృతి వ్యవసాయం చేసి అధిక దిగుబడి సాధించాలని అని విద్యార్థులకు సూచించడం జరిగింది అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ శివకుమార్ వైస్ ప్రిన్సిపాల్ అరవింద్ ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

### పారా లీగల్ వాలంటరీగా
# ఇటిక్యాల వెంకట రామ్ రెడ్డి నియామకం



**ప్రజా జ్యోతి జూలై (11)-బిక్కనూర్** కామారెడ్డి జిల్లా పారా లీగల్ వాలంటీర్ గా ఇటిక్యాల వెంకట రామిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు కామారెడ్డి జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి నాగరాణి ఆయనకు నియామక పత్రం అందజేశారు. భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామానికిచెందిన ఇటిక్యాల వెంకటరామిరెడ్డి, గవర్నమెంట్ కాలేజ్ జూనియర్ లెక్చరర్ పనిచేశాడు. వెంకట రామ్ రెడ్డి సోషల్ వర్కర్ గా పనిచేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్ గా నియమించారు.

### ఇందల్ వాయి గురుకుల కళాశాలలో ప్రాథమిక
# ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం అవగాహన సదస్సు



**ఇందల్ వాయి ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల,లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్వాయి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరము సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ మాట్లాడుతూ సీజన్ మారడం వలన వర్షాకాలంలో దోమల అభివృద్ధి అధికంగా ఉండి దోమల వల్ల కలిగే వ్యాధులైన మలేరియా, డెంగ్యూ,చికున్ గున్యా,ఫైలేరియా మెదడువాపు లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటాయి కావున దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఈగల వ్యాప్తిని అరికట్టాలని ఈగల వలన డయేరియా, కలరా వంటి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది కావున పాఠశాల చుట్టూ వాతావరణన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపాల్ పద్మజ ని ఆదేశించడం అయినది. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తాజా ఆకుకూరలు కూరగాయలు గల ఆహారాన్ని తీసుకోవాలని ప్రతిరోజు పాలు, గుడ్లు ఖచ్చితంగా ఆహారంలో ఉండేట్లు చూసుకోవాలని తెలిపారు. బెల్లం పల్లీలు, మునగ ఆకులు, మునగ కాడలు, తీసుకోవాలని తెలిపారు. సాయంత్రం పాఠశాలలో ఇచ్చే ఉడకపెట్టిన పల్లీలు, బఠానీలు, శెనిగలు తినాలని వాటిలో బి. కాంప్లెక్స్ అధికంగా ఉంటుందని తెలిపారు. పండ్లు, ఆరెంజ్ లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది.సూర్యరశ్మి లో విటమిన్ డి లభిస్తుందని తెలిపారు. పౌష్టికాహారాన్ని తీసుకున్నట్లయితే రోగనిరోధక శక్తి పెరిగి ఎలాంటి రోగాలు దరిచేరకుండా ఉంటాయని తెలిపారు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల విద్యార్థులు మానసికంగా శారీరకంగా పరిపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం. ఎల్. ఎచ్. పి. డాక్టర్. వినీత్, ఆరోగ్య కార్యకర్తలు శారదా, భానుప్రియ ఆశా కార్యకర్తలు జ్యోతి ప్రమీల ప్రియాంక పాల్గొన్నారు.



# యువజన కాంగ్రెస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం





**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 11.** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ లో కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు సుదన్ రెడ్డి అధ్యక్షతన ఈరోజు జరిగిన కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి , మాజీ డీసీసీబీ చైర్మన్, బాన్సువాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి , రాష్ట్ర యువజన కాంగ్రెస్ జెనరల్ సెక్రటరీ జిల్లా ఇంచార్జి అమృత , మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ ఈ సమావేశంలో పాల్గొన్న కామారెడ్డి జిల్లాలోని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నియోజకవర్గాల వారిగా బాన్సువాడ అధ్యక్షులు సయ్యద్ మన్సూర్ ,కామారెడ్డి అధ్యక్షులు శ్రీనివాస్ , ఎల్లారెడ్డి అధ్యక్షులు సర్దార్ నాయక్ , జుక్కల్ అధ్యక్షులు ఇమ్రోజ్ ,కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు కృష్ణారెడ్డి, పుప్పాల అభిషేక్, అజీమ్, అబు,అజ్మత్ బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ క్యాంపు



**రామారెడ్డి జూలై 11(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించడం జరిగింది. మాస్టర్ కార్తికేయ (మస్కులర్ డిస్ట్రోఫీ అనే అరుదైన వైకల్యంతో) బాధపడుతున్నటువంటి ఇసన్నపల్లి బాలుని యొక్క జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని తన చిరకాల కోరిక పోలీస్ కావాలని ఆకాంక్షను నెరవేర్చాలని ఒక ఉద్దేశంతో మండల ఎస్సై ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాస్టర్ కార్తికేయ చక్కటి పాటతో అందరిని ఆశ్చర్యపరచడం జరిగింది.కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆనంద్ ,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ , మండల సిఆర్పిలు మహమూద్, యుగంధర్ ,సురేఖ, అజీమ్ ,డాక్టర్ వెంకట స్వామి, ఐఈఆర్పి లు రమేష్, సృజన,మౌనిక, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ జన్మదిన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించి మాస్టర్ కార్తికేయకు ఆశీస్సులతోపాటు బహుమతులను అందజేయడం జరిగింది.

### రామేశ్వరపల్లి బిజెపి గ్రామ శాఖ
# ఆధ్వర్యంలో ఎమ్మార్వో సునీతను శాలువాతో సత్కారం



**ప్రజా జ్యోతి జూలై (11)-బిక్కనూర్** బిక్కనూరు మండలంలోని రామేశ్వరపల్లి గ్రామ బిజెపి శాఖ ఆధ్వర్యంలో బిక్కనూరు ఎమ్మార్వో సునీత కుశాలువాతో సత్కరించారు .అనంతరం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యల పరిష్కారానికై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి గారు రమేష్ రెడ్డి, మండల అధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు సింగిరెడ్డి విలాస్ రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు సందు గారి జైపాల్ రెడ్డి, మండల కార్యదర్శి బల్ల బాల్ లింగం, ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి కుడిక్యాల ఏకనాథ్, సొసైటీ డైరెక్టర్ తక్కలరాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం



**ప్రజా జ్యోతి జూలై (11)-బిక్కనూర్** బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వపు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం హెచ్ డబ్ల్యూ పెద్ద మల్లారెడ్డి పాఠశాల ప్రాంగణంలో హర్షతి రేకాల మధ్య జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీతపాల్గొన్నారు. వారు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేస్తూ, ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రస్తావించారు. పిల్లలు మంచి చదువు చదవాలని, భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉచిత పుస్తకాల పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా లు పాల్గొని పిల్లలతో పిల్లలు ఈ పుస్తకాలను చదువుకోవాలని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఈ వేడుకల్లో పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని విజయవంతం ఉచిత పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు ఆర్థిక భారం లేకుండా విద్యను అందించినందుకు ముఖ్య సాధనమవుతాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల లో విద్యా ఉత్సహ0తో పరవశించంగా, పిల్లల ముఖాల్లో ఉత్సవం ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రేమ్ గిరి, ఉపాధ్యాయులు గోపికృష్ణ, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, అటెండర్ రాజేందర్, వివి, కవిత విద్యార్థి విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

### ఏరియా ఆసుపత్రి భవన
# నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే పోచారం





**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 11.** బాన్సువాడ పట్టణంలో రూ.37.50 కోట్లతో నూతనంగా నిర్మించే 100 పడకల ఏరియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అనంతరం పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి ముందర జాతీయ రహదారి పనులలో భాగంగా నిర్మిస్తున్న డ్రైనేజీ కాలువ, ఫుట్ పాత్ పనులను పరిశీలించారు పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు.





# ఎస్సైకి సన్మానం




**రామారెడ్డి జూలై 11(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు నూతనంగా ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న లావణ్య ను కలిసి శాలువా తో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు పోలీసులకు సహకారం అందించాలని పలు సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్డి మల్లేష్, విడిసి అధ్యక్షుడు అటికెల పెద్ద మల్లేష్, బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు కందూరు నరేష్, నాయకులు ఆర్ మధు,చింటూ, కె. మధు, వి. నరేష్ నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

### అగ్రిటెక్ ఎస్కో ప్రదర్శనలో వివిధ
## యంత్రాలు పరిశీలన ఆగ్రో చైర్మన్ కాసుల






**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 11.** తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ పట్టణంలో నిర్వహించిన అగ్రిటెక్ ఎక్స్పో ప్రదర్శనలో వివిధ స్టాళ్లను, పలు రకాల వ్యవసాయ యంత్రాలను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో జనరల్ మేనేజర్ యూనుస్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్డీవోను సన్మానించిన
# రేషన్ డీలర్ సంఘం సభ్యులు



**ఎల్లారెడ్డి జూలై - 11( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి ఆర్డీఓగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పార్థసింహారెడ్డిని శుక్రవారం కామారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగం సురేందర్ తో పాటు పలువురు రేషన్ డీలర్లు మర్యాదపూర్వకంగా కలిసి ఆర్డీఓకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు విట్టల్ గౌడ్, చంద్రయ్య, నహీం, కిషన్, వెంకాగౌడ్, నర్సింలు, మామిడి శ్రీనివాస్, ప్యాలాల శ్రీనివాస్, శివ కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### బూత్ స్థాయి అధికారులకు
# జాతీయ శిక్షణ కార్యక్రమం



**నాగిరెడ్డిపేట్, జులై 11(ప్రజాజ్యోతి):** జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాగిరెడ్డి పేట మండల కేంద్రంలోని రైతు వేదికలో బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగిరెడ్డిపేట మండలంలో ఓటర్ జాబితా సవరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు విధులు నిర్వహణ పై అవగాహన కల్పించారు.ఫారం -6, 7, 8ల ప్రాధాన్యతను ఓటర్ల నమోదు విధానం,ఎన్నికల జాబితాల ఖచ్చితత్వం, డిజిటల్ టూల్స్ వినియోగం,ఎన్నికల నియమావళిపై అవగహన వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు.ఈ శిక్షణ ఖచ్చితత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించడానికి సహాయపడుతుందని 32 పోలింగ్ స్టేషన్లకు గాను 30 మంది బూత్ లెవెల్ అధికారులు హాజరయ్యారని డిప్యూటీ తాహాశీల్దార్ రాజేశ్వర్ తెలిపారు .ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరావు,బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులదే

– అఖిలభారత హనుమాన్ దీక్ష పీఠం సిద్దిపేట విభాగం నాయకులు గ్యాదరి పరమేశ్వర్, నేతి కైలాసం




**సిద్దిపేట, జులై 11 ప్రజాజ్యోతి:** తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుల దేనని అఖిలభారత హనుమాన్ దీక్ష పీఠం సిద్దిపేట విభాగం నాయకులు గ్యాదరి పరమేశ్వర్, నేతి కైలాసం అన్నారు. సకల విద్యలను నేర్పించిన గురువులను పూజించడం అందరి బాధ్యత అని గుర్తు చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ట్రస్మ పట్టణ అధ్యక్షుడు నరేష్ తో కలిసి వారు మాట్లాడారు. గురు పౌర్ణమి పురస్కరించుకొని అఖిలభారత హనుమాన్ దీక్ష పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ కి గురుపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 12 శనివారం రోజున పట్టణ శివారులోని బైరి అంజయ్య గార్డెన్ లో గురుపూజ మహోత్సవ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా పలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టామని. పుణ్యాహవాచనం, అభిషేకం, హనుమత్ హోమం, పూర్ణాహుతి, హనుమాన్ చాలీసా పారాయణం, కోటి హనుమాన్ మూలమంత్ర జప కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొంటారన్నారు. సిద్దిపేట ప్రాంత ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో ట్రస్మా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మోతుకు నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎస్బి వరి సాగులో ఒక ముఖ్యమైన భాగం

– పిఎస్బి ద్వారా మొక్కల పెరుగుదల వేగవంతం అవుతుంది
– వ్యవసాయ విస్తరణ అధికారి మజీద్ అలీ



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జులై 11** వెల్దుర్తి మండలం ఉప్పులింగాపూర్ గ్రామంలో పిఎస్బి భాస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియా ద్వారా వరి నారు వేరు క్షేత్ర స్థాయి ప్రదర్శన వ్యవసాయ విస్తరణ అధికారి మజీద్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పద్ధతిలో ముందుగా ఒక్క చిన్న మడుగులో 30 లీటర్ల నీళ్ళ ఉండేలా చేయాలని, అందులో పిఎస్బి ద్రావణం వేసి, తరువాత వరి నారు ను 15 నుండి 30 నిమిషాలు ఉంచి వరి నాటు వేసుకోవాలన్నారు. ఇలా చేస్తే ప్రధాన పొలంలో వచ్చే తెగుళ్ల బెడద తగ్గుతుందని, మరియు పిఎస్బి ఫాస్పరస్ కరిగించే బాక్టీరియా అనేది మొక్కలకు ఉపయోగపడని ఫాస్పరస్ ను మొక్కలు గ్రహించేలా మారుస్తుందన్నారు. నేలలోని కరగని ఫాస్పరస్ ను, మొక్కలు ఉపయోగించుకునేలా చేస్తుందని, వరి దిగుబడి కూడా పేరుతుందన్నారు.రైతులు నాటు వేసే ముందు వరి నారు చివర ఆకులని కత్తిరించి లేదా తుంచి నాటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు సాదాల నర్సింలు, నరేశ్, అంజయ్య పాల్గొన్నారు..

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలం

– ఇచ్చిన హామీ మేరకు బదిలీలు, ప్రమోషన్లు సాధించాం
– కౌన్సిలింగ్ విధానం, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టుల మంజూరి పీఆర్టీయూ ఘనత
– త్వరలోనే చక్కటి పిఆర్సి సాధించబోతున్నాం – ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి



**శేరిపల్లి జులై 11 ప్రజాజ్యోతి:** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన శేరిపల్లి ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కాయిత రమాదేవి ఉద్యోగ విరమణ అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ సాధించుకున్న ఘనత సంఘానికి దక్కుతుందని స్పష్టం చేశారు. చారిత్రాత్మక నిర్ణయాలతో పీఆర్టియు సంఘం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అనేక సమస్యలు పరిష్కరించుకుంటుండగా, దేశంలోనే మొట్టమొదటి సారిగా కౌన్సిలింగ్ విధానం, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంల పోస్టుల మంజూరి సాధించి మొనగాడి సంఘంగా పేరు తీర్చుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 72 వేల మంది సభ్యులతో పటిష్టంగా ఉన్న పీఆర్టీయూ ఎలాంటి బేషజాలు, పట్టింపులకు పోకుండా ప్రభుత్వానికి ప్రాదినిత్యం చేస్తూ ఒక్కొక్కటిగా సాధిస్తున్నట్లు గుర్తు చేశారు. అయితే 30 శాతం పిఆర్సి సాధించగా, త్వరలోనే చక్కటి పిఆర్సి దక్కరున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా సంఘ బాధ్యులకు దృష్టికి తేవాలని కోరారు. మహిళ ఉపాధ్యాయుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని చైల్డ్ కేర్ లీవులు సాధించగా, హెచ్ఆర్ఏ, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గజిటెడ్ హోదా, ఇంగ్లీష్, సైన్స్ పోస్టుల భర్తీ, 5 క్యాజువల్ లీవులు తదితర సాధించి ఉపాధ్యాయుల్లో భరోసా, ఆత్మవిశ్వాసం కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా రాష్ట్ర సంఘ బాధ్యులు ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తెస్తుండగా, సంఘ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సంఘం బాగుంటేనే చక్కటి ఫలితాలు పొందుతారని తెలిపారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టి అభ్యర్థి మహేందర్ రెడ్డి ఓటమి తమను బాధించగా, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయులు సంఘటితంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అయితే రాష్ట్రంలో ఎమ్మెల్సీల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సభ్యత్వ నమోదుపై దృష్టి పెట్టాలని అన్నారు. సమస్యలు పరిష్కరించే సత్తా పిఆర్టియుకు మాత్రమే ఉందనే భరోసాను ఉపాధ్యాయుల్లో కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమానికి మండల బాధ్యులు చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించగా, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుండు లక్ష్మణ్, దామోదర్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డి, శశిధర శర్మ, రాష్ట్ర, మండలాల విద్యాధికారులు సునీత, ఉదయ భాస్కర్, జిల్లా సంఘ నేతలు నర్సింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ రెడ్డి, లక్కిరెడ్డి విజయ శుభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా మొదటగా పదవీ విరమణ పొందుతున్న కాయిత రమాదేవిని పిఆర్టియుతోపాటు వివిధ సంఘాల నేతలు ఘనంగా సత్కరించారు.

## 100 వారాలు పూర్తి చేసుకున్న భజన మండలిని సన్మానించి అభినందించిందిన సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు

– తిమ్మాపూర్ గ్రామ మార్కండేయ భజన మండలి ఘనత




**రాయపోల్ జూలై 11 ప్రజా జ్యోతి** భక్తిశ్రద్ధలతో భగవంతుణ్ణి కీర్తించేందుకు, స్మరించేందుకు ఏర్పాటు చేసుకున్నదే భజన. ఈ భజన 100 వారాల పాటు 20మంది భక్తులు జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో క్రమం తప్పకుండ నిర్వహించడం అభినందనీయం అని భక్త బృందాన్ని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు 20 భక్తులకు శుక్రవారం దేవాలయంలో సీతారాముల ఫొటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతునికి సేవకు మించిన సంపద ప్రపంచంలో మరొకటి లేదన్నారు. భక్తిశ్రద్ధలతో 100 వారాలు భజన చేయడం అభినందనీయం అన్నారు. సన్మాన గ్రహీతలు అర్చకులు నక్క ప్రదీప్ శాస్త్రి, హనుమండ్ల కనకయ్య, తలకొక్కుల సత్యనారాయణ, కొంతం లక్ష్మణ్, దేవసాని ప్రభాకర్, వీరబత్తిని ఉప్పలయ్య, వేముల ఐలయ్య, దేవసాని నరేందర్, వడ్లకొండ కిష్టయ్య, తలకొక్కుల వెంకటేశం, కమ్మరి వెంకటేశం, నాయిని మహేందర్, తలకొక్కుల శ్రీశైలం, వీరబత్తిని మల్లేశం, దండు కొండయ్య, అల్లం ఆంజనేయులు, వీరబత్తిని చక్రపాణి, వీరబత్తిని కుమార్, దండు కొండయ్య, మెండే నర్సయ్య, దండు యాదగిరి సన్మానించారు.

## బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి తిరిగి సర్వే చేపట్టాలి

– బీఎల్ఎలు విధులను సక్రమంగా నిర్వహించాలి
– జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ – వెల్దుర్తి తహసీల్దార్ బాల లక్ష్మి




**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూలై 11** బూత్ లెవెల్ అధికారులు కచ్చితంగా ఇంటింటికీ వెళ్ళాలని, ఓటర్ల పరిశీలనలో ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ అన్నారు. శుక్రవారం వెల్దుర్తి పట్టణ కేంద్రం లోని రైతు వేదికలో, ఉమ్మడి వెల్దుర్తి తహసిల్దార్ బాల లక్ష్మి ఆధ్వర్యంలో బిఎల్ వోలకు, ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ బిఎల్వోలు, తమకు అప్పగించిన పనులను సక్రమంగా నిర్వర్తించాలని, ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు, దేశవ్యాప్తంగా బిఎల్వో లకు, శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ముఖ్యంగా గ్రామాల్లో ఎవరైనా ఊరు విడిచి వెళ్ళిపోతే, వారి పేరును తొలగించాలని సూచించారు. ఎవరైనా మర ణించిన వారు ఉంటే వారి పేర్లను సైతం తొలగించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ లెవెల్ అధికారి ఇంటింటికి, తిరుగుతూ సర్వే నిర్వహించి, వారి వివరా లను సేకరించాలని, ఎవరైనా పేరు నమోదు గాని వ్యక్తులు ఉంటే వారి పేర్లను ఓటర్ లిస్టులో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, వెల్దుర్తి తహసీల్దార్ బాల లక్ష్మి, మాసాయిపేట తహసీల్దార్ జ్ఞానజ్యోతి,మాస్టర్ ట్రేన్నర్స్ లక్ష్మీనారాయణ, ప్రసన్నకుమార్, శివశంకర్, పాండరి, కొండల్, శ్రీనివాస్ గిర్దావర్ నర్సింగ్ యాదవ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సంక్షేమమే ప్రాధాన్యం

- పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్
- మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలి
- వసతి గృహ పరిసరాల పరిశుద్ధం పై శ్రద్ధ పెట్టాలి
- ఆహార నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి
- విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ అందించాలి
- వసతి గృహాల సంక్షేమ అధికారులతో కలెక్టర్ సమీక్ష



**సంగారెడ్డి , జూలై 11 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** విద్యార్థులు మన భవిష్యత్తు అని వారికి నాణ్యమైన విద్యావాతవరణం కల్పించాల్సిన బాధ్యత సంక్షేమాధికారులదని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్లో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలఅధికారులతో, జిల్లాలో వసతి గృహాల నిర్వహణ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై విస్తృతంగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. వసతి గృహాలలో మౌలిక సదుపాయాల విషయమే ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో నీటి సరఫరా ,విద్యుత్ సౌకర్యం, పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్లు ,మంచినీటి నాణ్యత, ఆరోగ్యకరమైన వాతావరణం వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఆహార నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి మెనూను పాటించకపోతే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు సరైన సమయంలో పాఠ్యపుస్తకాలు నిబంధనలకు అనుగుణంగా యూనిఫాంలో అవసరమైన పాఠశాల సామాగ్రి అందించాలన్నారు .వసతిగృహాల్లో మరమ్మతులు చేపట్టాల్సిన మరమ్మతులు వివరాలు అందించాలని, పెండింగ్ పనులు వేగంగా పూర్తీ చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలోఅదనపుకల్లెక్టర్ చంద్రశేఖర్, సాంఘీక సంక్షేమాధికారి అఖిలేష్ రెడ్డి, బీసీ సంక్షేమాధికారి జగదీష్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి దేవుజా పాల్గొన్నారు.



## పిల్లలను రెగ్యులర్‌గా పాఠశాలకు పంపించే భాధ్యత తల్లిదండ్రుల దే

– ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్



**మునిపల్లి జులై 11 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాల గదా అనే చిన్న చూపు నిర్లక్ష్య ధోరణి విడనాడి ప్రతి తల్లి తండ్రి తమ పిల్లల ను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని చిన్న చెల్మడప్రభుత్వ పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఏ.శ్రీనివాస్ అన్నారు. శనివారము రోజున ప్రజా జ్యోతి ఆ పాఠశాలను సంధర్శించగా ఆయన మాట్లాడారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ పాఠశాలలో 1వ,తరగతి నుండి 5వ,తరగతి విద్యార్థులు విధ్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. 42 మంది విద్యార్థులు 3 ఉపాధ్యాయులు ఉన్నారని చెప్పారు. తమ పాఠశాల మన ఊరు మన బడి కింద ఏంపికైనందున పాఠశాలలో అన్ని సాకర్యాలు సమకూర్చడం జరిగిందని అన్నారు గతంలో 7వతరగతి వరకు పాఠశాల కొనసాగిందని అదే స్పూర్తితో ఈ పాఠ శాల ను తిరిగి 7వ,తరగతి వరకు కొనసాగేలా కృషిచేసేల గ్రామము లో ని ప్రజలు తమ పిల్లలను ప్రైవేటు బడులకు పంపకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఇంగ్లీ స్ మాధ్యమంలో నాణ్యమైన విద్యను బోధించటం జరుగుతుందని వివరించారు. ఈ ఆ ఆకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు ఉపయోగించు కోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు పాఠశాల నుంచి ఇంటికి రాగానే హోమ్ వర్క్ చేసేలా,పాఠాలు చదువేలాగ , సెల్ ఫోనులకు,టీ వీ.




లకు దూరము ఉండేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేశారు. మీ పిల్లలు భవిష్యత్తు ఇంటిదగ్గర మీది అని పాఠశాలలో సరైన విద్యాబోధన చేసే భాద్యతఉపాధ్యాయుల కు ఉంటుందని స్పష్టం చేశారు. మనమందరము కలిసి మన పిల్లలకు మంచి భవిష్యత్తు ఇచ్చిన వారమౌతామని ఆశాభావం వ్యక్తంచేశారు.

### అంగరంగ వైభవంగా శ్రీనివాస్ గౌడ్ మనవడి నామకరణ మహోత్సవం

– హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు. ప్రముఖులు



**శివ్వంపేట ప్రజాజ్యోతి జులై 11:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త,కొడకంచి శ్రీనివాస్ గౌడ్ కృష్ణవేణి దంపతుల మనవడి నామకరణ మహోత్సవం మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని జే,కే ఫంక్షన్ హాల్ లో గురువారం నాడు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోన్నత కార్యక్రమానికి నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి,జిల్లా గ్రంధాల సంస్థల చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్,తో పాటు పలువురు ప్రముఖులు కూడా హాజరై సాయి గౌడ్,శ్రావణి, కుమారుడిని ఆశీర్వదించడం జరిగింది. వైభవంగా జరిగిన తొట్టెల నామకరణ మహోత్సవానికి హాజరైన ప్రతి ఒక్కరూ కూడా చిన్నారుడిని ఆశీర్వదించి కొడకంచి బ్రదర్స్ కుటుంబానికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలపడం జరిగింది.. ఈ తొట్టెల నామకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన వారిలో శివ్వంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,మాజీ జెడ్పిటిసి సభ్యులు పబ్బ మహేష్ గుప్తా.పార్టీ సీనియర్ నేత పబ్బ రమేష్ గుప్తా,ముఖ్య నేతలు దొంతి చంద్ర గౌడ్,మన్సూర్, వై రమణ గౌడ్,యాద గౌడ్,మద్రి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కొడకంచి సుదర్శన్ గౌడ్,లక్ష్మీకాంతరావు,బండారి గంగాధర్,బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతూరి రమేష్ గౌడ్,భానూరి నారా గౌడ్,తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కొడకంచి రవీందర్ గౌడ్,కొడకంచి నరసింహ గౌడ్, కొడకంచి శివప్రసాద్ గౌడ్ తదితరులు కూడా పాల్గొన్నారు.

### మెదక్ జిల్లాలో నేలలు అనుకూలంగా ఉన్నాయి

– ఆయిల్ ఫామ్ సాగులో అత్యధిక లాభాలు
– రైతులు సద్వినియోగం చేసుకోవాలి
– జెడ్పి సీఈఓ ఎల్లయ్య




**మెదక్( ప్రజాజ్యోతి )11 జూలై-** ఆయిల్ పామ్ సాగులో తక్కువ పెట్టుబడితో అధిక లాభం సమకూరూ తుందని జడ్పీ సీఈఓ ఎల్లయ్య తెలిపారు. శుక్రవారం కూల్చారం పోతంశెట్టిపల్లి గ్రామం రైతు జగదీష్ రాజలింగం,పొలంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జడ్పీ సీ.ఈ.ఓ సి హెచ్ ఎల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వరి సాగు చేసే రైతులు ఆయిల్ పామ్ వేసుకోవడానికి ముందుకు రావాలని, ఇందుకుగాను ప్రభుత్వం మొక్కలకు మరియు డ్రిప్పుకు 90% రాయితీలు ఇస్తుందని వరి కంటే ఆయిల్ పామ్ సాగు ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ ఈ ఫామ్ సాగుకు మెదక్ జిల్లాలోని నేలలు అనుకూలంగా ఉన్నాయని ఇప్పటివరకు 1200 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగులో ఉందని ఆసక్తి గల రైతులు ఆయిల్ పామ్ వేసుకోవడానికి ముందుకు రావాలని తెలియజేశారు. మెదక్ జిల్లాలో 2023-24 సంవత్సరంలో 78 మంది రైతులు 336 ఎకరాలలో, 2024-25 సంవత్సరం లో 152 రైతులచే 533 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేపట్టడం జరిగినది. ఈ సంవత్సరం అనగా 2025-26 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2500 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళికా చేసుకోవడం జరిగినది. ఇప్పటివరకు 1545 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగినది. అందులోనుండి 771 ఎకరాలు ఆయిల్ పామ్ తోటలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయి. కావున మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడి మరియు లాభం పొందవలసిందిగా కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో కౌడిపల్లి వ్యవసాయ ఉప సంచాలకులు వెంకట రాజశేఖర్, కుల్చారం వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, ఉద్యాన అధికారి సంతోష్ , వ్యవసాయ విస్తరణ అధికారులు, లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ మేనేజర్ కృష్ణ రావు ఫినోలెక్స్ కంపెనీ ఏరియా మేనేజర్ మరియు ప్రతినిధులు, మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు, రైతులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జడ్పీహెచ్ఎస్ నెంబర్ వన్ పాఠశాలలో విద్యార్థులకు దంత పరీక్షలు..





**పరిగి, జూలై 11 (ప్రజాజ్యోతి) :** జడ్పి హెచ్ఎస్ నెంబర్ వన్ పరిగి పాఠశాలలో శ్రీ సాయి డెంటల్ అండ్ సర్జరీ కళాశాల వారి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. కళాశాల విద్యార్థులు మనీషా జగదీష్ సాత్విక సమరీన్ సాయికుమార్ ప్రజ్ఞ మొదలైన వారు రవీందర్ గౌడ్ పిఆర్ఓ పర్యవేక్షణలో 355 మంది విద్యార్థులను పరీక్షించగా 32 మంది విద్యార్థులకు చికిత్స అవసరమని గుర్తించారు. వారిని కళాశాల వద్దకు వస్తే ఉచితంగా చికిత్స చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం గోపాల్, జిహెచ్ఎం పాల్గొని మాట్లాడుతూ శ్రీ సాయి డెంటల్ కళాశాల వారిని అభినందించి మిగత మండలంలోని అన్ని పాఠశాలలో కూడా ఇలాంటి పరీక్షలు నిర్వహించి వారికి కూడా ఉచిత వైద్యాన్ని అందించాలని కోరడంతో దానికి వారు అంగీకరించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎవరైనా మా కళాశాలకు వచ్చి ఉచిత వైద్యాన్ని పొందవచ్చని రవీందర్ గౌడ్ పి.ఆర్.వో గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందము విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై మంత్రిమండలి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం





**యాలాల్ జులై 11 ప్రజాజ్యోతి :** బీసీ రిజర్వేషన్లు 42 శాతంతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విప్లవాత్మక అడుగు అని పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు ముదిరాజ్, వికారాబాద్ జిల్లా మాజీ కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలు కోసం ఆర్డినెన్స్ తేవడానికి నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. '2018 చట్టాన్ని సవరించి బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం సామాజిక విప్లవానికి నాంది. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని చేసిన డిమాండ్ను దేశంలో మొదటగా అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. ఇందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భటి విక్రమార్క, మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. తెలంగాణ సమాజం, ప్రధానంగా బీసీలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని సీనియర్ నాయకులు హనుమంతు ముదిరాజ్ కోరారు.

## స్థానిక సంస్థ ఎన్నికలలో బిసిలకు 42% రిజర్వేషన్ అమలు నిర్ణయం పై హర్షం...

**- ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన బిసి సంఘం నాయకులు**



**పరిగి, జూలై 11 (ప్రజాజ్యోతి) :** పరిగి క్యాంప్ కార్యాలయం లో లోక్ సభాపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డికి అలాగే టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బిసి సంక్షేమ సంఘం మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోటోలకు డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డా టి.రామ్మోహన్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు బొంతు రామ్మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం బిసి సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థ ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించడం జరిగిందని దానికి అనుగుణంగా నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ క్యాబినెట్ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్డినెన్సు ద్వారా 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయించడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బ్లాక్ అధ్యక్షులు బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కాలనీలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడమే లక్ష్యం

**: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**



**కుత్బుల్లాపూర్ జులై 11(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన కాలనీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జులై 11(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని కొంపల్లి ఎస్ఎన్ ఆర్ గార్డెన్‌లో జరిగిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి జమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ బస్వరాజ్ సారయ్య, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కలిసి పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్ణయాలు, బలోపేత అంశాలపై చర్చించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నియోజవర్గల ఇంచార్జ్ లు,అబ్జర్వర్స్ పారిజాత నర్సింహా రెడ్డి,దుర్గం భాస్కర్,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# బడిలో బాదుడు ఆపేదెవరు...?

**- ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో ఫీజుల మోత**
**- యూనిఫాం, పుస్తకాల మాటున ఎడాపెడా వసూలు**
**- ఎక్కడా కనిపించని ఫీజు పట్టికలు**
**- తనిఖీలు మరచిన విద్యాశాఖ అధికారులు**




**శామీర్ పేట్, జూలై 11,(ప్రజాజ్యోతి) :** బడిలో సదువు సంగతి దేవుడెరుగునేమోగాని తుంకుంట, మూడుచింతల పల్లి, అలియాబాద్ మున్సిపాలిటీలలో మాత్రం ఫీజుల బాదుడు బాదేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఎల్కేజీకే రూ.వేలల్లో ముక్కుపిండి వసూలు చేస్తున్నారు.. పైతరగతుల సంగతి వేరే చెప్పనక్కర్లేదు. ఫీజులకు అర్థమూ లేదు, అంతమూ లేదు. పాఠశాల యాజమాన్యాలు ఎంత చెబితే అంత రూ.వేలకు వేలు ఫీజుల మోత మోయిస్తున్నారు. అక్కడితో ఆగుతారా అంటే అదీ లేదు. యూనిఫాం, పుస్తకాల మాటున ఎడాపెడా వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ పుస్తకాలే వినియోగించాలని నిబంధనలున్నా అవి ఎక్కడా అమలు కావట్లేదు. సంబంధిత పాఠశాల సరఫరా చేసిన పుస్తకాలు కొనాలి, అదీ వారు ఎంత చెబితే అంతకే కొనాలి. తల్లిదం డ్రులకు వేరే మార్గంలేదు. వారు అడిగినంత ఇచ్చుకోవాల్సిందే. ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం ధరలు ఏటా పెంచుతూనే ఉం టారు. ఈ ఏడాది ఉన్న ధరలు వచ్చే సంవత్సరం ఉండవు అప్పుడే పెంచేసి ఉంటారు. ఇలా చదువుల మాటున విద్యార్థుల తల్లిదం డ్రులను నిలువునా దోచేస్తున్నారు. పాఠశాలల ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన విద్యాశాఖాధికారులు చోద్యం చూస్తున్నారన్నది బహిరంగ రహస్యం. కనీస తనిఖీలు మరిచారన్న విమర్శలు మూటగట్టు కుంటున్నారు. ఉమ్మడి మండలంలో అధికశాతం ప్రైవేటు పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఈ ఫీజుల వ్యవహారం గుట్టుగానే సాగుతోంది. ఏ పాఠశాలలో ఎంత ఫీజు వసూలు చేస్తున్నారన్న లెక్కలు విద్యాశాఖ వద్ద లేవు. పాఠశా లల్లో ఫీజు బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంది. అవి మచ్చుకైనా కనిపించడం లేదు. దీంతో యాజమాన్యాలు చెప్పినంత ఫీజు చెల్లించక తప్పడం లేదు. సంబంధిత విద్యాశాఖాధికారులు తరచూ పాఠశాలలను తనిఖీ చేస్తే, యాజమాన్యాలు ఫీజు వివరాలను పొందుపరుస్తూ బోర్డులను ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని తల్లిదండ్రులు అభిప్రాయ పడుతున్నారు. వారు తనిఖీలనే మరిచారన్నది. నిర్వివాదాంశం. దీంతో బోర్డుల ఏర్పాటు అటకెక్కింది. ప్రైవేటు పాఠశాలల్లో ఎల్కేజీ కె రూ. 25వేల నుంచి రూ. 30వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. ఆ తరువాత యూకేజీ నుంచి పదో తరగతి వరకు కనీసం రూ. 10వేల నుంచి 20వేల వరకు ఏటా పెంచుకుంటూ పోతున్నట్లు తెలుస్తోంది. దీనికి అదనంగా భవన సముదాయం సెస్, పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, దుస్తులు, సాంస్కృతిక కార్యక్రమాలు, బస్సు, క్రీడల ఫీజులంటూ బాదేస్తున్నారు. టీచర్ల అరతలేమిటో....? అన్ని ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే టీచర్ల విద్యారతలతో కూడిన నోటీసు బోర్డు కచ్చితంగా ఏర్పాటు చేయాలి. ఉమ్మడి మండలంలో మాత్రం ఎక్కడా అలాంటి బోర్డులు ఏర్పాటు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. అరత ఉన్నవారిని నియమించుకోవాలంటే ఎక్కువ జీతాలు ఇవ్వవలసి వస్తుందని యాజమాన్యాలు అరత లేని వారితో పని చేయించుకుంటున్నట్లు తెలుస్తోంది. ఫీజుల దోపిడీ తీరిదీ.. ఫీజు వసూళ్లలో ప్రైవేటు పాఠశాలల తీరే వేరు. నోటికి వచ్చినంత ఫీజు చెప్పడం, డిస్కౌంట్ పేరుతో కొంత మొత్తాన్ని తగ్గించడం, అందినకాడికి వసూలు చేయడం పరిపాటిగా మారింది. పుస్తకాలు, ఇతర ఖర్చుల పేరుతో అదనపు వసూళ్లకీ దిగుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి చదువు చెప్పించాలన్న ఆశతో ఫీజులు చెల్లిస్తున్నారు. భారం తప్పడం లేదు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులతోపాటు పాఠ్యపుస్తకాల ధరలు కూడా 50శాతం పెంచడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారాయి. ఫీజు బోర్డులు లేక పోవడంతో ఒక్కొక్కరి నుంచి ఒక్కోలా ఫీజులు వసూలు చేస్తున్నారు.

# మూన్నాళ్ళ ముచ్చటగా అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

**- నిద్రమత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు**
**- టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసన్నల్లోనే డబ్బాల ఏర్పాటు?**
**- ఒక్కరోజు హడావుడి చేసి చేతులు దులుపుకున్న జిహెచ్ఎంసి అధికారులు**
**- యదేచ్ఛగా రోడ్లపై డబ్బాలతో వ్యాపారం**
**- కూల్చివేతలు మూన్నాళ్ళ ముచ్చటే అంటూ ముందే చెప్పిన ప్రజాజ్యోతి**



ఇరుకైన రోడ్డు ఒకవైపు రోడ్డుపై అక్రమంగా ఏర్పాటు చేసుకున్న డబ్బాలు, మరోవైపు సంతలో కూరగాయల కొనుగోళ్లకు వచ్చే వారితో రోడ్డు క్రిక్కిరిసిపోతుంది. ఈ డబ్బాలను ఆదర్శంగా తీసుకొని వాళ్లు డబ్బాలు ఏర్పాటు చేసుకుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు



ప్రజాజ్యోతి

27 Apr 2025 - Page 9

అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపిన జిహెచ్ఎంసి






**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 11 (ప్రజా జ్యోతి) :** జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోన్ పరిధిలోని హయత్ నగర్ సర్కిల్ 3 లో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసే టౌన్ ప్లానింగ్(పట్టణ ప్రణాళిక)అధికార వ్యవస్థ ఉందా అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు హయత్ నగర్ నుండి కుంట్లూరు రోడ్డులో మే నెల 26న టౌన్ ప్లానింగ్ అధికారులు రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా ఏర్పాటు చేసుకున్న డబ్బాలను అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. రెండు మూడు రోజుల్లోనే తిరిగి డబ్బాలు ప్రత్యక్షం కావడం ఇందుకు ఉదాహరణగా చెబుతున్నారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతల్లో టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు మేము కొట్టినట్లు చేస్తాము మీరు ఏడ్చినట్లుగా చేయండి అనే తీరుగా ఉందంటూ ప్రజల్లో సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విజయవాడ జాతీయ రహదారి హయత్ నగర్ బస్ స్టేషన్ పక్క నుండి కుంట్లూరు రోడ్డులో రోడ్డుకు ఇరువైపులా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలను ఏర్పాటు చేసుకొని యదేచ్ఛగా తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. రోడ్డు ప్రక్కనే డబ్బాలతో వ్యాపారాలు చేస్తుండడంతో కొనుగోలు చేయడానికి వచ్చిన వారు తమ వాహనాలను సైతం రోడ్డు పైనే నిలిపివేయడంతో ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించే వాహనదారులు పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఉదయం సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఇదిలా ఉండగా గత ఏప్రిల్ నెల 26న శనివారం జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు హడావుడిగా కూల్చివేతలు చేపట్టి కొన్ని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. మరికొన్నింటిని చూసి చూడనట్లుగా వదిలివేశారు. దీంతో తూతూ మంత్రంగా కూల్చివేతలు చేపట్టారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసన్నల్లోనే:- కొందరు రోడ్డు ప్రక్కన డబ్బాలు ఏర్పాటు చేసుకొని ముందు భాగంలో రేకులు, తడకలతో షెడ్డు మాదిరిగా చేసుకుని తమ వ్యాపారానికి సంబంధించిన వస్తువులను సైతం రోడ్డు మీద వరకు పెట్టుకొని రోడ్డు వరకు ఆక్రమించుకుంటున్నారు. కుంట్లూరు రోడ్డులోని శ్రీ కృష్ణుని టెంపుల్ ప్రక్కన పుట్టగొడుగుల్లా వెలిసిన డబ్బాలను చూస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. ప్రతి మంగళవారం సాయంత్రం ఇక్కడ కూరగాయల సంత జరుగుతుంది. అసలే చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు, కూల్చివేతలు జరిపిన ఒకటి రెండు రోజుల వరకు మిన్నకుండిపోయిన కొందరు ఆక్రమణదారులు తరువాత తమ డబ్బాలను యధావిధిగా ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. జెసిబి తో తొలగించిన డబ్బాలను తిరిగి యధా స్థానంలో తీసుకువచ్చి యదేచ్ఛగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు అధికారుల అండదండలు ఉన్నాయా? లేక ఎవరి ఒత్తిళ్లకైనా తలొగ్గుతున్నారా? అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై శాశ్వత చర్యలు తీసుకోరా?:- గతంలోనూ జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం తిరిగి కొన్ని రోజుల్లోనే మళ్లీ వ్యాపారాలు కొనసాగించడం షరా మామూలుగా జరుగుతూనే ఉంది. అయినా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలో జిహెచ్ఎంసి అధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. మేము అక్రమ నిర్మాణాలు ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేసుకుంటే అధికారులు తూ తూ మంత్రంగా కూల్చివేస్తారని,రెండు రోజుల తర్వాత తిరిగి అంతా మామూలే అనే ధీమా లో అక్రమ నిర్మాణదారులు ఉన్నారు. హయత్ నగర్ మెయిన్ రోడ్డు సమీపంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు కుంట్లూరు రోడ్డులో కొన్ని డబ్బాలను తొలగించకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా ఏర్పాటు చేసుకున్న డబ్బాలను నిర్మాణాలను కూల్చివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రాణ నష్టం జరిగితే తప్ప అధికారులు నిద్రమత్తు వీడరా:- ఇటీవల అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూరు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం పాలయ్యారు. బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు వచ్చిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసుకున్న డబ్బాలవల్ల రోడ్డు ఇరుకుగా మారి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని భావించి అప్పటికప్పుడు సంబంధిత అధికారులకు 24 గంటల్లోపు అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని ఆదేశాలు జారీ చేయడంతో అక్రమ నిర్మాణాలను తొలగించడం జరిగింది. మరి హయత్ నగర్ సర్కిల్ 3 టౌన్ ప్లానింగ్ అధికారులు మేల్కొని డబ్బాలను కూల్చి వేస్తారా? లేక మరికొన్ని ప్రాణాలను బలిపెట్టే వరకు వేచి చూస్తారా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాల కూల్చివేత మూన్నాళ్ళ ముచ్చటే అంటూ ముందే చెప్పిన ప్రజా జ్యోతి రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా ఏర్పాటు చేసుకున్న అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు జెసిబి సాయంతో కూల్చివేశారు. ఇదే విషయాన్ని మరుసటి రోజు ప్రజా జ్యోతి దినపత్రికలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు మూన్నాళ్ళ ముచ్చటేనా అంటూ అనుమానం వ్యక్తం చేస్తూ వార్తా కథనాన్ని ప్రచురించడం జరిగింది. రోడ్డు మీదనే సూచిక బోర్డులు:- రోడ్డు పక్కన దుకాణాలు ఏర్పాటు చేసుకున్న కొందరు వ్యాపారులు తమ వ్యాపారానికి సంబంధించిన సూచిక బోర్డులను సైతం రోడ్డుపైనే ఏర్పాటు చేస్తుండడంతో అసలే ఇరుకుగా ఉన్నా రోడ్డు మరింత ఇరుకుగా మారి రోడ్డుపై రాకపోకలు కొనసాగించే వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు డబ్బాలు, అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకుంటారో లేదో వేచి చూడాలి మరి.

**రోడ్డు పక్కన అక్రమంగా ఏర్పాటు చేసుకున్న డబ్బాలను తొలగిస్తాం :** కుంట్లూరు రోడ్డు లోని అక్రమ నిర్మాణాలకు సంబంధించి తమ సిబ్బందికి తెలియజేస్తాము,డబ్బాలు ఏర్పాటు చేసుకున్న వారికి వాటిని తొలగించుకోవాలని నోటీసులు అందజేసి,రెండు మూడు రోజులు గడువు ఇస్తామని,అప్పటికి కూడా వారు స్వచ్ఛందంగా డబ్బాలను తొలగించుకోకపోతే స్పెషల్ డ్రైవ్ చేపట్టి డబ్బాలను తొలగిస్తాము.

**విజయలక్ష్మి టౌన్ ప్లానింగ్**
**ఏసిపి హయత్ నగర్ సర్కిల్ 3**

## బీసీలకు 42% రిజర్వేషన్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాహుల్, రేవంత్ చిత్రపటాలకు పాలాభిషేకం



**కుత్బుల్లాపూర్ జులై 11(ప్రజాజ్యోతి) :** లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆశయ సాధనలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సోదరులకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కేబినెట్ సమావేశంలో తీర్మానం చేసిన సందర్భంగా రాహుల్ గాంధీ మరియు రేవంత్ రెడ్డి చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న జటీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి గారు, బడంగ్పేట్ మాజీ మేయర్ పారిజాత నరసింహ రెడ్డి, మాజీ శాసన సభ్యులు సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దుర్గం భాస్కర్, ఎపి మిథున్ రెడ్డి, పీసరి మహేందర్ రెడ్డి, అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ,మార్కెట్ యార్డ్ చైర్మన్ నరసింహ యాదవ్ మరియు జిల్లా ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్‌ల చట్టం అమలు హర్షనీయం......

**- కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్**



**తిరుమలగిరి జూలై 11 (ప్రజాజ్యోతి) :** 2018 బిసి రిజర్వేషన్‌ల చట్టాన్ని సవరించి ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్‌లు బిసిలకు అమలు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించడంతో రాష్ట్రంలోని బిసిలకు మంచి రోజులు వచ్చాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సంతోషం వ్యక్తం చేసారు. కంటోన్మెంట్ బోర్డు 3వ వార్డు అన్నా నగర్ చౌరస్థలో టిపీసీసీ కార్యదర్శి ఎస్ రాజేష్ యాదవ్ ఆధ్వర్యంలో బిసి లకు 42శాతం రిజర్వేషన్ లకై రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడంతో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే,సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతన రిజర్వేషన్ లు అమలు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బద్రీనాథ్ యాదవ్,మారుతి గౌడ్,అన్నానగర్ మురళి,మహేష్,నగేష్ యాదవ్,బాబురావు,సంతోష్ యాదవ్,మురళి ముదిరాజ్,శాంసన్ రాజు,గిరి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తా

**- ఇద్దరు కూతుళ్ళను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఉపాధ్యాయురాలు కావేరి**
**- అభినందించిన తాండూర్ మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్**



**తాండూర్ జులై 11ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం మల్కాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు తన ఇద్దరు కూతుళ్లు భవిష,అక్షర లను ప్రభుత్వం పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళితే జిల్లాలోని కోడంగల్ మండలం ఎల్కచర్ల తండా ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు కావేరి తన ఇద్దరు కూతుళ్ళను తాండూర్ మండలం మల్కాపూర్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబ్య నాయక్ సమక్షంలో ఒకటవ తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబ్య నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం గ్రామీణ ప్రాంతాల్లో నివాసముండే పిల్లలు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం పొందుతారు. కానీ ఇక్కడ మా తోటి ఉపాధ్యాయురాలు మాపైన మరింత బాధ్యతను పెంచే విధంగా మా పాఠశాలలో తన ఇద్దరు కూతుళ్ళ చేర్పించి మా ఉపాధ్యాయ వర్గానికే ఆదర్శమయ్యారన్నారు. చదువు నేర్పించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంత కీలకంగా ఉంటుందో తల్లిదండ్రులు కూడ తమ పిల్లలను పాఠశాలకు పంపించడంలో అంతే కీలకమన్నారు. చదువు నేర్పిస్తాం అనే నమ్మకం మా పైన ఉంది కావున పిల్లలు ఎవరైనా మా పిల్లలు లాగానే భావిస్తాం అనేదానికి మా ఉపాధ్యాయురాలే ఆదర్శమన్నారు. ఇకముందు కూడా ప్రభుత్వ పాఠశాలలపై మరింత విశ్వాసం నమ్మకం పెంచేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇతర శాఖల అధికారులు కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామని గుర్తు చేశారు. ఓ ఉపాధ్యాయురాలు ప్రభుత్వ పాఠశాలలో తన ఇద్దరు కూతుళ్లను చేర్పించడంతో తాండూరు మండల విద్యాధికారి వెంకయ్య గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు చంద్రకాంత్,అంజమ్మ, యూసుఫ్, జ్యోతి, పరమేశ్వరి, రవి, గంగాధర్, మనీష్ ఉన్నారు.

# ఘనంగా ఆషాడ పాడ్యమి కుంకుమ పూజలు

జగిత్యాల టౌన్, జులై 11, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఆషాడ పాడ్యమి సందర్భంగా 2025 జులై 11శుక్రవారం రోజున మహిళలచే కుంకుమ పూజలు శ్రీ



సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.మాతలు అమ్మ వారికి ఒడిబియ్యంసమర్పించారు కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయపూజారిఆశీర్వచనములతో సత్కరించారు.
ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, అర్చకులు చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు లత, స్వాతి, గీత, జయశ్రీ, శ్రీనిజ, సంధ్య, సుజాత, దేవ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్ జులై 11,ప్రజా జ్యోతి
జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో విలేకరుల




సమావేశంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అనంతరం స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్,విద్య ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపగా పార్టీ కార్యాలయం లో స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు.
వెంట జగిత్యాల నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా హరీష్, సాజిద్

మెట్ పల్లి ప్రతినిధి, జులై 11, ప్రజా జ్యోతి:

జగిత్యాల జిల్లా టి యు డబ్ల్యూ జె ( ఐ జే యు ) ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గంలో మెట్పల్లి పట్టణానికి చెందిన భాషెట్టి హరీష్, సాజిద్ పాషా ఇరువురు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మెట్పల్లి ప్రెస్ క్లబ్





అధ్యక్షుడు బూరం సంజీవ్ ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్ గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్. గౌరవ సలహాదారుడు దాసం కిషన్ ఉపాధ్యక్షుడు జంగం విజయ్ లు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కార్యవర్గంలో మా ప్రెస్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మాకు చాలా సంతోషం జర్నలిస్టుల సమస్యలను జిల్లా కార్యవర్గ దృష్టికి తీసుకుపోవడానికి మాకు అవకాశం ఇచ్చినందుకు జగిత్యాల జిల్లా కార్యవర్గానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీష్, సాజిద్ మాట్లాడుతూ మాకు జగిత్యాల జిల్లా కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించిన మా మెట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు గౌరవ అధ్యక్షునికి గౌరవ సలహాదారులకు టి డబ్ల్యూ జె (ఐ జే యు) ప్రింట్ మీడియా మెట్పల్లి కార్యవర్గ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ జర్నలిస్టుల హక్కుల సాధన కొరకు కృషి చేస్తామని తెలియజేశారు.

# మానవత్వాన్ని చాటుకున్న పోలీస్

మెట్ పల్లి ప్రతినిధి, జులై 11,ప్రజా జ్యోతి:
కోరుట్ల పట్టణంలోని కేశవ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రమ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఎబి పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఎనుగందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించగా మెట్పల్లి పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో రైటర్ గా విధులు నిర్వహిస్తున్న ఉత్కం మారుతి గౌడ్ కి సమాచారం తెలుపగ మారుతి గౌడ్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. మారుతి గౌడ్ వారం క్రితమే తనది ఎబి పాజిటివ్ రక్తం అని ఎవరికైనా అవసరం ఉంటే ఫోన్ చెయ్యమని చెప్పారు. శుక్రవారం రక్తం అత్యవసరం అని ఫోన్ చేయగానే వెంటనే స్పందించి రక్తం ఇవ్వడం జరిగింది. అత్యవసర సమాయంతో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన మారుతి గాడ్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, మెట్పల్లి సీఐ అనిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.



# చిన్న పెద్దా అందరు కోరుకునేది గెలుపు

జగిత్యాల రూరల్, జులై11,ప్రజాజ్యోతి:
మనం ఏ పని చేసిన గెలవాలనేది ముఖ్యమైన లక్ష్యంగ ఉంటుంది. గెలుపుకు మరో మాట కూడా ఉంది అదే విజయంఅది ఒక చదువులో కావచ్చు ఆటలో కావచ్చు వ్యాపారంలో కావచ్చు మరి దేనిలోనైనా కావచ్చు. అయితే అది అనుకున్నంత సులువుగా జీవితంలో చాల మందికి లభించదు. మనం ఎంతో బాగా కష్టపడి విజయం కోసం ప్రయత్నించినా చాలసార్లు చాలామంది కి విజయం దక్కకపోవచ్చు. అంతే కాదు అపజయం అంటే ఓటమి ఎదురు పడవచ్చు. అంత మాత్రాన దిగులు పడడం బాధపడడం విరక్తి చెందడం చెయ్యకూడదు ఒక్కసారి మీ పసితనాన్ని గుర్తు చేసుకోండి. మీరు మీ తల్లితండ్రులని అడగవచ్చు. బోర్లాపడడానికి ఎన్నోసార్లు ప్రయత్నించి విజయం సాధించారుగా అలాగే నడక కూడా ఎన్నో సార్లు పడి లేచి దెబ్బలు తగిలించుకుని నడక నేర్చుకుంటాం. ఒక్కసారి ఆలోచించండి మీకు ఏమితెలియనప్పుడు మీకు మీకే తెలియని పట్టుదలతో కృషి చేసి విజయం సాధించారు. కారణం అప్పుడు కేవలం మీ ఆశయం ఒకటే. మరిప్పుడు మీరు పెద్దవాళ్లయ్యారు ఎన్నో పనులు బాధ్యతలు ఉంటాయి అయినా మనం సాధించాలి అనుకున్న విషయాన్నీ మనసులో ఉంచుకుని ప్రయత్నిస్తే అపజయాలని విజయానికి మెట్లుగా భావిస్తే ఎప్పటికైనా ఒకనాటికి విజయం మీసొంతం అవుతుంది
తరువాత విజయం సాధించడానికి పెద్ద అవరోధం భయం. జీవితంలో భయపడేది చావుకే దానికే మీరు భయపడనప్పుడు మీరిక దేనికి భయపడక్కరలేదు. కాబట్టి భయపడడం మాని ధైర్యం గ ఉండడం నేర్చుకోండి లేదా అలవాటు చేసుకోండి. పిరికితనం ధైర్యం లేని వాన్ని విజయం లేదా గెలుపు ఎప్పుడు వరించదు.గెలుస్తామన్న నమ్మకం మీమీద మీకు ఉండాలి. దీన్నే ఆత్మవిశ్వాసంగా చెప్పుకోవచ్చు చాలామంది ఒకటి రెండు ఖాళీలు ఉన్న ఉద్యోగాలకు అస్సలు అప్లికేషన్ పెట్టరు. ఎందుకంటే ఒక్క ఉద్యోగమో రెండు ఉద్యోగాలో ఉంటే అవి మనకేమి వస్తాయి మనకెవరిస్తారు అని అపనమ్మకంతో. కానీ ఒక్కవిషయం మీకు కావలసింది మీరు చెయ్యవలసింది కేవలం ఒకే ఉద్యోగం రెండు ఉద్యోగాలు మీరు చెయ్యలేరుగా అని పాజిటివ్ థింకింగ్ తో ఆలోచించి ఆ ఉద్యోగానికి అప్లై చెయ్యాలి. అది మీకే రావచ్చుకదా.



లిఅలాగే వ్యాపారం చేయాలనుకునే వాళ్ళు తమదగ్గర తగినంత డబ్బు లేదని వ్యాపారం చెయ్యరు అది చాల తప్పు. మీకు వ్యాపారం మీద సరైన అవగాహన ఉన్నప్పుడు తక్కువ డబ్బుతో చిన్నగా కూడా వ్యాపారం ప్రారంభించి విజయం సాధించవచ్చు. ఎక్కువ పెట్టుబడి అవసరం లేని వ్యాపారాలు చాలానే ఉన్నాయి నేడు ప్రముఖ వ్యాపారవేత్తలు నాడు అతి చిన్న స్థాయిలో వ్యాపారాన్ని ప్రారంభించిన వారే. ఉదాహరణకు క్రేన్ వక్కపొడి ఇంటింటికి తిరిగి వక్కపొడి అమ్మి పట్టుదలతో కష్టపడి శ్రమించి నేడు వక్కపొడి వ్యాపారంలో పోటీ అనేది లేకుండా ఏక ఛత్రాదిపత్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్ధిల్లుతోంది క్రేన్ బ్రాండ్ వక్కపొడి. ఇలా చెప్పుకుంటూపోతే సక్సెస్ అయిన చాల వ్యాపారాలే ఉన్నాయి.
ఇంకొంతమంది దగ్గర కావలసినంత డబ్బు ఉంటుంది కానీ ధైర్యం లేక డబ్బు పోతుందన్న భయంతో వ్యాపారాలు చెయ్యరు. ఏదో గవర్నమెంట్ లేదా ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ బ్రతికేస్తున్నారు. నిజం చెప్పాలంటే డబ్బు సంపాదించాలని కోరిక ఉంటుంది కానీ ప్రయత్నించరు కష్టపడేవారికి దృఢసంకల్పం ఉన్నవాళ్ళకి నిరంతరం కొత్తకొత్త ఆలోచనలు చేసి అమలుపరిచేవారికి సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని తెలివిగా పరిష్కరించేవారికి గెలుపు విజయం నల్లేరు మీద నడకే కదా

# పది ఏండ్లలో బిఆర్ఎస్ పాలనలో లో చేసింది శూన్యం...

- నియోజకవర్గంలో నవోదయ స్కూల్ ఇచ్చింది బిజెపి
- అభివృద్ధి కి నిధులు కేంద్రం ఇచ్చినవే..
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఆత్మ విమర్శ చేసుకోవాలి
- బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు

మెట్ పల్లి ప్రతినిధి, జులై 11, ప్రజా జ్యోతి :
తెలంగాణ ఏర్పాటు నుండి నుంచి బి ఆర్ ఎస్ పది సంవత్సరాలు పాలించింది. కోరుట్ల నియోజకవర్గంలో ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీ తెరిపించలేకపోయింది, చెరుకు రైతులు కొన్ని సంవత్సరాలుగా ధర్నాలు, రాస్తారోకోలు చేసిన ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేకుండా ప్రజా సమస్యల్ని గాలికి వదిలి పది సంవత్సరాలు



కాలయాపన చేసింది బిఆర్ఎస్ పార్టీ అని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘుఅన్నారు. పట్టణంలోని ఆయన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గురువారం మల్లాపూర్ మండల కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశంలో మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గనికి నిజామాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మపురి అరవింద్, బిజెపి ప్రభుత్వం ఏం చేసింది అని అడగడం విడ్డూరంగా ఉందని అన్నారు. టిఆర్ఎస్ పాలన పది సంవత్సరాల తో పాటు ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి కేంద్ర ప్రభుత్వం నిధులనే ఖర్చు చేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పసుపు బోర్డు తెచ్చింది ధర్మపురి అరవింద్ కృషితోనే అని,కోరుట్ల నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరిగిన అవి కేంద్ర ప్రభుత్వం నిధులే అని , కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆత్మ విమర్శ చేసుకోవాలని అని డాక్టర్ చిట్నేని రఘు అన్నారు.

# ఘనంగా ఐపీఎస్ పాఠశాలలో గోరింటాకు సంబరాలు....

సుల్తానాబాద్, జులై 11 ( ప్రజా జ్యోతి) :
సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకోని గోరింటాకు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా చేతులకు గోరింటాకు పెట్టుకుని విద్యార్థినిలు, ఉపాధ్యాయురాళ్లు సందడి చేశారు.ఈ మేరకు ఆషాఢ మాసంలో గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు ఉపాధ్యాయురాళ్లు వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ ఆషాఢ మాసంలో ప్రతీ ఏటా ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ఆషాడ మాసంలో మహిళలు జరుపుకునే ఒక సాంప్రదాయ వేడుక అని.ఈ వేడుకలో మహిళలు గోరింటాకును చేతులకు, కాళ్లకు పెట్టుకుంటారని. ఇది ఒక సాంస్కృతిక, ఆరోగ్యపరమైన ఆచారమని,ఆషాడ మాసంలో వచ్చే వర్షాల




వల్ల వాతావరణం చల్లగా మారుతుంది.ఈ సమయంలో గోరింటాకు పెట్టుకోవడం వలన చర్మవ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని అన్నారు. శరీరంలోని వేడిని తగ్గించడానికి,చల్లదనాన్ని అందించడానికి గోరింటాకు ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఘనంగా కేంద్ర సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

ప్రజా జ్యోతి జులై 11
భారతీయ జాతీయ జనతా పార్టీ సైదాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారి జన్మదిన వేడుకలను మండల శాఖ అధ్యక్షులు దంచనల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందిమండల అధ్యక్షులు మాట్లాడుతూ సంజయ్ అన్న జన్మదిన పురస్కరించుకొని ఈరోజు మండల కేంద్రంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని రానున్న రోజుల్లో సంజయ్ అన్న ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు
సంజయ్ అన్న జన్మదిన పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 20వేల సైకిల్ పంపిణీ కార్యక్రమం కూడా ప్రారంభించడం జరిగింది. త్వరలో మన మండల్ లో కూడా సైకిల్ కార్యక్రమం పంపిని కార్యక్రమం ఉంటుందని పేర్కొనడం జరిగింది
ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వీరమల్లు రవీందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్



జంపాల సంతోష్, మాజి సర్పంచ్ ముత్యాల రమణారెడ్డి, సీనియర్ నాయకులు వీరారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి గారు, ,న్యాయవాది వడ్లకొండ రవికుమార్ రెడ్డి,గోపాల్ రెడ్డి కొలిపాక తిరుపతి నెల్లి శ్రీనివాస్ కిరణ్ గాజుల రమేష్ సుదర్శన్ రాములు తిరుపతి రెడ్డి కొల్ల మధు సతీష్ సాగర్ సత్యం, పాల్, కుమార్ యువ మోర్చా నాయకులు చిక్కుల కిరణ్ భరద్వాజ కత్తుల శ్రీనివాస్ రఘు ప్రవీణ్ ఆనంద్ కార్తీక్ రాజు బండి ఓదేలు మధుకర్ నవీన్ రవికుమార్ మహేందర్ శ్రీనాథ్ సురేష్ ఆనంద్ యాదగిరి రాజెశ్వరరావు తదితరులు పాల్గొనడం జరిగింది

# బీసీలకు ఆనందకరం

మెట్ పల్లి ప్రతినిధి, జూలై 11, ప్రజా జ్యోతి:

రాహుల్ గాంధీ జోడో యాత్రలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేస్తామని మాట ఇచ్చినా సందర్భంగా గురువారం రోజున జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆమోదం తెలపడం జరిగినది. బీసీ విద్యార్థి జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి నరేంద్ర మాట్లాడుతూ ధన్యవాదములు స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపరిస్తే బీసీలు రాజకీయపరంగా బలపడతారు కావున దీన్ని త్వరలోనే అమలుపరచాలి కోరుకుంటున్నాను, ఈ కార్యక్రమంలో పుప్పాల రవి, విక్రమ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ లో ఘనంగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

కరీంనగర్ బ్యూరో,జూలై 11, (ప్రజాజ్యోతి)
సామాన్య కార్యకర్త, కార్పొరేటర్ స్థాయి నుండి కేంద్ర మంత్రిగా బండి సంజయ్ కుమార్ ఎదగడం కరీంనగర్ జిల్లాకు చాలా గర్వకారణమని బీజేపి నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం రోజు భాజాపా శ్రేణులు నగరంలో కేకులు కట్ చేసి పలు సమాజిక కార్యక్రమాలు చేపట్టి. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సంబరాలు చేశారు. ఇందులో బాగంగా బీజేపి నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు భగత్ నగర్ క్యాంపు కార్యాలయం వద్ద బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. డివిజన్ మహిళలు, ప్రజలతో కలిసి క్యాంపు కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. స్థానిక మహిళలు ప్రజలకు వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలను పంపిణీ చేసి. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం కరీంనగర్ నగరంలో బీజేపి శ్రేణులు చేపట్టిన వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదానం, అన్నధానం కార్యక్రమాలను ప్రారంభించారు. నగరంలోని 32 వ డివిజన్ గిద్దెపెరుమాండ్ల దేవాలయం సమీపంలో బీజేపి నాయకులు విజయ్ ఆద్వర్యంలో నిర్వహించిన రక్తదానం శిబిరం లో మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభం చేశారు. ఈ శిబిరం లో పలువురు బీజేపి కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు. రక్తదానం శిబిరం చేపట్టి రక్తదానం చేసిన బీజేవైఎం నాయకులను అభినందించారు. మరో వైపు సుభాష్ నగర్ లో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద మాజీ కార్పోరేటర్ చిగురు రవిందర్ ఆద్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లొ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. అనంతరం తెలంగాణ చౌక్ లో భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో జరిగిన వేడుకల్లో అధ్యక్షులు కృష్ణారెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు భారీ కేక్ కట్ చేసి.టపాసులు కాల్చుతూ సంబరాలు చేశారు. అనంతరం గిరిజన విభాగం ఆద్వర్యంలో జరిగిన వేడుకల్లో లంబాడి సోదరిమనులతో కలిసి జన్మదిన సంబరాలు చేశారు. మరో వైపు హౌజింగ్ బోర్డ్ బోట్ జంక్షన్ వద్ద ఈస్టు జోన్ లో కచ్చకాయల రాజు ఆద్వర్యంలో జరిగిన వేడుకల్లో కేక్ కట్ చేసి అన్నదానం చేశారు.అనంతరం టవర్ సర్కిల్ ప్రాంతంలో మాజీ కార్పోరేటర్ వంగల శ్రీదేవి పవన్ ఆద్వర్యంలో చేపట్టిన వేడుకల్లో కేక్ కట్ చేసి. అన్నదానం చేశారు. అనంతరం సౌత్ జోన్ ఆద్వర్యంలో భగత్ సింగ్ విగ్రహం వద్ద బీజేపి



నాయకులు నాంపెల్లి శ్రీనివాస్ ఆద్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి అన్నధానం చేశారు. ఈ సందర్భంగా బీజేపి నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వం భాజాపా శ్రేణులంతా సంఘటితంగా ఉండి రాబోయే రోజుల్లో కరీంనగర్ బల్దియా పై కాషాయం జెండా ఎగరవేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. పెద్దలు బండి సంజయ్ కుమార్ ఒక సామాన్య కార్యకర్తగా కార్పోరేటర్ పదవి చేపట్టి. తాను ప్రాతినిధ్యం వహించిన డివిజన్ లో ప్రజలకు ఎన్నో సేవలు అందించారని తెలిపారు. అదే స్పూర్తితో కార్పోరేటర్ స్థాయి నుండి రెండు పర్యయాలు కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా మోది ప్రభుత్వం లో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి హెూదాలో దేశ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సేవలు అందిస్తుండటం కరీంనగర్ జిల్లాకు గర్వకారణం అన్నారు. పార్లమెంటు సభ్యునిగ కరీంనగర్ నగరానికి స్మార్ట్ సిటి, అమృత్ పథకాల ద్వారా నిధులు తెచ్చి నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంలో బండి సంజయ్ కుమార్ పాత్ర చాలా గొప్పదని కొనియాడారు. అంతే కాకుండా బండి సంజయ్ కుమార్ రాబోయే రోజుల్లో కేంద్ర మంత్రి హెూదాలో కరీంనగర్ తొ పాటు తెలంగాణ రాష్ట్రానికి ఒక దిక్సూచిగా మారాలన్నారు. తెలంగాణ రాష్ట్రం లో భాజాపా అధికారంలోకి వచ్చేలా బండి సంజయ్ కుమార్ తన కర్తవ్యం పోషించేలా భగవంతుడు, అమ్మవారు శక్తి సామర్థ్యాలను ప్రసాదించాలన్నారు. వారి నాయకత్వం భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టి తెలంగాణ రాష్ట్రం లో పార్టీ అధికారం లోకి వచ్చేలా అమ్మవారి దివేనలు ఉండాలని కోరారు. బండి సంజయ్ కుమార్ కు భగవంతుడు ఎల్లప్పుడు ఆయురాగ్యాలను ప్రసాదించాలని కోరుతూ.... జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, బీజేవైఎం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమ లక్ష్యం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జూలై 15 నాటికి ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తి చేసి నివేదిక అందించాలి
- 100 శాతం విద్యార్థులకు ఆధార్ నెంబర్ జనరేట్ అయ్యేలా చూడాలి
- 95 శాతం పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా విద్యార్థుల హాజరు లక్ష్యంగా కృషి
- విద్యాశాఖపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమ లక్ష్యంగా విద్యాశాఖ పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షించారు.విద్యార్థులకు ఏకరూప దుస్తులు,పాఠ్య పుస్తకాల పంపిణీ,ఎఫ్.ఆర్.ఎస్. అమలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అభివృద్ధి పనులు, ఎఫ్.ఎల్.ఎన్. పురోగతి తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యాశాఖపై ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, మౌళిక సదుపాయాల కల్పన, హెచ్ఆర్ పై పెట్టే ఖర్చుకు తగిన ఫలితం సాధించేలా పని చేయాలని,ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన పిల్లలకు మంచి విద్యా ప్రమాణాలు అందాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పంపిణీ చేసిన ఏకరూప దుస్తులు,పాఠ్య పుస్తకాల వివరాలను ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జూలై 15 నాటికి ప్రతి విద్యార్థికి రెండవ జత దుస్తులు, పాఠ్య పుస్తకాల




పంపిణీ పూర్తి చేసి వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. పాఠశాలల తనిఖీ సమయంలో విద్యార్థులు యూనిఫామ్ వేసుకోని పక్షంలో చర్యలు తీసుకుంటామని అన్నారు.పాఠశాలలో కొత్తగా చేరిన పిల్లలకు అవసరమైన వర్క్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మండలాల వారీగా ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల ఇండెంట్, ఇప్పటి వరకు మనం చేసిన పంపిణీ వివరాలు స్పష్టంగా నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు.పాఠశాలలో చేపట్టిన ఎన్రోల్ మెంట్,మౌళిక వసతుల కల్పన వివరాలు యూ.డి.ఐ.ఎస్.ఈ. లో మండల విద్యా శాఖ అధికారులు అప్ డేట్ చేయాలని అన్నారు. మండలాల వారీగా విద్యార్థులకు అవసరమైన బర్త్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు అప్ డేట్ యుద్ధ ప్రాతిపదికన చేసేందుకు సి.ఎస్.సి. ద్వారా క్యాంపు పెట్టాలని అన్నారు.జూలై 18 నుంచి మండల స్థాయిలో ఆధార్ అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేయాలని,ముందుగానే ఈ క్యాంపుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించి, ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఆధార్ కార్డు అప్ డేట్ అయ్యేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు ఆధార్ అప్ డేట్ చేసిన తర్వాత 100 శాతం అపార్ జనరేట్ చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో 71 శాతం ఎఫ్.ఆర్.ఎస్(ఫేస్ రికగ్నిషన్ సిస్టం) ద్వారా ఉ పాధ్యాయుల, విద్యార్థుల నమోదు జరుగుతుందని అన్నారు.జీరో ఎఫ్ఆర్ఎస్, లో అటెండెన్స్ ఉన్న పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, జిల్లా వ్యాప్తంగా కనీసం 95 శాతం ఎఫ్.ఆర్.ఎస్.విద్యార్థుల హాజరు శాతం ఉ ండాలని కలెక్టర్ ఆదేశించారు.విద్యార్థులు పాఠశాలలకు 3 రోజులు రాని పక్షంలో పాఠశాల నుంచి ఫాలో అప్ చేయాలని అన్నారు. హెడ్ మాస్టర్ ప్రత్యేక చొరవ కారణంగా రాబోయే 7 రోజులలో ఎఫ్.ఆర్.ఎస్.గణనీయంగా పెరగాలని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన మౌళిక వసతుల కల్పన పెండింగ్ పనులపై రిపోర్ట్ అందించాలని అన్నారు.పాఠశాలలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించి పనులు పూర్తయినట్లు హెడ్ మాస్టర్,ఎస్.ఎం.సి. చైర్మన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సంతకాలు పెడితేనే పూర్తి స్థాయిలో చెల్లింపులు జరుగుతాయని అన్నారు.పాఠశాలలో పెండింగ్ ఉన్న మైనర్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మనం పెట్టే డబ్బులు పూర్తి స్థాయిలో ఉ పయోగపడేలా హెడ్ మాస్టర్ పకడ్బందిగా పర్యవేక్షణ చేయాలని అన్నారు.మన ఊరు మన బడి లో పెండింగ్ ఉన్న పెద్ద పనులు వివరాలతో రిపోర్ట్ అందించాలని అన్నారు.ప్రతి విద్యార్థికి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమ లక్ష్యంగా పని చేయాలని అన్నారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తన పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ అవసరమైన ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు. ప్రతి నెల కాంప్లెక్స్ పరిధిలో విద్యా ప్రమాణాలు మెరుగుదలపై సమీక్షలు జరగాలని, దీనికి ప్రత్యేకంగా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు హాజరవుతారని తెలిపారు. పిల్లలు వర్క్ బుక్ ఉ పయో గిస్తున్నారా లేదు చూడాలని అన్నారు. పిల్లలకు తెలుగు, ఆంగ్లం చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం రావాలని, అదే విధంగా బేసిక్ మ్యాథ్స్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే మూడు నెలల పాటు యుద్ధ ప్రాతిపదికన 3వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు పదాలు చదవడం స్కిల్ పెంచడంపై శ్రద్ధ పెట్టాలని అన్నారు.ఎఫ్.ఎల్.ఎన్. క్రింద ఖమ్మం జిల్లాలో పాఠశాలల్లో విజయవంతంగా అమలు చేసి బెస్ట్ ప్రాక్టీసెస్ డాక్యుమెంట్ చేస్తూ డిసెంబర్ నాటికి బుక్ తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి భవిత సెంటర్ లో అవసరమైన కనీస వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.సత్యనారాయణ ,సీఎంఓ రాజశేఖర్, ఈఈ ఆర్ అండ్ బీ ఎం. పవార్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు మొక్కలు జీవనాధారం... ఎస్ ఐ .అశోక్.

సత్తుపల్లి జూలై11(ప్రజా జ్యోతి).

గుడిపాడు రోడ్డులో గల త్రివేణి పాఠశాలలో శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా త్రివేణి పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి ఎస్ ఐ అశోక్ విచ్చేసి, పాఠశాల ఆవరణలో విద్యార్థుల తో కలిసి మొక్కలు నాటారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కలు పెంపకం ఎంతో ప్రాముఖ్యత గలదని, ప్రతి విద్యార్థి విధిగా మొక్కలను నాటి సంరక్షించాలని తెలిపారు. మానవ మనుగడకు మొక్కలు కీలకమైనవని, అంతరించిపోతున్న అడవులను కాపాడటం, పచ్చదనాన్ని పెంచటం,ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, పుట్టినరోజుకు,ప్రత్యేకమైన రోజుకు ఓ మొక్కని గుర్తుగా నాటి,సంరక్షిస్తే మన ప్రాణవాయువుకి ఇబ్బంది ఉండదని అన్నారు.
ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, క్యాంపస్ ఇంచార్జ్ వంశీ, వైస్-ప్రిన్సిపాల్ పద్మ హైస్కూల్ ఇన్ చార్జ్ పవన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**హరితా హారం సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి.ఆర్.జ్. మురళి కృష్ణ, విద్యార్థిని విదార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.**

## సఫాయిల సేవలకు సలాం... డాక్టర్ మట్టా.

సత్తుపల్లి జూలై11(ప్రజా జ్యోతి).

మున్సిపాలిటీ 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ నరసింహ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్టాతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైనారు. ఈ







సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు. అనంతరం పలువురు పారిశుద్ధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేని అని,వారికి ఎన్ని సేవలు చేసినా, ఎన్నో ప్రయోజనాలు కల్పించినా చాలా తక్కువే అన్నారు. వారికోసం ప్రతి నెల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి,వారి ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పట్టణ పరిశుభ్రత కోసం సిబ్బందిని పెంచామని, నిధులు కూడా తెప్పించామని,ఎక్కడా అభివృద్ధికి లోటు లేకుండా ఉందని తెలియజేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన తర్వాత అభివృద్ధి ధ్యేయంగా నిరుపేదల అభివృద్ధిగా,రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సాఫీగా నడిపిస్తున్నారని అన్నారు. పట్టణంలో గాని,పారిశుద్ధ్య కార్మికులకు గాని ఎటువంటి ఇబ్బందులు ఉన్నా కమిషనర్ కు, ప్రజా ప్రతినిధులకు తెలియజేసి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం హెచ్ వో తలారి సీతారాం, గంగారం పిహెచ్సి వైద్యులు అవినాష్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు,తోట సుజలా రాణి,చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు,కమల్ పాషా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాంతీయ ఇంటెలిజెన్స్ అధికారి రామోజీ రమేష్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రాంతీయ ఇంటెలిజెన్స్ అధికారి (ఉమ్మడి ఖమ్మం జిల్లా) రామోజీ రమేష్, శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా



కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇంటెలిజెన్స్ డిఎస్పీ యు. వెంకన్న బాబు, డీఎస్పీ ఇంటిలిజెన్స్ భద్రాద్రి కొత్తగూడెం,సిహెచ్.శ్రీనివాసరావు,వై.వి. ప్రసాద్ జోనల్ ఇన్స్పెక్టర్స్ ఖమ్మం, హరి సింగ్ జడ్ఎస్ఐ భద్రాద్రి కొత్తగూడెం,ఎం.శ్రీనివాసరావు ఏఎస్ఐ, విజయ్,హెచ్ సి తదితరులు వున్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబురాలు

ఇల్లందు, జులై 11, ప్రజాజ్యోతి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో భాగంగా బుధవారం ఇల్లందు మండలంలోని తిలక్ నగర్, విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీలలో రుద్రమదేవి, సాయిబాబా, రథసారధి, ఝాన్సీ గ్రామ సంఘాల పరిధిలో మహిళశక్తి సంబురాలను గ్రామ సమైక్యలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపియం దుర్గారావులు మాట్లాడుతూ 2024 సంవత్సరంలో సాధించిన ప్రగతి, 2025 సంవత్సరంలో సాధించవలసిన లక్ష్యాలు నిర్దేశించటం జరిగిందని, అందుకు తగిన కార్యాచరణ






రూపొందించుకోవాలని సూచించారు. సంఘాలలో లేని వారిని గుర్తించి మహిళలు, దివ్యాంగులు, వృద్ధులు, కిశోర బాలికలను కొత్తగా సంఘాలు ఏర్పాటు చేయాలని, సభ్యులందరికీ ప్రమాద బీమా లోన్ బీమా, పియంజెజెబివై, పియంఎస్బివై పథకాలలో నమోదు చేయించాలని పేర్కొన్నారు. సంఘాలలో నాయకత్వ మార్పిడి శిక్షణలు, అర్హత గల సంఘాలకు బ్యాంకు లింకేజీ, శ్రీనిధి రుణాలు ఇప్పించడం, అట్టి రుణాలకు వడ్డీ లేని రుణాలు వచ్చే విధంగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సూక్ష్మ వ్యాపార సంస్థలు, పాడి పశువుల యూనిట్లు, పౌల్ట్రీ కోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్స్, పాల ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు, సంచార వాహనాల చాపల విక్రయ కేంద్రాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, బడి పిల్లల యూనిఫామ్ కుట్టు కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, మహిళా సంఘాలకు ఉచిత ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్, పెట్రోల్ బంకులు స్వయం సహాయక సంఘ సభ్యులకు జీవనోపాధులు పెంపొందించడం, మునగ సాగు లబ్దిదారుల గుర్తింపు, లీఫ్ ప్లేట్స్ తయారీ, క్యాంటీన్, జీనోపాదులకు సంఘ సభ్యులను లబ్దిదారులుగా గుర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళలను సామాజికంగా ఆర్థికంగా స్వసక్తిగా ఎదిగే విధంగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ సిసి స్వర్ణలత, గ్రామ సంఘం అధ్యక్షురాలు రమణ, విఓఏలు నవ్య, ప్రమీల, వెంకటలక్ష్మి , సుల్తానా, స్వయం సహాయక శాఖ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా రిజర్వాయర్ రూప శిల్పి మీర్ అలీ నవాజ్ జంగ్ బహుదుర్ జయంతి

- ప్రాధాన్యత క్రమంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి
- వైరా రిజర్వాయర్ ఆయకట్టు లో వరి నాట్లు కు సాగు నీరు విడుదల చేయాలి
- బొంతు రాంబాబు రైతు సంఘం జిల్లా కార్యదర్శి
- ఇరిగేషన్ అధికారులకు వినతి

వైరా జూలై 11 ప్రజాజ్యోతి :

ప్రాధాన్యత క్రమంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం వైరా రిజర్వాయర్ రూప శిల్పి మీర్ అలీ నవాజ్ జంగ్ బహుదుర్ 148 జయంతి సందర్భంగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో రైతులు మీర్ అలీ నవాజ్ జంగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు లో వరి నాట్లుకు అవసరమైన సాగు నీరు విడుదల చేయాలి అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఏడు లక్షల



ఎకరాల సాగునీటి అవకాశం ఉన్న సీతారాం ప్రాజెక్ట్ రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు 100 సంవత్సరాల నాడే రైతులు అవసరాలు నిమిత్తం త్రాగునీటి అవసరాల నిమిత్తం మీరాలి నవాజ్జన్ హైదరాబాద్ సంస్థానంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి తెలంగాణ కాటన్ గా పేరుగాంచారని అన్నారు సీతారామ వైరా రిజర్వాయర్ అనుసంధానం రాజీవ్ లింకు కెనాల్ ద్వారా సంవత్సర కాలమైన గోదావరి జలాలు రాలేదని ప్రత్యామ్నాయ మార్గాల్లో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్ కు తరలించాలని కోరారు. పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ లో 17 అడుగుల నీటిమట్టం ఉందని, కృష్ణా పరివాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వరద నీరు వస్తుందని వైరా రిజర్వాయర్ ఆయకట్టు లో వరి సాగు దమ చేసి వద్దు చలే విధానం ఎక్కువ ఉందని వెంటనే సాగు నీరు పూర్తిస్థాయిలో అందించాలి అని కోరారు, అనంతరం ఇరిగేషన్ అధికారులు కు ప్రదర్శన గా వెళ్ళి వినితి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో, పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు,పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నర్సయ్య, కురుకుంట్ల శ్రీనివాస రావు,హరి వెంకటేశ్వరరావు, సంక్రాంతి పురుషోత్తం, చింత నిప్పు చంద్రరావు, నల్లమల కోటేశ్వరరావు, వడ్లమూడి మధు , పాసంగుల పాటి చలపతిరావు, మాడపాటి వెంకట్, మాడపాటి రామారావు, మచ్చా కృష్ణమూర్తి,కామినేని రవి,చిత్తారు మురళి,యనమద్ది రామకృష్ణ, అమరనేని కృష్ణ,గోడ్ల లక్ష్మయ్య, మేదురి కృష్ణ మూర్తి, శీలం శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కాయకల్ప అవార్డుకు ఎంపికైన ఇల్లందు వైద్యశాల

ఇల్లందు, జులై 11, ప్రజాజ్యోతి:

2024-25 సంవత్సరానికి గానూ కాయకల్ప్ అవార్డుల ప్రకటనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఏరియా హాస్పిటల్ కు కాయకల్ప కమెండేషన్ అవార్డు లభించిందని సూపరిండెంట్ హర్షవర్ధన్ తెలిపారు. అసెస్మెంట్ కి వెళ్లిన కూడా మొదటిసారికే క్వాలిఫై అవడం చాలా అరుదైన విషయమన్నారు. సహజంగా ఉన్నత ప్రమాణాలు, సేవలు, తగినంత సిబ్బంది, నూతన ఆసుపత్రి భవనం ఉన్నవారికే ఈ అవార్డు వచ్చే అవకాశం ఉంటుందని, పూర్తి స్థాయిలో ఆసుపత్రి భవనం, సిబ్బంది లేనప్పటికీ ఉన్న సిబ్బంది బాగా కష్టపడి కాయకల్ప పరీక్ష ఎదుర్కొని విజయవంతం చేశారని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సహకారం, డీసీహెచ్ఎస్ ప్రత్యేక శ్రద్ధ, వైద్యశాల ఆర్ యంఓ రామ్ నివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఇల్లందు ఆసుపత్రి చరిత్రలో మొట్టమొదటి అవార్డు రావడం హర్షనీయమనీ తెలిపారు. మే 24న ఇల్లందు ఏరియా వైద్యశాలను కాయకల్ప బృందం సందర్శించడం జరిగిందని పేర్కొన్నారు. దక్కిందన్నారు. జిల్లాలో చర్ల వైద్యశాలకు సైతం ఈ అవార్డు రావడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ఇల్లందు ఏరియా




ఇప్పటివరకు కాయకల్ప అవార్డులకు ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల వెళ్లలేదని, మొదటి సారే ఈ అవార్డు రావడం సంతోషకరమన్నారు. అదేవిదంగా ఇల్లందు ఏరియా హాస్పిటల్ కు కమెండేషన్ పద్ధతిలో రూ. లక్ష ప్రైజ్ మనీ హాస్పిటల్ కు మొట్టమొదటిసారిగా ఇది దక్కినందుకు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, డిసిహెచ్ఎస్ డా. రవిబాబు ఇల్లందు వైద్యశాల సిబ్బందికి అభినందించారు.

## వంశీ చంద్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే

ఇల్లందు, జులై 11, ప్రజాజ్యోతి:

సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితుడు, స్థానిక, సంస్థగత ఎన్నికల ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డిని ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష ్పగుచ ్ఛం అ ందజేశారు. ఇల్లందు నియోజకవర్గ సమీకరణాలు, సంస్థగత పరిస్థితుల గురించి ఎమ్మెల్యే వివరించారు. ఈ కార ్యక్రమ ంలో



ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, ఇల్లందు, గార్ల, కామేపల్లి మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, ధనియాకుల రామారావు, గింజల నర్సిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఈసం లక్ష్మణ్, నాయకులు బండి ఆనంద్, దండుగుల శివ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల మహాసభలను జయప్రదం చేయండి

ఇల్లందు, జులై 11, ప్రజాజ్యోతి:

ఈనెల 14న జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఇల్లందు మండల 19వ మహాసభను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య కోరారు. శుక్రవారం మండలంలోని కొత్త పూసపల్లిలో పార్టీ కార్యకర్తలను కలిసి ఇల్లందు మండల మహాసభలకు సిపిఐ శ్రేణులు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖ కార్యదర్శి బొప్పిశెట్టి స త ్యనారాయ ణ , తెలంగాణ గిరిజన సమైక్య రాష్ట్ర నాయకుడు గూగులోత్ కృష్ణ, మండల సహాయ కార్యదర్శులు మంచాల వెంకటేశ్వర్లు, వడ్ల శ్రీనివాస్, ఆలయం రాఘ వేంద్రరావు, ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షుడు మోజేష్, సిపిఐ నాయకులు గుడిపల్లి భాస్కర్, సదానందం, మామిడి రవి, తాండ్ర లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## త్రివేణి లో వరల్డ్ పాపులేషన్ డే అవగాహన కార్యక్రమం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రపంచ జనాభా దినోత్సవంను ఈరోజు త్రివేణి స్కూల్లో విద్యార్థిని విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. జనాభా పెరగటం పట్ల ప్రజలు ఎదుర్కొంటున్న మరియు ఎదుర్కోబోతున్న సమస్యలను వాటి పరిష్కారాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి త్రివేణి డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం ద్వారా, ఐక్యరాజ్యసమితి జనాభా సంబంధిత




సవాళ్లను పరిష్కరించడం, స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం యొక్క ప్రపంచ ప్రాముఖ్యతను హైలైట్ చేయాలని కోరుకుంటుంది.కాలక్రమేణా, ప్రపంచ జనాభా దినోత్సవం దృష్టి జనాభా వృద్ధి నుండి మాతృ ఆరోగ్యం, పిల్లల సంక్షేమం, కుటుంబ నియంత్రణ వంటి విస్తృత సమస్యల వైపు మళ్లింది. మానవ హక్కులు,ముఖ్యంగా పునరుత్పత్తి హక్కులు,ఎంపికల గురించి మాట్లాడటానికి ప్రపంచ జనాభా దినోత్సవం ఒక వేదికగా మారింది అని తెలియజేశారు.ప్రపంచ వ్యాప్తంగా జనాభాకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవంను జరుపుకుంటారు. ప్రపంచ జనాభా 1987 జూలై 11న 5 బిలియన్లకు చేరుకున్న రోజును 'ఫైవ్ బిలియన్ డే'గా గుర్తించారు. ఈ సంఘటన నుంచి స్ఫూర్తి పొంది, ప్రపంచ బ్యాంక్‌లో సీనియర్ డెమోగ్రాఫర్ అయిన డాక్టర్ కె.సి. జకారియా ఈ సందర్భాన్ని ప్రపంచ జనాభా దినోత్సవంగా గుర్తించాలని ప్రతిపాదించారు అని ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్కూల్ లోని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ మరియు డ్రాయింగ్ కాంపిటీషన్లను నిర్వహించారు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మౌనం నుండి మహోగ్ర స్వరం వరకు మోదీ పాలనలో భారత విదేశాంగ వికాసం

**- దౌత్యంలో ధీరత.. అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు అగ్రస్థానం**

రాయపోల్, జూలై 11, ప్రజాజ్యోతి: రాయపోల్ జూలై 11 ప్రజా జ్యోతి ప్రాచీన భారతదేశం ఒకప్పుడు ప్రపంచానికి జ్ఞానబోధన చేసిన, సంస్కృతి, ధర్మం, సమతా విలువలు బోధించిన ఒక గొప్ప సమాజం. మన పురాణాల్లో, భగవద్గీతలో, ఉపనిషత్తులలో వసుధైక కుటుంబకం అనే భావన మనకి కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తుంది. అదే భారత ఆత్మ. కాని కాలగమనంలో, మనం ఆ స్థానాన్ని కోల్పోయాం. స్వతంత్ర భారతానికి ప్రాముఖ్యత ఉన్నా, అంతర్జాతీయ వేదికలపై మన స్వరం నిర్ధారితంగా వినిపించలేదు. మౌనంగా, స్వీయతలో మునిగిపోయిన విదేశాంగ విధానంతో మనం ప్రపంచ పోటీ పటములో వెనుకబడ్డాము. కానీ 2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రి పదవిలోకి వచ్చిన తర్వాత, దేశ విదేశాంగ విధానాన్ని శత్రుఘ్నుడి గదా లాంటి ఓ దృఢమైన ఆయుధంగా మార్చారు. ఇది ఒక దౌత్య మార్పు కాదు, ఇది దేశ గౌరవాన్ని తిరిగి స్థాపించిన సంస్కృతిక పునరుజ్జీవన గాథ. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన నాటి నుంచి ఆయన యొక్క ఆంతరంగిక దృక్పథం 'భారతం ఒక విశ్వశక్తిగా ఎదగాలి' అన్నదే. ఆయన దేశ పాలనను వ్యూహాత్మక సమగ్ర దౌత్య వ్యూహం గా మలిచారు. గత పాలకులచే నిర్లక్ష్యంగా చూడబడిన విదేశీ పర్యటనలు మోదీ పాలనలో ఒక కీలక విధానంగా మారాయి. ఆయన స్వయంగా దాదాపు 75 దేశాలను సందర్శించి, వ్యక్తిగత స్నేహ బంధాలు, వ్యాపార ఒప్పందాలు, భద్రతా సహకారాలు కల్పించే మార్గాన్ని రూపొందించారు. ఇది మామూలు మార్పు కాదు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ఆదేశ అధ్యక్షుడు ఆంథోనీ అల్బనీస్, మోదీ గారిని "ది బాస్" అని అభివర్ణించిన సందర్భం ఉంది. ఇది నాయకుడిపై పెట్టిన గౌరవం కాదు, భారత దేశంపై చూపిన గౌరవం. అంతర్జాతీయ వ్యాపార రంగంలో మోదీ పాలన అద్భుత ఫలితాలు అందించింది.




2013లో భారత దేశంలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు సుమారు 36 అమెరికన్ బిలియన్ డాలర్లుగా ఉండగా, 2021 నాటికి అది 83 అమెరికన్ బిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మల్టీనేషనల్ కంపెనీలు భారత్‌ను నూతన పెట్టుబడి గమ్యస్థలంగా చూశాయి. దీనికి ప్రధాన కారణం మోదీ ప్రభుత్వం అందించిన పారదర్శక పాలన, వ్యాపార సౌలభ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్), మెరుగైన బ్యూరోక్రటిక్ వ్యవస్థ. అంతేకాదు, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, పి.ఎల్.ఐ (ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకం) వంటి పథకాలు విదేశీ కంపెనీలను ఆకర్షించాయి. ప్రపంచంలోని అగ్రగామి మొబైల్ కంపెనీలు, ఆటోమొబైల్ సంస్థలు, ఫార్మా ఇండస్ట్రీలు ఇప్పుడు భారతదేశంలో తమ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఇప్పటికే యూరోప్, అమెరికా, ఆఫ్రికా దేశాలతో భారత సంబంధాలు మరింత బలపడుతున్నాయి. క్వాడ్ వంటి వ్యూహాత్మక భద్రతా వేదికల్లో భారత్ కీలక పాత్ర పోషిస్తోంది. ఐ2యూ2 (అంతర్జాతీయ వేదికపై ఇండియా, ఇజ్రాయెల్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, అమెరికా) వంటి కొత్త మల్టీలాటరల్ గ్రూపులలో భారత్ సత్తా చాటుతోంది. మోదీ పాలనలో భారత్‌ను ప్రపంచం ఒక 'బలమైన, నమ్మదగిన మిత్రుడిగా' చూడటం ప్రారంభించింది. గతంలో (ఐ.ఎం.ఎఫ్) అంతర్జాతీయ ద్రవ్య నిధి, (డబ్ల్యు.టీ.ఓ) ప్రపంచ వాణిజ్య సంస్థ వంటి సంస్థల చర్చలలో భారత్‌ను బలహీనంగా చూసేవారు. కానీ ఇప్పుడు, భారత్ పక్షాన మాట్లాడకుండా ఒప్పందం కుదరని స్థాయికి చేరుకుంది. ఇది మన దేశానికి కలిగిన అంతర్రాష్ట్ర గౌరవానికి ప్రతీక. మోదీ గారి పాలనలో ఇజ్రాయెల్‌తో ఉన్న సంబంధాలు స్నేహబంధాన్ని మించిపోయాయి. గత పాలకులు దూరంగా ఉన్న దేశంతో ఇప్పుడు సాగుతున్న బంధం వ్యవసాయ రంగానికి అత్యాధునిక టెక్నాలజీని తెచ్చింది. గల్ఫ్ దేశాలతో పునర్నిర్మిత సంబంధాల వల్ల అక్కడి భారత కార్మికుల గౌరవం పెరిగింది. గతంలో ఎమిగ్రేషన్ సమస్యలు ఎదుర్కొన్న భారతీయులకు ఇప్పుడు మరింత ప్రాధాన్యం, ఉపాధి లభిస్తున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్ వంటి దేశాల్లో భారతీయులకు గౌరవ ప్రదానం పెరిగింది. సౌదీ అరేబియాలోని పాలకులు మోదీ గారిని "డియర్ బ్రదర్"గా పిలవడం, ఆ దేశం ఇచ్చిన అత్యున్నత పురస్కారాలను అందుకోవడం ఈ నాయకుడి అంతర్జాతీయ గౌరవానికి గుర్తింపు. జీ20 సదస్సులో భారత్ కీలక పాత్ర పోషించడం కేవలం ఆహ్వానం కారణంగా కాదు, భారత్ యొక్క వాణిజ్య మేధస్సు, మానవతా విలువలతో కూడిన అభివృద్ధి దృష్టికి ప్రపంచం మోహించడమే. 'వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్' అనే థీమ్‌కి నాయకత్వం వహించి మోదీ గారు ప్రపంచానికి భారత తత్వాన్ని తిరిగి పరిచయం చేశారు. ఇది మాటల్లో చెప్పడానికి నాశనం కాదు. ఇది మన సంస్కృతి పునరుజ్జీవనానికి చిహ్నం. ప్రస్తుతం అమెరికాలో, యూరోప్‌లో, ఆఫ్రికా దేశాల్లో, ఆసియాలో భారతీయుల గౌరవం పెరిగింది. వారి తలలు గర్వంతో ఎత్తిపోతున్నాయి. ఇది ఒక్క మోదీ గారి నాయకత్వం వల్ల సాధ్యమైంది. ఆర్థికంగా కూడా భారత్ ఒక మహాశక్తిగా ఎదుగుతోంది. (ఐ.ఎం.ఎఫ్) అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రకారం 2024 నాటికి భారత్ 3వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరిస్తుంది. ప్రపంచంలో అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచింది. ఇది కేవలం జీఎస్‌టీ, డిజిటలైజేషన్, బ్యాంకింగ్ పరివర్తనల వల్లే కాదు, ప్రపంచ దేశాల విశ్వాసాన్ని పొందగలిగిన వ్యాపార, దౌత్య చతురత వల్లే సాధ్యమైంది. పన్ను సంస్కరణలు, పెట్టుబడి తక్కువగా ఉండే ప్రత్యేక ఆర్థిక మండలి "సెజ్" ప్రాంతాల అభివృద్ధి, రక్షణ రంగంలో విదేశీ భాగస్వామ్యాలు, ఇవన్నీ దేశానికి వృద్ధిని అందించాయి. మొత్తం మీద, నరేంద్ర మోదీ పాలనలో భారత అంతర్జాతీయ సంబంధాలు ఒక భిన్న దిశలో రూపుదిద్దుకున్నాయి. గత పాలనలో ఉన్న నిర్లిప్తం ఇప్పుడు నిర్దిష్టతగా మారింది. ప్రపంచంలో ఎక్కడ చూసినా, భారతదేశం గురించి మాట్లాడకుండానే చర్చలు పూర్తవడం



లేదు. ఇది కేవలం ఒక ప్రధానమంత్రి విజయగాథ కాదు, ఇది 140 కోట్ల భారతీయుల గర్వగాథ. ఇది భారతీయతకు దౌత్య రూపం. ఇది మన దేశభక్తికి అంతర్జాతీయ గుర్తింపు. ఇది మోదీ నాయకత్వం భారతాన్ని ఎంత గొప్పగా మలిచిందో చెప్పే సాక్ష్యం.

**వ్యాసకర్త**
**భాగన్నగారి రవీందర్ రెడ్డి ఎం.ఏ జర్నలిజం**

# ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుటకు సహకరించండి

- **నగర మేయర్ గుండు సుధారాణి**
- **కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి వర్తక, వాణిజ్య వ్యాపారస్తులకు అవగాహన**
- **మానవ వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో డంపు చేస్తే కఠిన చర్యలు తప్పవు**
- **14420 టోల్ ఫ్రీ నెంబర్ వినియోగం పై విస్తృత ప్రచారం కల్పించాలి**
- **120 మైక్రాన్ ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ విక్రయం పై నిషేధం**

వరంగల్ సిటీ, జులై11 (ప్రజాజ్యోతి): ప్లాస్టిక్ రహిత వరంగల్ మహానగరంగా తీర్చిదిద్దుటకు అందరి సహకారం అవసరమని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజారోగ్య విభాగం, ఆస్కి సంయుక్త ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ అంశాలపై (డీ స్లడ్జింగ్ ఆపరేటర్ లతో) నిర్వహించిన సమావేశంలో మేయర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని వర్తక వాణిజ్య వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా




అంకితభావంతో కృషి చేయాలని, 120 మైక్రాన్ కన్నా తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడితే పర్యావరణంతో పాటు మానవ ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా వినియోగం తర్వాత కంపోస్ట్ గా మారే, పర్యావరణానికి విఘాతం కలిగించని బయో డిగ్రేడబుల్ సంచులు ,వస్త్ర, జ్యూట్ సంచులు నిత్యజీవితంలో వాడేలా అవగాహన కల్పించాలన్నారు. మహా నగరంలో ప్లాస్టిక్ సంబంధ ఉత్పత్తులు విక్రయించే దుకాణదారులు ఎలాంటి ప్లాస్టిక్ క్రయ విక్రయాలు జరుపకూడదని, స్టోర్ లో నిలువ ఉండకూడదని, ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే సమాచారం అందజేయాలని, నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మితే లక్ష రూపాయల జరిమానాతో పాటు దుకాణాన్ని మూసివేసి, నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులు రవాణా చేసిన వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని, ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయ హోల్ సేల్, రిటైల్ వ్యాపారాలు కార్పొరేషన్ కు సహకరిస్తూ పర్యావరణ హితం కోసం పాటు పడుతూ ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు. బల్దియా పరిధి 44 వ డివిజన్ లోని అమ్మవారి పేటలో నగర అవసరాలకు అనుగుణంగా 150 కేఎల్డి సామర్థ్యంతో నిర్మిస్తున్న మానవ వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రం సిద్ధం కావడం జరిగిందని, నగర వ్యాప్తంగా 2.50 లక్షల గృహాలు ఉన్నాయని, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ చట్టం - ప్రకారం ప్రతి 3 సం.లకు ఒకసారి సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయించుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం అధికారికంగా బల్దియా అనుమతులు ఇచ్చిన సెప్టిక్ ట్యాంకర్ ల ద్వారా మాత్రమే శుభ్రం చేయించుకోవాలని తెలిపారు. కార్పొరేషన్ ద్వారా గుర్తించి అనుమతులు ఇచ్చిన ట్యాంకర్ ల ద్వారా మాత్రమే సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ జరగాలని, ట్యాంకర్ లు వ్యర్థాలను విధిగా ఎఫ్ ఎస్ టి పి కి అందజేయాలని, అనధికారిక సెప్టిక్ ట్యాంక్ లు నగరంలో ఎక్కడ పడితే అక్కడ వ్యర్థాలు డంప్ చేస్తే జరిమానాతో పాటు వాహనం సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని అన్నారు. డీ స్లడ్జింగ్ ఆపరేటర్ లు,ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించే దిశ గా అందరూ సహకరించాలని ప్రైవేటు సెప్టిక్ ట్యాంకర్ ఆపరేటర్ లు కార్పొరేషన్ ద్వారా ఎంప్యానల్ చేసుకొని అధికారికంగా సెప్టిక్ ట్యాంక్ లు నిర్వహించుకోవచ్చునని మేయర్ తెలిపారు. బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వరంగల్ మహానగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అన్ని వర్గాల వారు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. మనుషుల ద్వారా సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయడాన్ని చట్టం నిషేధించిందని, కేవలం యంత్రాల ద్వారా మాత్రమే శుభ్రపరుచుకోవాలని ఇందుకోసం కార్పొరేషన్ తరపున 14420 టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేశామని, ఇట్టి నెంబర్ పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. అనంతరం డి స్లడ్జింగ్ ఆపరేటర్లకు మేయర్, కమిషనర్ లు రక్షక కవచాలు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, సీఎం హెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఆస్కి కోఆర్డినేటర్ రాజమోహన్ రెడ్డి, శ్వేతా, స్లడ్జింగ్ ఆపరేటర్లు, నగరంలోని వర్తక వాణిజ్య వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.



## టీటీడీలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

మొదటిపేజీ తరువాయి..



బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు- పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు. శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

## బ్రతుకు దెరువు కోసం వెళ్లిన యువకుడు దుబాయిలో మృతి

**మృత్యువు రూపంలో గల్ఫ్ బాధితుడు**
**విషాదంలో కుటుంబ సభ్యులు**
**మృతి దేహాన్ని ఇండియాకు తొందరగా రప్పించాలని ప్రభుత్వానికి వేడుకలు**

ఇందల్వాయి, మండల ప్రజా జ్యోతి న్యూస్ :



ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన నీరడి భోజన్న (45) బతుకుదెరువు కోసమని గల్ఫ్ దేశానికి బాట పట్టాడు కానీ మృత్యువు అతనికి అనారోగ్యంతో మృతి రూపంలో కాటేసింది, దీంతో మృత్యువాత విన్న కుటుంబ సభ్యులు రోదనలతో విలపిస్తున్నారు. దీంతో మృత్యు విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు విషాదంతో రోదనలతో అందరినీ కలిసి వేస్తున్నాయి. మృతునికి భార్య పిల్లలు కలరు.తల్లి రోదిస్తూ మృతి చెందిన కొడుకు శవాన్ని తొందరగా ఇండియాకు రప్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి చొరవ చూపి శవాన్ని తొందరగా ఇండియాకు రప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆలపిస్తూ కోరారు. మృతుడు ఆర్థిక పరిస్థితుల వల్లనే దుబాయ్ బాట పట్టాల్సి వచ్చిందని రోదిస్తూ భార్య తెలిపారు.ప్రభుత్వం స్పందించి తమ కుటుంబానికి న్యాయం చేసే విధంగా సహకరించాలని అన్నారు. ఇందల్వాయి మాజీ సర్పంచ్ వారి ఆర్థిక పరిస్థితులను చూసి ఐదువేల రూపాయలు విరాళంగా ఇచ్చారు.

## బాలు లవ్స్ మాయ ట్రైలర్ లాంచ్

బాలు లవ్స్ మాయ అనే నూతన చిత్రం ట్రైలర్ లాంచ్ ఫిల్మ్ నగర్ లోని ఫిల్మ్ ఛాంబర్ లో నేడు వైభవంగా జరిగింది.. ఈ కార్యక్రమానికి బాలు





లవ్స్ మాయ డైరెక్టర్ సాయి కుమార్ తో మూవీ టీం సందడి చేసింది.. చీఫ్ గెస్ట్ లు గా చిత్రంజన్ డైరెక్టర్, కార్పొరేటర్ సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ, డైరెక్టర్ ఉప్పు రమేష్,జబర్దస్త్ ఫణి, బలగం సంజయ్, తదితరులు పాల్గొన్నారు.చీఫ్ గెస్ట్ గా వచ్చిన వారంతా కూడా ఈ సినిమా ట్రైలర్ బాగుందని సినిమా మంచి సక్సెస్ అవుతుందన్న ఆశ భావం వ్యక్తం చేసారు.ఇక మూవీ టీం హీరో దిశాంత్ హారోన్, ప్రొడ్యూసర్ ప్రియంవద, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ బాబు రావు, అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోతి ఇట్టే, మ్యూజిక్ డైరెక్టర్ యేశారాన్, లిరిసిస్ట్ జ్యోతిబాబు డీ ఐ రామోజు మణికంఠ చారి, తదితరులు పాల్గొన్నారు.

## అబ్బాయిపాలెంలో వాడి వేడిగా సాగిన గ్రామసభ

మరిపెడ,జులై11(ప్రజాజ్యోతి)
మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో శుక్రవారం వాడి వేడిగా సాగిన గ్రామసభ జరిగింది. అబ్బాయిపాలెం హైవే రోడ్డు పక్కన ఉన్న405,406, సర్వే నెంబర్లు గల 4 ఎకరాల భూమిని లేఔట్ పర్మిషన్ కు గ్రామసభ తిరస్కరణ చేసింది. శుక్రవారం అబ్బాయి పాలెం గ్రామపంచాయతీ పరిధిలో 405,406, సర్వే నెంబర్లు 9 ఎకరాల వ్యవసాయ భూమిపై,ఎంపీఓ సోమ్లా నాయక్ ఆధ్వర్యంలో విచారణ చేశారు.ఇట్టి భూమిలో నాలుగు ఎకరాల భూమిని కొందరు వ్యక్తులు లేఔట్ పర్మిషన్ కు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారాని.దీనిపై గ్రామ కార్యదర్శి బహిరంగ ప్రకటన చేసి గ్రామసభ నిర్వహించారు.దీనిపైన అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలో వ్యక్తపరచాలని కార్యదర్శి నోటీసు ద్వారా గ్రామ ప్రజలకుతెలియజేయగా..గ్రామసభ హాజరైన ప్రజలు అధికారుల ముందు అభ్యంతరం తెలిపారు.అట్టి భూమి వారికి ఎలా వచ్చిందో ఆధారాలు లేకుండా లేఔట్ పర్మిషన్ కోరితే మీరు ఎలా ఇస్తారని అధికారులను గ్రామ ప్రజలు నిలదీశారు.గ్రామ ప్రజలతో సంబంధం లేకుండానే అధికారులను ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి కి ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది.కాగా ఇదే భూమిపై కొందరు వ్యక్తులు కోర్టులో కేసు వేయగా విచారణలో ఉన్నట్లు తెలిపారు.

## భక్తి శ్రద్ధతో అమ్మవారికి పూజలు..

దేవరకద్ర జులై 11 ప్రజా జ్యోతి
దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి మహిళలు భక్తి శ్రద్ధతో పూజా కార్యక్రమంలో నిర్వహించారు. ఆలయ అర్చకులు హరి శంకర శర్మ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో మహిళలు కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాన్ని ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే మడుగు..ముందుకు పడని అడుగు..

**భీమ్ గల్ పట్టణం లో అధ్వాన్నంగా అంతర్గత రోడ్లు.**

భీమ్ గల్ జూలై 11 ప్రజాజ్యోతి
భీమ్ గల్ పట్టణం లోని అంతర్గత రోడ్లన్నీ అధ్వాన్నంగా మారాయి.వర్షం పడితే చాలు రోడ్లు మడుగుల్లా నిండి అడుగు వేయలేని పరిస్థితి





ఏర్పడింది.రోడ్లు మురికి నీటితో నిండి దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. పట్టణం లోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వెనుక రాజారాం నగర్ నుండి కుప్కల్ వెళ్ళే రోడ్డు వరకు, పూర్తిగా రోడ్డు వర్షం నీటితో నిండి అస్తవ్యస్థంగా మారింది.అయ్యాప్పనగర్, ఆదర్శ్ నగర్, ఏర్రోడి గల్లి బెజ్జోర బైపాస్,లలో కూడా రోడ్లన్నీ వర్షపు నీటితో నిండి మడుగులని తలపిస్తున్నాయి.దీంతో ఈగలు,దోమలు,వృద్ధిచెంది వ్యాధుల వచ్చే ప్రమాదం ఉందని కాలనీల్లో వాసులు ఆందోళన చెందుతున్నారు.అధికారులు స్పందించి రోడ్లు మరమ్మతులు చేయించి రోడ్లపై నీరు నిల్వ ఉండ కుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967